16-4Pg1exHMNWJQE.qxd:16-4Pg1exHMNWJQE.qxd 16/04/25 11:40 PM Page 1

వాయిస్ సప్తగిరి సంరంభం పై ప్రత్యేక కథనాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 74 పేజీలు: 12 వెల: 6.50

వీసాల రద్దుపై కోర్టును ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు
జెనీవాలో వేలానికి గోల్కొండ నీలి వజ్రం
9లో

## నేషనల్ హెరాల్డ్‌కేసులో సోనియా, రాహుల్ పేర్లు

### చార్జిషీట్ దాఖలు చేసిన ఇడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ విదేశీ విభాగం చీఫ్ సామ్ పిట్రోడాపై మంగళవారం ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రత్యేక కోర్టు ఏప్రిల్ 25ను విచారణ తేదీగా నిర్ణయించింది. ప్రస్తుత ప్రాసిక్యూషన్ ఫిర్యాదును తదుపరి విచారణకు తీసుకుంటారు, అభియోగం ఆధారంగా... కక్షిదారుల తరపు ప్రత్యేక న్యాయవాది మరియు దర్యాప్తు అధికారి కూడా కేసు డైరీలను కోర్టు పరిశీలన కోసం సమర్పించేలా చూసుకోవాలి అని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే అన్నారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై చార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. శనివారం ఇడి రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తుల స్వాధీనంకోసం నోటీసులు జారీచేసింది. వీటిని నవంబర్ 2023లో >>2



మంగళవారం మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం

- రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లుతో హైకోర్టు భవనాల నిర్మాణం
- స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటుకు ఓకే
- విశాఖలో ఐటీ హిల్-3 పైన టిసిఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయింపు : సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఏప్రిల్15, ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌ను రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరిగింది. సమావేశంలోదాదాపు 24అజెండా అంశాలపై మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రి వర్గంలో కీలక చర్చ జరిగింది.రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. ఈ క్రమంలో ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

దీనిపై మంత్రివర్గంలో చర్చించి తుదినిర్ణయం తీసుకుంది.మంత్రి వర్గం సిఆర్‌డిఎ 46 ఆధారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు ఆమోదం తెలిపింది.ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించింది.. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ + జీ+3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఎ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. రూ.786 కోట్లతో హైకోర్టు బేస్ మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్డప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు... ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఎ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించనుంది. అలాగే పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 5వ సమావేశం నిర్ణయాలను ఆమోదిస్తుంది. రూ. 30, 667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల ఎస్ఐపిబిలో నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా 32,133 ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపింది. విశాఖ ఐటీ హిల్స్‌లో టిసిఎస్‌కు 21.66 ఎకరాల భూమిని రూ. 99 పైసలకు లీజు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతుంది. టిసిఎస్ ఏర్పాటు ద్వారా రూ.1370 కోట్ల రూపాయల మేర >>2



## చదువుకు పేదరికం అడ్డు కాదు

### 'షైనింగ్ స్టార్స్2025'లో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారని, ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మీరంతా విజేతలు.. మీకు హ్యాట్సాఫ్.. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం.. మిమ్మల్నిచూసి చాలా గర్వపడుతున్నాని భావోద్వేగానికి గురయ్యారు. ప్రైవేటు ఇంటర్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్‌లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్ 2025' >>2

## పోలవరం, అమరావతి నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

### సచివాలయంలో మంత్రులు కేబినెట్ వివరాల వెల్లడి



మంగళవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు నిమ్మల, దుర్గేష్, అనిత, వీరాంజనేయ స్వామి

**విజయవాడ. ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి జీవనాడి పోలవరం,అమరావతి మహా నగరాన్ని నిర్మించే దిశలో ప్రభుత్వం అంకిత భావంతో పని చేస్తోందని రాష్ట్ర మంత్రులు తెలిపారు.అయిదేళ్ల విధ్వంస పాలననుంచి ఆర్థికంగాను, సామాజికంగాను 10 నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సాధించామని తెలిపారు. రాష్ట్ర జల వనరులు, సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు, డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్‌లు మంగళవారం సచివాలయం ప్రాంగణంలో ప్రభుత్వం పథకాలు, మంత్రివర్గంలో తీసుకున్న పలు నిర్ణయాలు మీడియాకు వివరించారు. పూల సుబ్బయ్య వేలిగొండ ప్రాజెక్ట్‌లోని ప్యాకేజీలకు సంబంధించి నల్లమల జలాశయాన్ని నింపడానికి అవసరమైన కీలక పనులకు రూ.106.39 కోట్ల పరిపాలనామోదానికి చేసిన ప్రతిపాదనలకు,"ఫీడర్ కాలువ మరియు తీగలేరు కాలువ హెడ్ వర్క్" పనులు కొనసాగించడానికి ఎంఇఐఎల్,హైదరాబాద్ కు మరియు "తూర్పు ప్రధాన కాలువ యొక్క హెడ్ రెగ్యులేటర్" పనులను ఎస్.సి.ఎల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్, హైదరాబాద్‌కు వర్క్ ఆర్డర్ జారీకి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రవర్గం ఆమోదం తెలిపింది. పోలవరం ప్రాజెక్ట్ యొక్క మిగిలిన హెడ్ వర్క్స్ పనులు అప్పగించబడిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు, ఒప్పంద షరతుల ప్రకారం చెల్లించవలసిన రూ.57.56 కోట్ల మొత్తాన్ని మరియు తుదిబిల్లుతో పాటు చెల్లించవలసిన రూ.36.37 కోట్ల చెల్లించేందుకు ఆమోదం కోసం చేసిన ప్రతిపాదలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పేషీలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఒక వీడియోగ్రాఫర్ పోస్టను నెలకు రూ.60,000/ పారితోషికంతో నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈవీడియోగ్రాఫర్ పదవీ కాలం ఉప మంత్రిపదవీ కాలానికి అనుగుణంగా కొనసాగించబడుతుంది. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం,రెల్లి గ్రామంలో రాష్ట్ర హోం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రేహౌండ్స్ శిక్షణా కేంద్రానికి సర్వే నెంబర్లు 3671, 368లలో గల 516.58 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరం రూ. 27లక్షలకు కేటాయి స్తూ గతంలో జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 630 ను రద్దు పరుస్తూ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2018 ఆగస్టులో సంభవించిన తుఫాన్ కారణంగా కురిచిన భారీ వర్షాలకు యర్రకాల్వ పరివాహక ప్రాంతంలో పడిన గండ్లు ఇతర 48 పునరుద్ధరణ పనులను తాత్కాలిక ప్రాతిపదికన రూ.331 లక్షల అంచనా వ్యయంతో చేసిన పనులకు పోస్ట్ ఫ్యాక్టో పరిపాలన ఆమోదానికి చేసినప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, బైరుగనిపల్లె మొత్తం 1.99 ఎకరాల ప్రభుత్వ భూమిని, అదే గ్రామంలోని మొత్తం 1.31 ఎకరాల పట్టా భూమితో మార్పిడి చేయడానికి మంత్రివర్గం ఆమోదించింది. ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా,ముత్తుకూరు వ కృష్ణపట్నం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రీయల్ పార్క్ కు 87.56 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయిస్తూ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాలను సమానంగా చూడాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

ఈ సందర్భంగా దామాషా పద్ధతిలో ఎవరెవరికి ఏ రకమైన ప్రయోజనాలు కల్పించాలన్న ఆలోచనకు రూపమే కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం అన్నారు. గడిచిన ఐదేళ్లలో గాడితప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గతంలో నియంతృత్వం, కక్షసాధింపు తప్ప మరే ఆలోచన చేయని గత ప్రభుత్వానికి, అందరికీ మంచి >>2

## కొత్తగా 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులు

### ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను సృష్టిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 1136 ఎస్జీటీలు, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులు ఉన్నాయి. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ద్వారా వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆటిజం సహా, మానసిక వైకల్యం కలిగిన వారికి విద్యను బోధించేలా ఈ ప్రత్యేక ఉపాధ్యాయులను భర్తీ చేయాల్సిందిగా పేర్కొంటూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఇక మెగా డిఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. ఆయా జిల్లాల్లోని స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యా శాఖ పరిధిలో 13,661 పోస్టులు, ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో 439, బిసి సంక్షేమ శాఖ పరిధిలో 170, ఎస్టీ సంక్షేమ శాఖ పరిధిలో 2024 ఖాళీలు ఉన్నాయి. అలాగే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ పరిధిలో 49, బాల నేరస్తులకు విద్యా బోధన కోసం 15 టీచర్ పోస్టులు ఉండనున్నాయి.

## విజయసాయికి సిట్ నోటీసులు

**విజయవాడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో తన ప్రమేయం లేదని విజయసాయిరెడ్డి వాదిస్తున్నారు.ఇప్పటికే ఆ మేరకు ఆయన వాంగ్మూలం ఇచ్చారు.ఈ క్రమంలో సిఐడి ఆయనపై విచారణ చేస్తూనే ఉంది.ఈ క్రమంలో ఈ నెల 18న విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని పేర్కొంది. విచారణకు హాజరయ్యేందుకు విజయసాయి సుముఖంగా ఉన్నట్లు సమాచారం.ఈ కేసులో ఇప్పటికే ఆయన న్యాయ పోరాటం చేస్తున్నారు.

## అమరావతి భూసేకరణకు నిర్ణయం తీసుకోలేదు


### - మంత్రి నారాయణ



మంగళవారం మీడియాతో మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారని.. దానికోసం భూమి అవసరం ఉందన్నారు..అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు. రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు,విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటుచేయాలనే ఆలోచనతో >>2

## సకల సౌకర్యాలతో అలిపిరిలో బేస్‌క్యాంప్!



### 25వేలమంది భక్తులు వేచివుండేలా ప్రణాళికలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన....త్వరితగతిన దర్శనం చేయించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఇందుకోసం దేశం నుండి తిరుమలకు వచ్చే భక్తులను అలిపిరివద్ద వేచివుండేందుకు వీలుగా 15 హెక్టార్ల విస్తీర్ణంలో 'బేస్‌క్యాంపు' ఏర్పాటు చేయాలని ఇప్పటికే టిటిడి ట్రస్ట్‌బోర్డు నిర్ణయించింది. గతనెలలో జరిగిన బోర్డు సమావేశంలో ఈ విషయంపై వెల్లడించడంతో ప్రస్తుతం కార్యాచరణ దిశగా అడుగులేస్తోంది. తిరుమలలో ప్రస్తుతం ఉన్న అతిథిగృహాలు, విశ్రాంతి గృహాలు, కాటేజీలు 7,700వరకు గదులు ఉన్నాయి. యాత్రికుల వసతి సముదాయాలు 1,2,3లలో బసచేసేందుకు వీలుగా 6,800 లాకర్లు ఉన్నాయి. ఈ సౌకర్యాలతో 50వేలమంది వరకు భక్తులకు మాత్రమే వసతి కల్పించడం సులభమవుతుంది. ఆపై >>2

## 'క్రాప్ హాలిడే' యోచనలో ఆక్వా సాగు!?



**విజయవాడ, ఏప్రిల్ 15:** ఆంధ్రప్రదేశ్‌లో ఇబ్బడి ముబ్బడిగా ఆదాయానిచ్చే ఆక్వా సాగు ఆశాజనకంగానే ఉన్నా ట్రంప్ సుంకాల భారంతో కుదేలైపోయి, వాటి సాగుదారులు పంట విరామం (క్రాప్ హాలిడే) యోచనలో పడ్డారు.

ఈ సంక్లిష్ట పరిస్థితుల నుంచి రైతు ఎప్పటికీ బయట పడతాడో చెప్పలేని పరిస్థితి ఉంది.ప్రస్తుతమున్న తరుణంలో తమ ముందున్న ఏకైక ప్రత్యామ్నాయం 'క్రాప్ హాలిడే' (పంట విరామం) గురించి ఆలోచిస్తున్నారు. పెట్టిన పెట్టుబడి చేతి కొచ్చి, సాగు కోసం చేసిన అప్పులు తీరతాయో లేదో అర్థం కాని పరిస్థితిలో తలపట్టుకుని కూర్చున్నాడు. ట్రంప్ సుంకంతో అమెరికాకు ప్రధానంగా వెళ్లాల్సిన రొయ్యల ఎగుమతులు ఆగిపోయాయి. ఆ సమస్య నుంచి ఎప్పటికి గట్టెక్కుతామో, అసలు గట్టెక్కుతామో లేదోకూడా తెలియని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. సాగుకు ముందు హెచ్చరికలు ఉండి ఉంటే రైతులు ప్రత్యామ్నాయం ఆలోచించుకుని ఉండే వారు. కానీ ఈసారి అలాంటి పరిస్థితి లేదు. సాగు బాగా జరిగి తీరా చెప్పుకోదగిన పంట చేతికందాకా అమెరికా సుంకాల భారం నెత్తిన పడింది. దాంతో రొయ్యల పంట ముందుకు కదిలే దారి లేదు. ఆక్వా రైతు ఇరుకున పడ్డాడు. అతని పరిస్థితి అడకత్తెరలో పోక చెక్క మాదిరిగా మారింది.

సుంకాల భారంతో విదేశాలకు వెళ్లాల్సిన రొయ్యల ఎగుమతులు స్వదేశంలోనే ఉండి పోయాయి. ప్రస్తుతం రొయ్యల ఉత్పత్తులు చెరువుల్లోనే ఉన్నాయి. వాటిని నిల్వచేసిన సందర్భంలోనూ నిల్వ ఛార్జీల భారం పెరిగింది. అయినా సాగు ఉత్పత్తుల్ని నిల్వ చేయగల శీతల గిడ్డంగులు కూడా తగినన్ని లేవు. పూర్తిగా ఎగుమతులు జరిగితే తప్ప కొత్త పంట వేసేందుకు అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఏమి చేసినా ఆక్వా రైతులకు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి కనిపించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆక్వా రైతును ఊరడించడం సాధ్యమయ్యే పని కాదు. అయినా రాష్ట్ర ప్రభుత్వం తాను చేయగలిగినంతా చేస్తున్నామన్న నమ్మకం కలిగించే ప్రయత్నంచేస్తోంది. ఆక్వా రైతు నిలబడాలంటే >>2

## రెండు నెలలు సముద్రంలో వేట నిషేధం

### ఉత్తర్వులు జారీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాలో వేటనిషేధం అమలులోకి వచ్చింది.ప్రతి ఏడాది రెండు నెలల పాటు సముద్రంలో మత్స్య సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వేట నిషేధం అమలు చేస్తుంది. దానికి అనుగుణంగా జూన్ 15 వరకు సముద్రంలోకి వెళ్లడానికి అవకాశం లేకుండా కోస్ట్ కార్డ్ కోస్టల్ సెక్యూరిటీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేశారు. మరోవైపు వేట విరామం పరిహారం డబ్బులు ఇవ్వాలని మత్స్యకారులు కోరుతున్నారు. ఏడాదిలో పదినెలలు సముద్ర గర్భంలో మత్స్య సంపదను పట్టుకుని కుటుంబాలను పోషిస్తారు. కాకినాడ జిల్లాలో, ఆరు మండలాలలో 24,500 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి. జిల్లాలో మెకనైజ్డ్ బోట్లు 483, మోటార్ బోట్లు 3,800 ఉన్నాయి.ఆ బోట్లకు ఉన్న ఇంజన్‌ల వల్ల సముద్రంలో గుడ్లు పూర్తిగా నాశనం అయిపోతున్నాయి. ఈ కాలంలో ఎక్కువగా మత్స్య సంపద అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ఈ బోట్లు వలన అంతకంతకు తగ్గిపోతున్నాయి. దాని వలన నిషేధం అమలు చేస్తున్నారు. మరోవైపు జిల్లాలో 419 సాంప్రదాయ బోట్లు ఉన్నాయి. వాటి వలన ఎటువంటి ఇబ్బంది ఉండదు ఇంజన్లు ఉండవు కాబట్టి ప్రమాదం లేదని వాటికి నిషేధం లేదు. యధావిధిగా ఆ బోటులు వేసుకుని సముద్రంలో వేటకు వెళ్లొచ్చు..ఒక్కొక్క బోటు మీద పదిమంది ఆధారపడి జీవనం సాగిస్తారు. కానీ వేట విరామం కావడంతో ఇళ్లకే పరి >>2

16-4pg2exHMNWJQE.qxd:16-4pg2exHMNWJQE.qxd 16/04/25 11:37 PM Page 1





ప్రధాని మోదీ హర్యానా పర్యటనలో మంగళవారం వెయిట్ లిఫ్టర్ కరణం మల్లీశ్వరితో భేటీ అయిన దృశ్యం

# నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం

>> చేయాలన్న ఆలోచన, అందరినీ సమాన భాగస్వాములను చేస్తూ ప్రజాస్వామిక విధానంలో పరిపాలన చేస్తున్న నేటి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా కేబినెట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఎలా అమలు చేస్తుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుపుతుందన్నారు. తద్వారా ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టే అవకాశం ఉంటున్నారు. అంతేగాక ప్రజలకు అవసరమైన అంశాలను ప్రధానంగా చర్చించి రూపకల్పన చేసేందుకు కేబినెట్ సమావేశాలు దోహదపడుతున్నాయన్నారు.

కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సహచరులతో చర్చించి ప్రజాస్వామిక విధానంలో రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా ప్రజలు ఒక్కరా తెలుసుకుంటున్నారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలకు నీళ్లొదిలేసి నాలుగు గోడల మధ్య నిర్ణయించుకున్న పరిస్థితులకు భిన్నంగా నేడు ప్రజల ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చన్న విధానంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చూపిస్తున్న చొరవ రాష్ట్రానికి శుభసూచకమని ప్రతి ఒక్కరూ భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలన్న ఆలోచనతో, అవకాశాలు లభించక వెనకబడిపోతున్న వర్గాలకు సరైన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో వారిని సమున్నత స్థానంలో నిలబెట్టేందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు.

పర్యాటకం, పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం, నాణ్యమైన ఎరువుల సరఫరా, ప్రకృతి వ్యవసాయం పెంపొందించడం తదితర అంశాలతో ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు అనవసరమైన అంశాలను భూతద్దంలో చూపించి, దుష్ప్రచారాలు చేస్తూ రాద్ధాంతం చేస్తోందన్నారు. ఇది ఎంతమాత్రం సరికాదని హెచ్చరించారు. మనుషులను కులాలు, మతాలు, వర్గాలుగా విడదీసి ఏదో రకంగా ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం విపక్షానికి పరిపాటిగా మారిందన్నారు. మూడు ప్రధాన పార్టీల సమన్వయంతో నడిచే ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం తగదన్నారు. అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే ప్రభుత్వమిది అన్నారు. అధికారపక్షంపై విపక్షం ఎంత బురదజల్లాలనుకున్నా ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతిపక్ష నాయకులు తలక్రిందులుగా తపస్సు చేసినా, లేని విషయం ఉన్నట్లుగా చిత్రీకరించినా, సూటిపోటి మాటలతో బురద జల్లినా, ప్రజలను భ్రమింపజేయాలని చూసినా ఇకపై వారి ఆటలు సాగవని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు.

# భూసేకరణకు నిర్ణయం తీసుకోలేదు

>> సిఎం ఉన్నారని మంత్రి తెలిపారు...అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు.. ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందని...అలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు..రైతులు కూడా ల్యాండ్ పూలింగ్‌ను కోరుకుంటున్నారని అన్నారు. భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డ్రెయిన్లు,ఇతర మౌలిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు...ఇవన్నీ పోగా ఇంకా ఐదువేల ఎకరాలు మాత్రమే మిగులుతుందన్నారు. ..అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సి ఉంటుందన్నారు...అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు..అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.గత ప్రభుత్వ నిర్ణయంతోనే అమరావతి నిర్మాణ పనులు ఆలస్యంగత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు. పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చింది. దీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు. అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయేకు కేటాయించిందన్నారు మంత్రి నారాయణ గతంలో అనంతవరం కొండను సీఆర్డీయేకు కేటాయించారని అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్లలోతు వరకూ తవ్వేశారని అన్నారు. అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటామన్నారు.

ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నామన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిరాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయన్నారు. ఒక నిర్ధిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

# కేబినెట్ ఆమోదం

>> పెట్టుబడులు రావటంతో పాటు 12 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ ఐటీ హిల్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాల కేటాయించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. 3 జిల్లాల్లో 199 వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటుకు సంబంధించిన డిపిఆర్‌లకు ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో సౌర, పవన, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించనుంది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం... నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఎపిఐఐసికి భూ కేటాయింపులపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోంది.అమరావతి నిర్మాణం కోసం అవసరమైన నిధులు సమీకరించుకునేందుకు సమావేశంలో మంత్రి వర్గం సుదీర్ఘంగా చర్చించింది.,ఇందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతి ఇచ్చింది.. రాజధాని పరిధిలో 92 పనులకు గాను 65 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది. అందుకు మంత్రి మండలి సుదీర్ఘ చర్చించిన మీదట అనుమతినిచ్చింది.

నూతన అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్ దక్కించుకున్న సంస్థలకు పనులు కేటాయించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 5వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపేంది. దాదాపు 30,667 కోట్లు పెట్టుబడులు, 32,133 ఉద్యోగాలు వచ్చే ప్రతిపాదనలకు ఆమోదం తెలియజేసారు. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపు చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ నివేదిక పైనా చర్చించి నిర్ణయం తీసుకుంది.అన్ని విధాలు ఈ అంశంపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి మండలి నిర్ణయించింది,రాష్ట్రానికి మరో 31 వేల 617 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా 32 వేల 633 మందికి ఉపాధి లభించనుందని సిఎం తెలిపారు. ఆహారశుద్ధి, ఐటీ, ఇందనం, ఐ అండ్ సీ రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయి. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలను ఎస్‌పిఐబిఆమోదం తెలిపింది. విశాఖలో 1370 కోట్లతో టిసిఎస్ కేంద్రం ఏర్పాటు చేయనుండగా, 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. 4 వేల 200 కోట్లతో ప్రీమియర్ ఎనర్జీ, 2063 కోట్లతో మహామాయ ఇండస్ట్రీస్ పెట్టుబడుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. మంత్రిమండలిలో రాష్ట్రానికి మరో 31 వేల 617 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, తద్వారా 32 వేల 633 మందికి ఉపాధి లభించనుందని సిఎం తెలిపారు. ఆహారశుద్ధి, ఐటీ, ఇందనం, ఐ అండ్ సి రంగాల్లో 16 సంస్థలు పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వాటి పెట్టుబడుల ప్రతిపాదనలను టిసిఎస్ ఆమోదం తెలిపింది. విశాఖలో 1370 కోట్లతో కేంద్రం ఏర్పాటు చేయనుండగా, 12 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. 4 వేల 200 కోట్లతో ప్రీమియర్ ఎనర్జీ, 2063 కోట్లతో మహామాయ ఇండస్ట్రీస్ పెట్టుబడుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. ఇవే అంశాలపై మంత్రి మండలి సమావేశంలో కీలకంగా చర్చించి ఆమోదం తెలిపారు.

# సోనియా, రాహుల్ పేర్లు

>> కాంగ్రెస్ నియంత్రణలో ఉన్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ లేదా ఎజెఎల్ ఇడి మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తుకు జత చేసింది.ఆ ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని కోరుతూ జారీ చేసిన నోటీసులు ఢిల్లీ, ముంబైలోని బాంద్రా ప్రాంతంలోని ఆస్తులు మరియు లక్నోలోని బిశేశ్వర్ నాథ్ రోడ్‌లోని తిరిలి భవనంపై అతికించారు.ఈ కేసుపై ఇడి దర్యాప్తు 2021లో ప్రారంభమైంది, జూన్ 26, 2014న న్యూఢిల్లీలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ పాటియాలా హౌస్ కోర్టులు జారీ చేసిన ఉత్తర్వు ఆధారంగా. ఈ కేసు బిజెపికి చెందిన సుబ్రమణియన్ స్వామి దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా జరిగింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరియు అనేక మంది ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు యంగ్ ఇండియ అనే ప్రైవేట్ కంపెనీతో సహా అనేక మంది ప్రముఖ రాజకీయ నాయకులు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కి చెందిన రూ. 2000 కోట్లకు పైగా విలువైన ఆస్తులను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ పథకంలో పాల్గొన్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు ఆరోపించింది.నేషనల్ హెరాల్డ్‌ను ఎజెఎల్ ప్రచురిస్తున్న సంగతి తెలిసిందే. మరియు యంగ్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంలో ఉంది. కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ యంగ్ ఇండియలో మెజారిటీ వాటాదారులు, వారిలో ఒక్కొక్కరు 38 శాతం వాటాలను కలిగి ఉన్నారు.ఇదిలా ఉండగా, హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా భర్త మరియు రాహుల్ గాంధీ బావమరిది అయిన వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను దర్యాప్తు సంస్థ ప్రశ్నించిన కొన్ని గంటలకే చార్జిషీట్ దాఖలు చేసింది.తనపై వచ్చిన ఆరోపణలను రాజకీయ ప్రతీకారంగా వాద్రా తోసిపుచ్చారు, ఏజెన్సీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి తాను ఇప్పటికే గంటలు గడిపానని మరియు వేల పేజీల పత్రాలను సమర్పించానని చెప్పారు.

**ప్రియాంకగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఇడి నోటీసులు**

వ్యాపారవేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మరోసారి నోటీసులు పంపింది. హర్యానాలోని శికోపూర్ గ్రామంలో జరిగిన భూమి కొనుగోళ్లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మంగళవారం విచారణకు హాజరుకావాలని సమన్లలో పేర్కొంది. ఇడి సమన్లు జారీ అయిన తర్వాత వాద్ర తన నివాసం నుంచి ఢిల్లీలోని ఇడి కార్యలయానికి కాలినడకన వెళ్లారు. ఈ సందర్భంగా ఇడి కార్యలయం ముందు మీడియాతో మాట్లాడారు. ప్రజలకు ఏదైనా మంచి చేసినప్పుడల్లా తనను అణచివేయడానికి ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. ఇడి సమన్లు జారీ చేయడాన్ని రాజకీయ ప్రతీకార చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థల అధికారాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. తన దగ్గర ఏమి లేదని, అందుకే తనకు ఎటువంటి భయం లేదని తెలిపారు. అధికారులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇస్తానని చెప్పారు.

# వేట నిషేధం

>> మితం కావలసి వస్తుంది.గంగపుత్రులుకి వేరేపని చేయడం కూడా రాదు. బోట్లు రిపేరు చేసుకోవడం, వలలు కట్టుకోవడం వంటి పనులు చేసుకుని కాలక్షేపం చేస్తారు. మరోవైపు గత ప్రభుత్వంలో వేట విరామం సమయంలో ఒక్కొక్క కుటుంబానికి 10,000 ప్రభుత్వం తరఫున సాయం అందించారు. అయితే ఆ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా ఆ డబ్బులు ఇవ్వలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10,000 ను ఇరవై వేలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతానికి గత ఏడాది పెండింగ్ 10000 ఇవ్వడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది నుంచి పెంచిన 20000 ఎప్పుడు ఇస్తారో ఇంకా క్లారిటీ రాలేదు. అర్హుల జాబితాను నిర్ధారించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.తదియ మ.1.16
అనూరాధ పూర్తి
వర్జ్యం ఉ.7.38-ఉ.9.25
దు.ఉ.11.43-మ.12.33
శుభసమయం : ఉ.9.30-10.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడతారు.

**వృషభం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**మిథునం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**సింహం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ధనవ్యయం పెరుగుతుంది.

**కన్య :** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. ఋణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రముగా వుంటుంది. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**ధనుస్సు:** వాక్చాతుర్యంతో ఎదుటవారిని ఆకట్టుకుంటారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి.

**కుంభం:** ఊహించని ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. అనుకోని ఆహ్వానాలు.

**మీనం :** సన్నిహితులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'క్రాప్ హాలిడే' యోచనలో ఆక్వా సాగు!?

>> ఎన్నో చేయాలి. అన్ని రకాలా మేలు చేసే పనిలో ప్రభుత్వ పెద్దలు నిమగ్నమైనారు. ఆక్వా రైతుకు నష్టం లేకుండా చేయలేకపోతే మరో పంటకు వెళ్లలేని పరిస్థితిలో కొంత కాలం పంటకు విరామం (క్రాప్ హాలిడే) ప్రకటించడమొక్కటే వారి ముందున్న తక్షణ కర్తవ్యం. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు విదేశీ మారక ద్రవ్య నష్టం ఒకటి, ఆక్వా రైతు పంటల మార్పిడికి అవకాశం లేక దిగాలు పడడం రెండవది. వీటిలో ఏది జరిగినా .... వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత భూ ఆధార సాగు మీద ఆధార పడిన రైతు కుమిలిపోయి నష్టపోతే చివరకు అంతిమ నష్టం ప్రభుత్వానిదే అవుతుంది.

అమెరికా ఎగుమతులు, సుంకాల విషయంలో ఎప్పుడు స్పష్టత వస్తుందో చెప్పలేని పరిస్థితి. దానాదీనా మహా అయితే 27 శాతం సుంకం నుంచి 26 శాతానికి తగ్గుతుందనే మాట వినవస్తున్నా అది రైతుకు చెప్పుకోదగిన ఊరట కాదు. విదేశీ సంస్థలతో రొయ్యల పెంపకం దారులు, ఎగుమతి సంస్థలు చేసుకున్న ఒప్పందాల మేరకు కొత్త సుంకాల భారంతో గిట్టుబాటు కాక వారి మధ్య ఒప్పందాలు రద్దు చేసుకుంటున్నారని బోగట్టా. దేశీయంగా ఇతర రాష్ట్రాలకు, లేదా ఇతర దేశాలకు రొయ్యల ఉత్పత్తులు ఎగుమతి చేద్దామన్నా రొయ్యల కొనుగోలు సంస్థలు సిండికేట్‌గా ఏర్పడి రొయ్యల కౌంట్ ధరలు తగ్గించేయడం వలన రైతులు చేతులెత్తేశారు. ఆది నుంచి రొయ్యలు, చేపల మార్కెటింగ్‌పై మత్స్య శాఖకు ప్రత్యేక నియంత్రణ ఏదీ లేదు. విదేశీ సుంకాల వ్యవస్థ అస్తవ్యస్త గతి పట్టినప్పుడు కొత్తగా చేయగలిగిన కాయకల్ప చికిత్సలేవీ కేంద్ర ప్రభుత్వం వద్ద లేవు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏదో చేయాలని తపన పడుతోంది. ఈ నేపథ్యంలో రొయ్యల మేత తయారీ దారుల బీద మస్తాన్ రావుతో సంప్రదించి కేజీకి నాలుగు రూపాయలు తగ్గింపుపై రైతులకు మేత అందించే నిర్ణయం తీసుకోగలిగారు. వారికి ఏ విధంగా మేలు చేయగలమనే విషయంలో ఆక్వా అనుబంధ సంస్థలతో ముమ్మరంగా సమావేశాలు నిర్వహిస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధిలో ప్రధానంగా కోస్తా జిల్లాలోని ఆరు జిల్లాల ఆక్వా పెంపకం దారులు ఆధారపడి జీవిస్తుంటారు. 2023-24 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ సీఫుడ్ ఎగుమతులలో ప్రధానంగా రొయ్యలు అగ్రభాగాన్ని ఆక్రమించాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ నుండి 2.3 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన 327 వేల టన్నుల రొయ్యలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. కృష్ణాజిల్లాలో చెరువు యాజమానులవద్ద సాలుసరి కౌలుకు తీసుకుని రొయ్యల సాగు చేసుకునే పెంపకం దారులు ఎక్కువ మంది. వారు కౌలు సొమ్ము ముందే చెల్లించి చెరువులు తీసుకోవడం వల్ల, ఈసారి ఎదురయ్యే నష్టాలకు వారే జవాబు దారి వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కౌలు దారు నష్టం పూడ్చడం కష్టమే. అయినా ప్రభుత్వం కాస్త ముందడుగువేసి నష్ట పరిహారాన్ని చెల్లించగలిగితే, వారికి కొంత ఊరట లభించే అవకాశం ఉంది. ఈసారి పరిస్థితులను బట్టిల్లో కౌలు సాగుదారులకి ఎక్కువ ఇబ్బంది ఏర్పడిందన్నది ఎవరూ కాదనలేని నిజం. రొయ్యల సాగు, ఉత్పత్తుల కోల్డ్ స్టోరేజ్, రవాణా కార్యకలాపాల్లో పాల్గొనే వారంతా ఇప్పుడు పరోక్షంగా,ప్రత్యక్షంగా నష్టపోతున్న వారే. గత ఏడాది సెప్టెంబరు నాటికి అనధికారికంగా ఈ లెక్కలను పరిశీలిస్తే చేపలు, రొయ్యల చెరువులు మీద పని చేసే వారి సంఖ్య చూస్తే 20 లక్షల మంది ఉంటారని ఒక అంచనా. అమెరికా తీరుతో ఆక్వా రైతులు, వ్యాపారులు స్వల్ప వ్యవధిలో వందల కోట్ల రూపాయల మేరకు నష్టపోయారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయిన వాటిలో 92 శాతం రొయ్యలే. ఈక్వెడార్ వంటి దేశాలకు ఎగుమతిదారులపై కేవలం 10 శాతం పన్ను మాత్రమేఉండగా భారతదేశం విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ సుంకాల విధింపులో వ్యత్యాసం వలన మత్స్య వాణిజ్య ఎగుమతులలో ఇతర దేశాలకు అనుకూలంగా మారింది. అన్ని సుంకాలను కలుపు కుంటే ఈక్వెడార్కు భారతదేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20 శాతం ఉంటుంది . మన రైతాంగం నష్టపోయినట్లే.

ఈ పరిణామాలతో ఆక్వా రైతులు, హేచరీలు, ఫీడ్ మిల్లులు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, ఇలా అందరికీ సమస్యలు వచ్చాయి. ఆక్వా రైతులు ఎగుమతి దారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భరోసా ఇచ్చింది.



జమ్మూలో అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్లకోసం మంగళవారం బారులు తీరిన యాత్రికులు

# చదువుకు పేదరికం అడ్డు కాదు

>> పేరుతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన 'షైనింగ్ స్టార్స్ 2025' కార్యక్రమంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించి ల్యాప్ ట్యాప్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు నా హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థుల విజయాన్ని సెలబ్రేటే చేసుకునేందుకు ఇక్కడకు రావడం జరిగింది. పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబుయనాయుడు ఆదేశించడం జరిగింది. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. పాయకాపురంలో ఓ చెల్లితో మాట్లాడినప్పుడు.. తల్లిదండ్రులను కోల్పోయిన తనను చేపలమ్మి వాళ్ల అమ్మమ్మ చదివిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించడం వల్ల ఆమెపై భారం తగ్గిందని చెప్పడం జరిగింది.ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారుమీరందరూ విజేతలు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. ఇవాళ మీరందరూ బ్రాండ్ అంబాసిడర్స్. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు ఆడుతూ, పాడుతూ ఉండేవాడిని. క్రికెట్ ఆడేవాడిని. పదో తరగతికి వచ్చిన తర్వాత నన్ను బాగా రుద్దారు. నేను కూడా రుద్దుడు బ్యాచ్ నే. తర్వాత ఇంటర్ రెండేళ్లు బాగా కష్టపడ్డాను. మూడేళ్ల పాటు చాలా కీలక సమయం. తర్వాత స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు.

**మిమ్మల్ని చూసి చాలామంది స్ఫూర్తి పొందాలి**

మిమ్మల్ని చూసి చాలామంది ఇన్ స్పైర్ కావాలి. టాప్ మార్కులు సాధించిన వారిలో బాలికలు ఎక్కువమంది ఉన్నారు. వ్యాపారంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తారు. చదువు, వ్యాపారంలో నాకంటే బ్రాహ్మణి చాలా బెటర్. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలి. అన్నివిధాల ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్‌తో పాటు విదేశీ విద్యకు ప్రత్నామ్నాయం తీసుకువస్తాం. నేను స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీయే చదివేందుకు వెళ్లినప్పుడు మీ వద్ద ఎన్ని డబ్బులు ఉన్నాయి, బ్యాంక్ బ్యాలెన్స్ ఎంత ఉందని అడగలేదు. ఇంటర్వ్యూ తర్వాత కావాల్సిన వారికి లోన్, ఇంటర్నషిప్ అందిస్తారు.

**పేదరికం వల్ల విద్య ఆగిపోకూడదనేది మా లక్ష్యం**

డబ్బులు లేవని పిల్లలు ఇబ్బందిపడకూడదనేది మా లక్ష్యం. మీరు ఈ స్థాయికి వచ్చారంటే తల్లిదండ్రుల త్యాగాల వల్లే. ఇది మర్చిపోకూడదు. కఠిన సవాళ్లు ఎదురైనా ఎదుర్కోవాలి. 40 ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకుని పోటీ చేశా. అనేక ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించాను. స్ట్రగుల్ ఉన్నప్పుడే గెలుస్తారు. కష్టమైనా ఏరికోరి విద్యాశాఖను ఎంచుకున్నా. టార్గెట్ పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాకు ఈ శాఖను అప్పగించారు. ఇంటర్ తర్వాత కూడా ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకోవాలి. అందరూ ఐటీ వైపే వెళ్లానుకోవడం కరెక్ట్ కాదు. ఇవాళ సోలార్ సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ ఒకటి క్లియర్ అయింది. నెల్లూరు, అనకాపల్లి సోలార్ ఎనర్జీ ప్లాంట్‌లు వస్తున్నాయి. కనిగిరిలో రిలయన్స్ కంప్రెస్ట్ బయో గ్యాస్ ప్లాంట్ ను ఏర్పాటుచేసింది. కొత్త సెక్టార్స్ వస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయా రంగాలను ఎంచుకోవాలి.

**కలల సాధనకు కష్టపడాలి.. ప్రోత్సహించే బాధ్యత నాది**

జీవితం అనేది జర్నీ.. నాట్ డెస్టినేషన్. ఈ మధ్య కాలంలో విద్యార్థులు బాగా సున్నితంగా ఉంటున్నారు. ఇంటర్ ఫలితాలు ఎలా విడుదల చేయాలనేది మేం రెండు గంటల పాటు చర్చించాం. లక్ష్యం కోసం పనిచేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో వసతులను మెగురుపరుస్తాం. ఇంటర్మీడియట్‌లో యూనిఫాం అందిస్తే బాగుంటుందని చాలా మంది విద్యార్థులు కోరారు. మీ ఫీడ్ బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం. సమస్యలు ఏవైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం. ఇంటర్ తర్వాత కాలేజీలకు వెళ్తారు. ఫ్రీడమ్‌ను దుర్వినియోగం చేసుకోవద్దు. కాలేజీల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే క్యాంపెయిన్ ను చేపట్టాం అన్నారు.

# నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు: మంత్రి దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ రచయిత, సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి వీరేశలింగం పంతులు గారి 177వ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే తెలుగు నాటక రంగ దినోత్సవం ఏప్రిల్ 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం మరియు 26 జిల్లాలకు గానూ జిల్లా స్థాయిలో 107 మంది ప్రతిభ గల నాటకరంగ కళాకారులు, సాంకేతిక నిపుణులకు కందుకూరి విశిష్ట పురస్కారాలను అందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటక, సినీ రచయిత డాక్టర్ బుర్రా సాయి మాధవ్ ఛైర్మన్ గా 11 మంది నాటక రంగ ప్రముఖులతో నియమించిన ఎంపిక కమిటీ ఈ మేరకు పురస్కార గ్రహీతలను పారదర్శకంగా ఎంపిక చేసిందన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్మాత్మక రంగస్థల పురస్కారంతో పాటు లక్ష రూపాయల నగదు, జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి కందుకూరి విశిష్ట పురస్కారంతో పాటు రూ. 10 వేల నగదును ఏప్రిల్ 16న సాయంత్రం 6గం.లకు విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అందించనున్నామన్నారు.

కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ,నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పురస్కారాల ప్రదానంనాటక, సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ చైర్మన్‌గా 11 మంది సభ్యులతో ఏర్పాటైన కమిటీ ఆధ్వర్యంలో పురస్కారాల ఎంపిక జరిగినట్లు తెలిపారు.

# అలిపిరిలో బేస్‌క్యాంప్!

>> భక్తులు తిరుమలకు చేరుకుంటే ఖాళీస్థలాల్లో, పార్కుల్లో, రోడ్డపక్కన విశ్రాంతి తీసుకోవడం కనిపిస్తుంది. వర్షాకాలం,శీతాకాలంలో భక్తుల అవస్థలు వర్ణనాతీతం. ఈ నేపథ్యంలో తిరుమలలో వసతి కష్టాల నుండి భక్తులకు ఉపశమనం కల్పించి, తిరుపతి అలిపిరి వద్ద వేచివుండేలా చూడనున్నారు. ఇందుకు బేస్‌క్యాంప్ నిర్మాణం అవసరంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చర్చించారు. విజన్ 2047లో అలిపిరిలో బేస్‌క్యాంప్ కూడా ఒక భాగం.ఇప్పటికే తిరుపతి అలిపిరి సమీపంలో వివిధ హోటళ్ళకు ఇచ్చిన స్థలాల లీజును కూడా టిటిడి ట్రస్టుబోర్డు రద్దుచేసిన విషయం విదితమే.

**అలిపిరి వద్ద బేస్‌క్యాంప్:**

కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకొంటుండగా రోజువారీగా 70వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. వస్తున్న లక్షమంది భక్తులకు సకాలంలో దర్శనం చేయించడం, వసతి కల్పించడం టిటిడికి తలనొప్పి వ్యవహారంగా మారింది. ఇప్పటికే తిరుమలలో దర్శనం టిక్కెట్, టోకెన్ ఉంటేనే భక్తులకు గదులు కేటాయింపు జరుగుతోంది. ఇవేమీ లేకుంటే గదులు ఇవ్వడం లేదు. తిరుపతి అలిపిరి వద్ద బేస్‌క్యాంప్ నిర్మాణం వల్ల 25వేలమంది భక్తులకు పూర్తిసదుపాయాలతో వేచి వుండేందుకు వీలుగా విశ్రాంతి హాళ్ళు, స్నానాల గదులు, అన్నప్రసాదం స్వీకరించేందుకు ప్రత్యేక హాళ్లు, లాకర్లు సదుపాయం కలుగుతుంది. భక్తులకు అలిపిరి వద్దే వసతి కోసం గదుల కేటాయింపు కేంద్రాలు, దర్శన టోకెన్ కౌంటర్లు ఏర్పాటు అవుతాయి. కళాప్రదర్శన కేంద్రం, ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉంటాయి. తిరుమలలో వాహనాల ట్రాఫిక్‌ను నియంత్రించడానికి బేస్‌క్యాంప్ కీలకం కానుంది.

**యాత్రికులవాహనాలు అలిపిరిలోనే:**

శేషాచలం కొండల్లో ఏడుకొండలపై పర్యావరణ పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు యాత్రికుల వాహనాలు, డీజిల్,పెట్రోల్‌తో నడిచే వాహనాలను ఈ బేస్‌క్యాంప్ వరకే అనుమతించి,అక్కడ నుండి తిరుమలకు ఆర్టీసి బస్సులు, విద్యుత్‌తో నడిచే బస్సుల్లో యాత్రికులను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. వాహనరద్దీ, కాలుష్యం తగ్గించే యోచనలో టిటిడి అధికారులు కూడా బేస్‌క్యాంప్ ఏర్పాటుపై ముందుకు కదులుతున్నారు.తిరుమలలో భక్తుల రద్దీ నియంత్రణతోబాటు వాహనాలను కొంతవరకు క్రమబద్ధీకరించేందుకు కూడా సులభమవుతుంది.

16-04Pg3exHMNWJQECR.qxd:16-04Pg3exHMNWJQECR.qxd 16/04/25 12:17 AM Page 1



# మే 8 న విశాఖ లో తలసేమియా రన్

## రన్‌లో పాల్గొననున్న ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి


విశాఖపట్నం, ఏప్రిల్ 15, ప్రభాత వార్త : ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా రన్ 2025ఎ మూవ్‌మెంట్ ఫర్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ కోసం వైజాగ్ సిద్ధమోతోంది. 2025 జెనెటిక్ బ్లడ్ డిజార్డర్ అయిన తలసేమియా గురించి అవగాహన పెంచడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ "తలసేమియా రన్‌వైజాగ్"ఒక శక్తివంతమైన కమ్యూనిటీ ఈవెంట్‌ను గర్వంగా ప్రకటిస్తుండగా, డెస్టినీ నగరం లక్ష్యంతో నడిచే రన్నర్ల సముద్రాన్ని చూసేందుకు సిద్ధంగా ఉంది. మే 8న సాయంత్రం 6:00 గంటలకు శక్తివంతమైన ఆర్.కె.బీచ్‌లో రన్ జరుగుతుంది. ఎన్టీఆర్ ట్రస్టీ ముఖ్యమంత్రి సతీమణి, నారా భువనేశ్వరి స్వయంగా ఈ ఈవెంట్ లో పాల్గొంటుండడం విశేషం. అన్ని వయసుల వారికి ఈవెంట్ లో అవకాశం తెరిచి ఉంటుంది. పాల్గొనేవారు వారి ఫిట్‌నెస్ స్థాయిల ఆధారంగా 10కే, 5కే లేదా 3కే రన్ కేటగిరీల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చు.ఈ సంవత్సరం తలసేమియా ఈవెంట్ ప్రపంచ సందేశాన్ని స్వీకరించింది. "సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం." కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. కలిసి అవగాహన కల్పించడం, రోగులకు మద్దతు ఇవ్వడం మరియు స్వచ్ఛంద రక్తదానాలను ప్రోత్సహించడం ద్వారా నిజమైన ప్రభావాన్ని సృష్టించాలన్నదే లక్ష్యం. రిజిస్ట్రేషన్‌లు ఇప్పుడు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ తలసేమియారన్ డాట్ కామ్ లో చేసుకోవచ్చు. లేదా నగరం అంతటా అధికారిక పోస్టర్‌లు మరియు ప్రమోషన్‌లలో అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి రోగికి, ప్రతి కుటుంబానికి మరియు ఆరోగ్యకరమైన రేపటి కోసం మనం ఏకం చేద్దాం... పరిగెడదాం... మార్పు తెద్దాం. లక్ష్యం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అధికారులు చెబుతున్నారు. ఇతర వివరాలకు +91 9652974235/9100433499 నెంబర్ల కు సంప్రదించాలని కోరారు.

# 27న ఎస్వీపోటు కార్మికుల కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు



**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర పోటు వర్కర్స్ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలు ఈనెల 27వతేదీ తిరుమలలో జరగనున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి అయిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఉత్వర్వులు జారీచేశారు. ఎన్నికల అధికారిగా వి.సురేష్‌బాబు నియమితులయ్యారు. మంగళవారం ఎన్నికల నిర్వహణ వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. ఎస్వీపోటు కార్మికుల కో ఆపరేటివ్ సొసైటీలో 471మంది ఓటర్లు ఉన్నారన్నారు. సొసైటీ ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడుగురు డైరెక్టర్లకు అవకాశం ఉంటుందని, 17వతేదీ గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ఈనెల 21వతేదీ ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. 22న నామినేషన్ల పరిశీలన, 23వతేదీ నామినేషన్ల ఉపసంహారణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి మిగిలిన కార్యక్రమాలు నందకం వెనుకభాగంలో ఉన్న నీలారామ్ బిల్డింగ్‌లో జరుగుతాయన్నారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఏడుమందికంటే ఎక్కువ పోటీలో ఉన్నట్లయితే ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ ఎన్నికలు ఎస్వీ హైస్కూల్లో నిర్వహించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నుండి అనుమతితీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రక్రియలో మరో నోటిఫికేషన్‌లో అధ్యక్ష, ఉపాధ్యక్ష,కార్యదర్శి పదవులకు ఎంపిక ఉంటుందన్నారు.

# జగన్ కుట్రల్లో పడకండి



## - సీఎం చంద్రబాబు

- అంతర్గత విషయాలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకురండి
- అమరావతిలో మే2నపర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్,ఆయన పార్టీకి తిరిగి అధికారంలోకి వచ్చే అవకాశాలులేవని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.అందుకే జగన్ కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టాలని అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నాడన్నారు.అతని కుట్రలను నమ్మవద్దన్నారు.పార్టీలో అంతర్గత విబేధాలు సహజం వాటిని అధిష్టానం దృష్టికి తీసుకుని రండి,బజారున పడటం,అధిష్టానికి అల్టిమేటం ఇవ్వడం వంటి అంశాలను ఎంత మాత్రం సహించమన్నారు.మంత్రులు,ఎంఎల్ఏ ముందు పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.,సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు. అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.అమరావతిలోప్రధాని నరేంద్ర మోదీ మే 2నపర్యటించనున్నట్లు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల్లో భాగంగా మోదీ పర్యటన మే 2వ తేదీన ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

3 ఏళ్లలో శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, రహదారులు పూర్తి చేయాలన్న సీఎం వెల్లడించారు ఇన్ ఛార్జ్ మంత్రుల పర్యటనల్లో 3 పార్టీల నేతల భాగస్వామ్యం ఉండాలని సూచించారు. రెవెన్యూ సంబంధిత అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. రెవెన్యూ సమస్యల్లో పోలీసుల జోక్యం అంశాలను పరిష్కరించాలని తేల్చి చెప్పారు. సూర్యఘర్ పథకం అమలు మరింత వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు.

# ఎంబిబియస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ పై విచారణ చేపట్టాలి

## - డిఎంఇని ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ.ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ మెడికల్ కాలేజీలో ఎంబిబియస్ సప్లిమెంటరీ పరీక్షల్లో కాపీయింగ్ జరిగిన ఘటన పట్ల వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి లోతైన విచారణ జరిపి సమగ్రమైన నివేదికను అందజేయాలని డిఎంఇ డాక్టర్ నరసింహంను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనకు దారితీసిన వ్యవస్థాగత, వ్యక్తిగత లోపాలపై దృష్టి సారించి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యల్ని తీసుకునే దిశగా నివేదిక ఉండాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం


## శ్రీవారి ఆశీస్సులు అందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,ఏప్రిల్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం ఎంఎల్ఏ పరిటాల సునీత, కేరళ హైకోర్టు జడ్జి జస్టిస్ మురళీపురుషోత్తమన్ వేర్వేరుగాఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఏడుకొండలపై యధేచ్ఛగా డ్రోన్లు

## - విజిలెన్స్ అదుపులో రాజస్థాన్ యూట్యూబర్



**తిరుమల,ఏప్రిల్ 15ప్రభాతవార్తప్రతినిధి:** పొరబాట్లు పైన పొరబాట్లు...అపచారాలు వెరసి కలియుగవైకుంఠం తిరుమల ఆలయ భద్రత గాలిలో దీపంలా మారింది. కొండపై అనుక్షణం అప్రమత్తంగా,డేగకళ్లతో పహారాకాయాల్సిన భద్రత సిబ్బంది పనితీరు నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది. సాక్షాత్తు శ్రీవారు కొలువైన ఆలయంపై పరిసరాల్లో మంగళవారం సాయంత్రం ఓ అనుమానిత డ్రోన్ 10నిమిషాలపైగా ఎగురుతూ పరిసరాలు చిత్రీకరించినా తక్షణం కనిపెట్టలేని దుస్థితిలో విజిలెన్స్ వ్యవస్థ, సెక్యూరిటీ ఉండటం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆ తరువాత అందిన సమాచారంతో అప్రమత్తమైన టిటిడి విజిలెన్స్ నిఘా వర్గాలు డ్రోన్ ఎగిరిన ఆధారాలతో సిసికెమెరా పుటేజీని గమనించారు. ఆ తరువాత ఆలయం ముందున్న రాజస్థాన్‌కు చెందిన యూట్యూబర్ అన్షుమన్ తరెజాను విజిలెన్స్ సిబ్బంది హరినామ సంకీర్తన మండపం వద్ద అదుపులోకి తీసుకున్నారు. తదనంతరం సమగ్ర విచారణకు తిరుమల 1టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.అయితే తిరుమలకు రావడం ఏకంగా ఆలయం పరిసరాల్లో,ఆలయంపైభాగాన డ్రోన్‌ను ఎగురవేసి చిత్రీకరించడం సంచలనం రేపుతోంది. ఇప్పటికే తరచూ ఆలయంపై విమానాలు ప్రయాణించడం ఆందోళన కలిగిస్తుంటే ఏకంగా ఓ భక్తుడు తిరుమలలో డ్రోన్‌ను ఎగురవేయడం భద్రతావ్యవస్థ పనితీరును మరోసారి హెచ్చరించడమేనని భక్తులు చెబుతున్నారు. మొన్నటికిమొన్న ఆలయంలోనికి ఏకంగా మహారాష్ట్ర భక్తులు పాదరక్షలతో మహద్వారం వద్దకు రావడం, మద్యం బాటిళ్ళు పట్టుబడటం, మద్యం సేవించి మాఢవీధుల్లో ఆగడాలు చేయడం వంటివి జరుగుతున్నా టిటిడి ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించలేకపోతున్నారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అనుమానాలు. తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కఠినంగా ఆదేశాలిస్తున్నా అధికారులు మాత్రం షరామామూలే అన్నట్లు తయారయ్యారు. ఎవరైనా అనుమానాస్పదంగా నిషేధిత పదార్థాలు, ఇతర వస్తువులతో వచ్చినా విజిలెన్స్, పోలీసు వ్యవస్థ చేసేదేముండదనేది విమర్శలు. రాజస్థాన్ యూట్యూబర్ డ్రోన్‌తో తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎలా తప్పించువచ్చాడనేది ఇప్పుడు సమాధానాలు లేని ప్రశ్నలే. అలిపిరి తనిఖీ కేంద్రంలో ఎస్పిఎఫ్ సిబ్బంది స్థానంలో లాఅండ్ఆర్డర్ సివిల్, ఏఆర్ పోలీసులను నియమించాలని, టిటిడి సెక్యూరిటీగాకుండా వారిస్థానంలో ఆక్టోపస్ సిబ్బందిని తనిఖీలకు ఉంచాలనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయాలు.

# రేపు విదేశాలకు సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి కొద్దిరోజులు విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు సమాచారం. బుధవారం రాత్రి చంద్రబాబు కుటుంబం విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లనుంది. గురువారం సాయంత్రం ఢిల్లీ నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 20న ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం కావటంతో కుటుంబ సభ్యులతో కలిసి విదేశాలకు వెళ్తున్నట్లు సమాచారం. ఇది సీఎం చంద్రబాబు వ్యక్తిగత పర్యటన కావటంతో వివరాలను గోప్యంగా ఉంచారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబువైపే

## - మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి

**సచివాలయం,ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** సమాజం లో ఎస్సీ ఎస్టీ వర్గాలు 90శాతం చంద్రబాబుకి జై కొడుతున్నారని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయస్వామి తెలిపారు.మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలుచేపట్టిన తర్వాత అట్టడుగు వర్గాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నారన్నారు. ప్రతికుటుంబానికి ఆదుకునే విధంగా ప్రణాళికలు రచిస్తూ సమాజంలోని అన్నివర్గాలను భాగస్వాములను చేస్తూ ఇది ప్రతిఒక్కరూ బాధ్యతగా గుర్తుచేస్తూ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.పి ఫోర్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో నలుమూలలు పర్యటిస్తూ ఆర్థిక వ్యత్యాసాలను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు.ఈ విషయాన్నిజీర్ణించుకోవాలని వైకాపా నాయకులు పనికట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ నియోజకవర్గంలో దళితులైన రెండు వర్గాలను ఒక వేదికమీదకు తెచ్చి వారి అభివృద్ధి బాధ్యతను తీసుకుంటున్నట్లు ప్రకటించడంపై రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఎస్టీలు హర్షం వ్యక్తంచేస్తున్నారని వివరించారు.వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని రెండు దశాబ్దాల క్రితమేముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారని అదే విషయం ఇప్పుడు కార్యరూపం దాల్చిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండే వర్గీకరణ మతాల మధ్య ముస్లీం సంబంధించి బిల్లులపై రాజకీయాలు చేస్తుందన్నారు.

# కేంద్ర గిరిజన వర్సిటీ నిర్మాణానికి సహకారం :సిఎం చంద్రబాబు

## - ముఖ్యమంత్రిని కలిసిన వర్సిటీ విసి, అధికారులు



**విజయవాడ ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయనగరం జిల్లా మెంటాడ మండలం కుంటినవలసలో నిర్మాణమవుతోన్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం సత్వర పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహకరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయ వీసి ప్రొఫెసర్ టీ.వీ. కట్టిమణి, డీన్ ప్రొఫెసర్ ఎం.శరత్ సీఎం చంద్రబాబును మంగళవారం సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వర్సిటీ నిర్మాణ పనులు, అక్కడి స్థితిగతులపై వారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గిరిజన వర్సిటీ నిర్మాణానికి కేంద్రం రూ.800 కోట్లు కేటాయించగా, వాటిలో రూ.340 కోట్లు ఇప్పటికే విడుదల అయ్యాయి. మొత్తం 561 ఎకరాల వర్సిటీ ప్రాంగణంలో అడ్మిన్ బిల్డింగ్‌తో పాటు వసతి భవనాలు, అకడమిక్ బ్లాక్స్ నిర్మిస్తున్నారు. ఈ పనులు వేగవంతం చేయాలని వీసికి సీఎం సూచించారు. ఏడాదిలోగా అన్ని నిర్మాణాలు పూర్తి చేసి....భవనాలను అందుబాటులోకి తేవాలని అన్నారు. నిర్మాణాల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తిగా సహకరిస్తామని సీఎం చెప్పారు. వర్సిటీకి అవసరమైన తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, అప్రోచ్ రోడ్ వంటి పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సత్వరం కార్యాచరణ చేపట్టాలని సమావేశంలోనే సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. వర్సిటీకి రెండు కి.మీ మేర అప్రోచ్ రోడ్ పనులు పూర్తి చేస్తే తమకు సౌకర్యవంతంగా ఉంటుందని వీసి చెప్పగా...ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని సీఎం అన్నారు. 100 మంది టీచింగ్ స్టాఫ్ అవసరం ఉండగా...ప్రస్తుతం కేవలం 18 మంది మాత్రమే ఉన్నారని వర్సిటీ అధికారులు తెలిపారు. సిబ్బందిని మరింత పెంచాల్సిందిగా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తానని సీఎం తెలిపారు. మే నెలలో నిర్వహించే యూనివర్సిటీ స్నాతకోత్సవానికి రావాల్సిందిగా రాష్ట్రం నుంచి కూడా కోరుతూ ప్రధానికి లేఖ రాస్తామని వర్సిటీ అధికారులతో సీఎం చంద్రబాబు అన్నారు.2018లో నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కాగా అప్పటి నుంచి అద్దె భవనాల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం వర్సిటీని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు జరగలేదు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వర్సిటీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రస్తుతం ఈ యూనివర్సిటీలో 600 మంది విద్యార్థులు వివిధ కోర్సులను అభ్యసిస్తున్నారు. సొంత భవనాలు పూర్తి అయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుందని...

.నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొలువులు సాధన, నైపుణ్యం పెంచేలా బోధన ఉండేలా చూడాలని సీఎం వర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుత పరిశ్రమ, సమాజ అవసరాలకు అనుగుణంగా కోర్సులను అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# ఏవియేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

## - మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి



కెప్టెన్ దివ్యతో బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ను ఏవియేషన్ హబ్ గా తీర్చిదిద్దే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి తెలిపారు.. ం రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గతంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేసిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు సైతం పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ కు తరలి వస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.. అందులో భాగంగా సచివాలయంలోని ఆర్ బీ మంత్రి కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో ఏవియేషన్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని తెలియజేసారని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పెట్టుబడుదారులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఆసక్తి ఉన్న ఔత్సాహిక పెట్టుబడుదారులు, పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పూర్తిస్థాయి ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరడం జరిగింది..మంగళవారంవ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డిని కలిసి పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చిన పెట్టుబడుదారుల వివరాలను గమనిస్తే మాగ్నం వింగ్స్ సీఈవో అభిరామ్ చావా . ఈవిటోల్స్ డ్రోన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ రంగంలో మొత్తంగా రూ. 1500 కోట్ల పెట్టుబడుల్లో.. తొలి దశలో రూ. 350 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.. అరిస్టాటిల్ ఏవియేషన్ అకాడమీ డైరెక్టర్ కెప్టెన్ శిరీష్ ఎయిర్ క్రాఫ్ట్ సిమ్యూలేటింగ్ ట్రైనింగ్ యూనిట్ రంగంలో రూ. 600 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

# ఇంద్రకీలాద్రిపై చోరీ

**విజయవాడ, ఏప్రిల్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం వద్ద కారులో ఉంచిన బంగారం చోరీకి గురైంది. ఓంకారం టర్నింగ్ పాయింట్ వద్ద పార్క్ చేసిన కారులోని బంగారం భారీగా చోరీ అయింది. 25 కాసులకుపైగా బంగారం చోరీ అయిందని బాధితులు వాపోయారు.

అమలాపురంలో జరగనున్న వివాహానికి హాజరయ్యేందుకు వెళ్తూ.. మార్గ మధ్యలో దుర్గమ్మ వారిని దర్శించుకొనేందుకు కారును ఓంకారం టర్నింగ్ వద్ద ఉంచారు. అనంతరం వారంతా దుర్గమ్మ దర్శనానికి వెళ్లారు. తిరిగి వచ్చి చూసే సరికి కారులోని బంగారం మాయమైనట్లు గుర్తించారు.

దీంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే బంగారం చోరీకి గురైన ప్రాంతంలో సీసీ ఫుటేజ్ పరిశీలించేందుకు పోలీసులు సమాయత్తమయ్యారు. అయితే సదరు సీసీ కెమెరాలు పని చేయడం లేదని పోలీసులు ఈ సందర్భంగా గుర్తించారు.

# జగన్ పాపిరెడ్డిపల్లి పర్యటనపై పోలీసుల ఫోకస్

- పైలెట్, కో పైలెట్‌కు నోటీసులు ఇచ్చిన సికెపల్లి పోలీసులు
- నేడు న్యాయ వాదుల సమక్షంలో విచారణకు రానున్న పైలెట్లు
- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు



పాపిరెడ్డిపల్లిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న వైఎస్ జగన్

**అనంతపురం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త బ్యూరో** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలానికి ఈ నెల 8వ తేదిన హెలీక్యాప్టర్‌లో వచ్చినప్పుడు కుంటిమద్ది హెలీప్యాడ్‌లో జరిగిన సంఘటనలపై సికెపల్లి పోలీసులు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. కుంటిమద్ది హెలీప్యాడ్‌లో ఏం జరిగిందన్న దానిపై వివచణ ఇవ్వాలంటూ పైలెట్ అనిల్‌కుమార్‌తోపాటు కో పైలెట్ త్రయాజ్ జైన్‌కు సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. జిప్సన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు కూడా నోటీసులు ఇచ్చారు. ఈ నెల 16వ తేదిన విచారణకు రావాలని 161 సిఆర్‌పిసి కింద సికెపల్లి పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కుంటిమద్దిలోని హెలీప్యాడ్‌లో హెలీక్యాప్టర్‌కు సంబంధించిన విండ్ షీల్డ్ దెబ్బతింటే హెలీక్యాప్టర్‌ను ఏ విధంగా టేకాఫ్ చేశారని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వైఎస్.జగన్ పర్యటన తర్వాత కుంటిమద్ది నుంచి హెలీక్యాప్టర్‌ను డెస్టినేషన్ పాయింట్‌కు తీసుకెళ్లకుండా హెలీక్యాప్టర్‌ను ఎక్కడకు తీసుకెళ్లారన్న కోణంలో కూడా పోలీసులు విచారించనున్నట్లు సమాచారం. బెంగుళూరు జక్కూర్‌లోని ప్రైవేట్ ఎయిర్‌పోర్ట్ నుంచి హెలీక్యాప్టర్ కుంటిమద్దికి వచ్చినట్లు తెలుస్తోంది. కుంటిమద్ది నుంచి జక్కూర్‌కు మళ్లీ వెళ్లలేదని పోలీసుల అనుమానం. అదే విధంగా కుంటిమద్దిలో హెలీక్యాప్టర్ దిగేందుకు పోలీసుల అనుమతి తీసుకోలేదని కూడా పోలీసు అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో హెలీక్యాప్టర్‌కు సంబంధించి జిప్సన్‌ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు మాత్రం సరిగా స్పందించలేదని, తామంతా ఏవియేషన్ అధికారుల సూచనల మేరకు హెలీక్యాప్టర్ ల్యాండింగ్ డెస్టినేషన్ ఉంటుందని, తాము పక్కాగా నిబంధనలను పాటిస్తామని ఆ సంస్థ అధికారులు చెబుతున్నట్లు తెలియవచ్చింది. హెలీక్యాప్టర్‌లో విండ్ షీల్డ్ దెబ్బతిన్న తర్వాత విఐపిలను తీసుకుని వెళ్ల కూడదని తామైతే వెళ్లవచ్చని చెప్పడం ద్వారానే వైఎస్.జగన్ రోడ్డు మార్గాన వెళ్లారన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో పలు సౌకర్యాల ఏర్పాటు



బంగారు హారం, అందించిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** దుర్గమ్మవారిని దర్శించుకోటానికి వచ్చే భక్తులకు పలు సౌకర్యాలు ఆలయంలో ఏర్పాటు చేశారు. ఇఓ కె రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు ఘాట్‌రోడ్డు ఓం టర్నింగ్ వద్ద బస్టాప్ పరిధి పెంచడం, షెడ్‌వేసి భక్తులు ఎండబారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్టాప్‌ల్లో బెంచ్‌ల ఏర్పాటు, కేశఖండన శాల ముందు టికెట్‌కూ ్య వద్ద షెడ్ల ఏర్పాటు చేశారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి అనంతపురం జిల్లా రుద్రంపేటకు చెందిన వి నందిని రు.1లక్ష 60వేల విరాళం మంగళవారం ఆలయాధికారులకు అందించారు. దాత, వారి కుటుంబీకులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. శ్రీ గణపతి స్వామివార్లకు సందర్భంగా గణపతి హోమం ప్రత్యేక పూజలు జరుపుతామని ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు.

వార్త


లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్య సిద్ధి జరుగుతుంది.

-డబ్ల్యు ఎమర్సన్

# ముందడుగు


విజయ్‌మాల్యా, మెహుల్ చోక్సీ, నీరవ్‌మోడీ, లలిత్ మోడీ వీళ్లెవరూ భారతీయ ఆత్మలు కాదు. లాభ సాటి వ్యాపారాలతో బాగా గడించి దేశ సరిహద్దులుదాటి మరో దేశంలో దాగిఉన్నవారే. స్వదేశంలో బాగా ఆర్జించాక వారి లొసుగులు వీరి విలాసాలు ఒక్కొక్కటి బయటపడే సరికి ముఖం చాటేశారు. భారత దేశ ఆర్థిక సంపదను కొల్లగొట్టి విదేశాలకు పారిపోయి దాక్కున్నవారే. ఇప్పుడు ఒక్కరొక్కరే కలుగులోంచి బయటపడుతున్నారు. కొందరు ఆర్థిక నేరగాళ్లయితే, కొందరు దేశ వినాశనానికి విధ్వంస రచన చేసిన వారు, వీళ్లను ఇండియాకు రప్పించడంలో కాస్తంత జాప్యం జరిగినా భారతీయ దౌత్యనీతి వారిని భారతీయ జైళ్లలో కూర్చో బెట్టగలిగింది. విజయ్ మాల్యా ఒకప్పటి లలిత్ మోడీ భారతీయ వాణిజ్యవర్గాల్లో బాగా పేరొందిన వారే. ప్రధానంగా ఆర్థిక నేరస్థులుగా ప్రకటితమయిన వారు బ్యాంకులను మోసగించారు. నిన్నగాక మొన్న బెల్జియంలో అరెస్టు అయిన వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంకును వేల కోట్ల మేరకు మోసం చేశారు. భారత దర్యాప్తు సంస్థలు సిబిసి ఐడి, ఇడి అభ్యర్థన మేరకు చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు రూ.13,800 కోట్లకుపైగా మోసం చేసినట్లు అభియోగాలున్నాయి. చిన్నచిన్న రుణాలకే వెంటపడి వేధించి వసూలు చేసే బ్యాంకులు, భారీ ఎత్తున గ్యారెంటీలు రాయించుకునే బ్యాంకులు ఎందుకంత ఉదాసీనంగా వ్యవహరించాయో ఆ లోగుట్టు పెరుమాళ్లకే ఎరుక. 2018లో చోక్సీ అతని మేనల్లుడు నీరవ్ మోడీలిద్దరూ బ్యాంకు కుంభకోణాలు బయటపడగానే పారిపోయారు. ఆశ్రయించిన దేశాల పౌరసత్వాన్ని కూడా పొందగలిగారు. చోక్సీ ఆంటిగ్వాబార్బుడా పౌరసత్వం సాధించారు. దాంతో ఆ దేశ విదేశాంగ మంత్రి ఈఫీ ఛెత్‌గ్రీన్‌తో భారతదేశ దౌత్యాధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది తెలవగానే చోక్సీ బెల్జియం పౌరసత్వాన్ని పొందారు. ఇలా నేరస్థులకు దొరికినన్ని దారులు తక్కువేమీ కాదు. ఎన్నిదారులు వెతికినా అవన్నీ తప్పుడు పత్రాల సృష్టి ద్వారానే అన్నది విశదమే. చోక్సీ ఇప్పటికి భారతీయ పౌరుడే. ఇలా బహుళ పౌరసత్వంలో ఉన్నవారికి ప్రయోజనాలు అన్ని విధాలే. ఆయన మేనల్లుడు నీరవ్ మోడీ ప్రస్తుతం లండన్ జైల్లో ఉన్నాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు స్కామ్ విజిల్ బ్లోయర్ హరిప్రసాద్ ఈ సందర్భంగా అభినందనీయుడు. భారతీయ దర్యాప్తు సంస్థలు విశ్వప్రయత్నం చేస్తే కొందరు ఆర్థిక నేరగాళ్లు బయటి కొస్తున్నారు. వారు దోచుకున్న బ్యాంకుల సొమ్మును కక్కించడమొక్కటే ముందుంది. ఖరీదైన న్యాయవాదులు ఇప్పటికే ఈ నేరస్తుల తరపున వకాల్తా పుచ్చుకుని వీళ్లె వరూ జైలు ఊచలు లెక్కించకుండా 'రోగాల పాట' మొద లెట్టేశారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఆర్థిక నేరస్థులంతా ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకున్నా చివరికి చట్టం చేతికి దొరకక తప్పలేదు. పైగా ఖజానాలను బొక్కే సిన ఆర్థిక నేరస్థులకు అరదండాలు తప్పవని సాక్షాత్తూ ప్రధాని నరేంద్రమోడీ నిష్కర్షగా చెప్పనే చెప్పారు. ఇక ఆలస్యమేముంది. వాళ్లంతా దర్యాప్తు సంస్థల గాలానికి దాదాపు చిక్కినట్లే. 2020లో బెల్జియం భారత్ ఖైదీల మార్పిడి ఒప్పందాన్ని ప్రధాని మోడీ కొనసాగించడంతో చోక్సీ భారత్ దర్యాప్తు సంస్థలకు చిక్కారు.క్యాన్సర్ చికిత్స పేరిట తప్పించుకునే ప్రయత్నాన్ని భారత్ నిలువరించాలి. మానవ హక్కులు, రాజకీయ వేధింపులు, అక్రమ అరెస్టులు, అనారోగ్య సమస్యలు వంటి సవాలక్ష కారణాలు ఇలాంటి నేరస్థులను తాత్కాలికంగా రక్షిస్తూంటాయి. విచారణకు చిక్కకుండా శిక్షల వరకు రాకుండా కాపాడుతుంటాయి. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ వ్యవస్థాపకుడు విజయమాల్యా ఎట్టకేలకు భారతీయ బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టిన సొమ్ములో కొంత మొత్తాన్ని కట్టేందుకు అంగీకరించారన్న సమాచారం వినవచ్చింది. కింగ్ ఫిషర్స్ ఎయిర్‌లైన్స్ నడపడం కోసం బ్యాంకుల నుండి మోసపూరిత లావాదేవీల్లో భాగంగా రూ.9.990 కోట్లు అవినీతికి పాల్పడ్డారు. నిధులు విదేశాలకు తరలింపు, నిధుల దుర్వినియోగం ఆయనపై మోపబడిన నేరాలు. ఆయనపై బ్రిటన్‌లో దివాలా ప్రక్రియ నిరాకరించారు. ప్రస్తుతం బ్రిటన్‌లో ఉన్న విజయ్‌మాల్యాపై రూ.11,291 కోట్ల మేరకు విలువైన ఆర్థిక నేరాలున్నాయి. బిసిసిఐ మాజీ ప్రెసిడెంట్ లలిత్ మోడీపై రూ.3000 కోట్ల విలువైన ఆర్థిక అవకతవకల కేసులు ప్రధానంగా విదేశీ మారక ద్రవ్య ఉల్లంఘనల కేసుల్లో 16 చార్జిషీట్‌లు నమోదయ్యాయి. బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)లో రూ. 468 కోట్ల మేరకు నిధులు దుర్వినియోగపరిచారు. మరో విదేశీ ఉల్లంఘనకేసు కూడా వెరశి రూ.5100 కోట్ల జరిమానా వేయదగిన కేసుల్లో నేరస్థుడు. కానీ భారతదేశం నుంచి తప్పించుకొని విదేశాల్లో తిరుగుతున్నాడు. లలిత్ మోడీ పనామా పాస్ట్ పోర్టు రద్దు, వంటి చర్యలు మాత్రమే అమలు జరిగాయి. ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులను 2017లోనే తిరస్కరించింది. తమకు వీలైన దారుల్లో వీరు దాక్కోవడం గమనించదగిన విషయం. ఇటీవల మోడీప్రభుత్వం సాధించిన విజయమేమిటంటే భారత్‌లోని ముంబయిలో జరిగిన విధ్వంస రచనకు బాధ్యుడైన తహవూర్ రణానానుఅరెస్టు చేసి విచారణలోకి దింపడం, వీటన్నిటిపై ప్రాసిక్యూషన్ నిరూపించగలిగి ప్రభుత్వ ఖజానాకు బ్యాంకుల నుండి కాజేసిన మొత్తాన్ని తిరిగి వసూలు చేయగలిగితే భారత ప్రభుత్వం విజయం సాధించినట్టే!

మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు.



షేక్‌స్పియర్

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

# ప్రజావాక్కు



## ప్రజల మనసును గెలవాలి

ఏప్రిల్ 7వ తారీఖున అహ్మదాబాద్‌లో నిర్వహించిన ఎ.ఐ.సి.సి. సమావేశంలో రాహుల్ గాంధీతోబాటు అతిరథ మహారథులందరు పాల్గొన్నారు. దేశ సమస్యల మీద దృష్టిని పెట్టి పరిష్కారానికి మార్గాలు సూచించక కేవలం భారతీయ జనతా పార్టీ పరిపాలనను విమర్శించడంతోనే సమావేశం ముగిసింది.తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనవంతు మాట్లాడిన విధానం నిజంగా కాంగ్రెసు పార్టీకిపునరుజ్జీవం పోసినట్టుగా చాలా బాగుంది. అయితే కొన్ని అపశ్రుతులు ఉన్నాయనిపిస్తోంది.మాది గాంధీ పరివార్ అయితే బిజెపిది గాడ్సే పరివార్ అనడం విన్నవారికి రుచించలేదు.చీటికి మాటికి పార్లమెంటులో గొడవలు చేయడం, వాకౌట్లు చేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదే.అందరి ప్రజల మనసులను గెలవాలి.కొన్నివర్గాల వారినిమాత్రమే సంతుష్టి పరచాలనుకుంటే మాత్రం అనుకున్న ఫలితాలు అందని ద్రాక్షే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మాతృభాషను కాపాడుకుందాం

ప్రభుత్వం ఇతర భాషలో మార్కులను దృష్టిలో ఉంచుకొని ఆలోచించడమే తప్ప తెలుగు భాషా ప్రావీణ్యాన్ని విద్యార్థులకి తెలుపలేకపోతుంది. ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిని కలిగిన తెలుగు భాషను మనం మరుగున పడేస్తున్నాం. ఇదంతా భాష మీద మనకున్న నిర్లక్ష్యంలా అనిపిస్తుంది. కావున భావితరాలకు తెలుగు భాషను అందించి మనం మన మాతృభాషను కాపాడుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాలలో ఆహార పదార్థాలు కల్తీ విపరీతంగా పెరిగి పోతూ వున్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్ల్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తు వున్నారు. అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభ వించి మృత్యువాత పడుతూ వున్నారు.సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తువున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసివానిని సీజ్ చేయాలి.

-సి. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## వృక్షో రక్షతి రక్షితః

శబ్ద,వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు. ఇక పశుపక్ష్యాదుల సంగతి సరేసరి. ప్రకృతి అసమతుల్యత వైపువయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడు మేలుకోలేదన్న విషయం ఆందోళనకరం. ఇది ముమ్మాటికి మానవ తప్పిదం. మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు,భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాల హాని తలపెట్టే పనులు ఇకనుంచి అయినా మానుకోవాలి. ప్రపంచ దేశాలకే పెను సవాళ్లుగా ఎదురవుతున్న గ్లోబల్ వార్మింగ్‌కై సమష్టి కృషితో ప్రయత్నించాలి.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## కార్పొరేట్ విద్యపై నియంత్రణ అవసరం

ఇటీవల కాలంలో దాదాపు ఒక రెండు దశాబ్దాల నుండి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్తు మండల పరిషత్తు మేనేజ్మెంట్ పాఠశాలలో,మున్సిపల్ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాలను పూర్వ విద్యార్థులు,దాతలు ఇచ్చిన విరాళాలతో పాఠశాల ప్రాంగణాల్లో నిర్మిస్తూ ఉన్నారు. వాటితోపాటు స్వామి వివేకానందుడు సర్వేపల్లి రాధాకృష్ణ గౌతమ బుద్ధుడు మొదలగు విగ్రహాలను నిర్మిస్తూ ఉన్నారు.ఒక్కోసారి కళామతల్లివిగ్రహం, తెలుగు తల్లి విగ్రహం కూడా నిర్మిస్తూ ఉన్నారు. నిజానికి ఇలాంటివి నిర్మించేటప్పుడు సంబంధిత యాజమాన్యాలకు తెలియచేసి వారి అనుమతి తీసుకుని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేయాలి. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యధేచ్ఛగా దోపిడీ చేస్తూ ఉన్నాయి. సందట్లో సెడేమియాగా ప్రైవేటు కార్పొరేటు వైద్యసంస్థలు ప్రజలను భయభ్రాంతులను చేస్తూదోపిడీ చేస్తూ ఉన్నాయి. వీటిని అరికట్టే బాధ్యత ప్రభుత్వాలకు లేదా?

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## ఉత్తమ ఉపాధ్యాయులను నియమించాలి

ఉత్తమ ఉపాధ్యాయుడు విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తాడు. పాఠం చక్కగా ప్రిపేర్ అవుతాడు. విద్యార్థులను డౌట్స్ అడగమని ప్రోత్సహిస్తాడు. తరచుగా పరీక్షలు నిర్వహిస్తాడు. క్విజ్ నిర్వహిస్తాడు. ఆటలు ఆడిస్తాడు. జోక్స్, కథలు చెబుతాడు. బహుమతులు ఇస్తాడు. తక్కువ హోం వర్క్ ఇస్తాడు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తాడు.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రాతను మార్చే మూల్యాంకనం

**ఉపాధ్యాయులు లేదాపట్టభద్రులే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసిన ఓట్లు మునిగిపోతున్న రోజులువి. మనం ఎవరిని పరీక్షిస్తున్నాము ఎందుకు పరీక్షిస్తున్నాము ఏ విధంగా పరీక్షిస్తున్నాము అనే విషయాలు తెలియనంత కాలం పరీక్షలు, వాటి మూల్యాంకనం, ఫలితాలు అన్ని ఒక ప్రహసనంగానే నిలిచిపోతాయి. దారుణమైన మూల్యాంకనానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. జవాబు ఎన్ని పేజీలు రాశాడో చూసి మార్కులు వేయడం, జవాబు పత్రం బరువును చూసి మార్కులు వేయడం, ఇంగ్లీష్ మీడియం పేపర్లు తెలుగు మీడియం టీచర్లు దిద్దడం, తెలుగు మీడియం పేపర్లు ఇంగ్లీష్ మీడియం బోధించే టీచర్లు దిద్దడంలాంటి అసంబద్ధమైన విషయాలు మూల్యాంకనంలో చోటు చేసుకుని విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. ఈప్రక్రియలు అన్నింటినీ సజావుగా లోపరహితంగా పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తే విద్యార్థిలోకం నిజంగా హర్షిస్తుంది.**

మనదేశంలో పరీక్షలు ఒక ప్రహసనం లాంటివి. ఏడాది పొడుగునా చదివిన విద్యార్థి తెలివితేటలు కేవలం ఒక మూడు గంటల్లోనే పరీక్షించబడి అతడి భవిష్యత్తు నిర్ణయించబడుతుంది. పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తే ఆ ప్రభుత్వం 'పాస్' అయినట్లే. అదేమి విచిత్రమో ప్రశ్నాపత్రం చాలా రహస్యంగా తయారు చేయించి ముద్రించినా కొన్ని కార్పొరేట్ సంస్థలకు అంతే రహస్యంగా చేరి వారి విద్యార్థులకు అత్యధిక మార్కులు వచ్చే విధంగా నెట్వర్క్ జరుగుతుంది. ఇక పరీక్షాహాల్లో పరీక్ష నిర్వహణ కూడా ఒక 'పథకం ప్రకారం జరుగుతుంది. తనిఖీకి వచ్చిన అధికారులు పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మాత్రమే ప్రకటిస్తారు. సజావుగా జరుగుతున్నట్లు చెప్పరు. ఇక మూల్యాంకన దశ మొదలవుతుంది. అనుభవమున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లేదా అధ్యాపకులు ముఖ్యంగా 10వ తరగతి బోధిస్తున్న లేదా ఇంటర్మీడియట్ బోధిస్తున్న వారిని ఎగ్జామినర్లుగా నియమించాలి. ఈ ప్రక్రియలో కొందరు సిబ్బంది తమకు ఆరోగ్యం బాలేదని ఇంకా రకరకాల వ్యక్తిగత కారణాలతో స్పాట్ నుండి మినహాయింపు కోరుతారు. కొందరు మాత్రం అర్హత లేకపోయినా సదరు సబ్జెక్టు బోధించకపోయినా 'మేనేజ్' చేసుకుని మూల్యాంకనానికి హాజరవుతారు. ప్రభుత్వమేమో పరీక్షలు పూర్తయిన వెంటనే మూల్యాంకనం ప్రారంభించి కేవలం 40రోజుల్లోనే ఫలితాలు ప్రకటిస్తామని చెబుతుంది. ఎగ్జామినర్లు రోజుకు నిర్దిష్ట సంఖ్యలో జవాబు పత్రాలు దిద్దవలసి ఉంటుంది. కానీ క్యాంపు అధికారులు వారిపై ఒత్తిడి చేసి అంతకుమించిన సంఖ్యలో జవాబు పత్రాలు దిద్దిస్తారు. ఫలితంగా తప్పులు దొర్లుతాయి. ఎగ్జామినర్లకు 'కీ' పేపర్ ఎప్పుడు ఇవ్వరు. కేవలం ప్రతి ప్రశ్నకు రాయాల్సిన జవాబులో ఉండవలసిన పాయింట్ల (దాన్నే ప్రిన్సిపుల్స్ ఆఫ్ వాల్యుయేషన్ అంటారు) ప్రకారంగా జవాబు పత్రాల మూల్యాంకనం జరగాలి. అంటే కచ్చితంగా సబ్జెక్టు బోధించినవారు మాత్రమే అభ్యర్థికి సరియైన న్యాయం చేయగలుగుతారు. కానీ ఇతరులు దిద్దినట్లయితే ఏమైనా జరగవచ్చు. బాగా రాసిన అభ్యర్థికి తక్కువ మార్కులు వేయవచ్చు,సరిగ్గారాయని అభ్యర్థికి ఎక్కువ మార్కులు వేయవచ్చు. ఏ అద్భుతమైన జరగవచ్చు. ఒక్కొక్కసారి ప్రశ్నకు కేటాయించిన మార్కుల కన్నా ఎక్కువ మార్కులు కూడా వేసిన సందర్భాలున్నాయి. ఎగ్జామినర్లు దిద్దినజవాబు పత్రాల్లో కొన్నింటినీ వారి పైన ఉండే చీఫ్ ఎగ్జామినర్లు దిద్దుతారు. ఇంటర్మీడియట్‌లో అయితే సబ్జెక్ట్ ఎక్స్పర్ట్‌కూడా ఉంటారు. జవాబు పత్రాలు అన్నింటినీలోను మార్కుల మొత్తాన్ని సరిచూచేవారు కూడా ఉంటారు. ఇంత మందిని దాటి కూడా తప్పులు జరుగుతున్నాయి. కొన్నేళ్లుగా తమకు వచ్చిన మార్కులపై సందేహాలు ఉన్న వారు తమ జవాబు పత్రాల జిరాక్స్ కాపీలు తెప్పించుకొని తమకు అన్యాయం జరిగిందని నిర్ధారించుకొని రివాల్యుయేషన్‌లో ఎక్కువ మార్కులు పొందిన వారు వందల్లో ఉంటున్నారు. రీవాల్యుయేషన్లో అంతరం ఎక్కువగా ఉన్నట్లయితే సదరు ఎగ్జామినర్‌కు కొంత శిక్ష ఉంటుంది. అందుకు భయ పడి

శ్రీ శ్రీ కుమార్

ఎగ్జామినర్లు ఇతోధికంగా ఇబ్బడిముబ్బడిగా యధేచ్ఛగా మార్కులు వేయడం కూడా చూస్తున్నాం. ఒకప్పుడు పదవ తరగతి తెలుగు మీడియం ఆంగ్ల ప్రశ్నపత్రంలో ఒక పేరాగ్రాఫ్ కింద ఆరువాక్యాలు ఇచ్చి అందులో సరియైన మూడింటిని గుర్తించమని ప్రశ్న ఉండేది. కొందరు అన్ని వాక్యాలు సరియైనవేనని టిక్ పెట్టినట్లయితే వాటికి కూడా మార్కులు వేయమని చెప్పిన ప్రబుద్ధులు ఉన్నారు. నేటి పరీక్షా విధానం ఏ విద్యార్థి కూడా ఫెయిల్ కాకూడదు అనే ఒక విశాల దృక్పథంతో తయారయింది. అందుకే ఈరోజుల్లో ఫెయిల్ కావడం చాలా కష్టమైనపని. మూల్యాంకన ప్రక్రియ చాలా జటిలమైనది. ఎగ్జామినర్లు ఎంతో శ్రద్ధతో



ఏకాగ్రతతో చేయవలసిన పని. ఏరకమైన ఆటంకాలు,ఇంకా బయట నుండి అలజడులు లేకుండా దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి. బయట వ్యక్తులు ప్రవేశించకూడదు. వారి ప్రమేయం ఉండకూడదు. అందుకు తగిన వాతావరణం కల్పించవలసిన బాధ్యత మూల్యాంకనం సజావుగా జరిపిం చవలసిన బాధ్యత క్యాంపు అధికారులదే. మొబైల్ కూడా వాడకూడదు అనే నియమం కేవలం కాగితాలకే పరిమితమైంది. ఇంత మందిని దాటి ఫలితాల్లో తప్పులు దొర్లుతున్నాయి అంటే అది మూల్యాంకన సిబ్బందిపైన సంబంధిత అధికారుల ఒత్తిడి మాత్రమే కారణం. గతంలో కొన్ని సబ్జెక్టుల జవాబు పత్రాలు అనుభవమున్నవారు ఎవరైనా దిద్దవచ్చు. సదర సబ్జెక్టు బోధనలో వారికి నైపుణ్యం, అవగాహ న లేకపోయినా పర్లేదు. ఇంటర్మీడియట్ స్థాయిలో కూడా అడపాదడపా ఆర్ట్స్ బోధించే అధ్యాపకులు సైన్స్ జవాబు పత్రాలు దిద్దడం మనం చదివాం.ఫలితాలు త్వరగా ప్రక టించినంత మాత్రాన అధికారులకు అవార్డులు రావు. ఏ మాత్రం లోపాలు లేకుండా మూల్యాంకనం జరగడం విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడడం చాలా ముఖ్యం. ఆశించిన ఫలితాలు కానీ సున్నిత మనస్కులైన అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు అనేకం. లోప భూయిష్టమైన మూల్యాంకనానికి అమూల్యమైన జీవితాలు కోల్పోయిన విద్యార్థులు ఎందరో? భవిష్యత్తుపై ఎన్నో ఆశ లు పెట్టుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆశాభంగం చెందిన సంఘటనలు ఎన్నో. నిన్న మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో అన్ని సబ్జెక్టుల్లో 90శాతం పైగా మార్కులు సాధించి ఆంగ్లంలో కేవలం ఐదుమార్కులు రావడం నిర్లక్ష్యమా లేక మానవ తప్పిదమా? అదే అమ్మా యికి మొదటి సంవత్సరం ఆంగ్లంలో 94మార్కులు సాధిం చడం గమనార్హం. ఇంటర్ లేదా డిగ్రీఅడ్మిషన్లు దాదాపు ఆగస్టు సెప్టెంబర్ వరకు జరుగుతూనే ఉంటాయి. పోటీ పరీక్షలకు ఈ ఫలితాలు ఏమి అడ్డంకులుకావు కానీ ప్రభు త్వాలకు అధికారులకు తొందర ఎక్కువ. ఆదరా బాదరాగా పేపర్లు దిద్దించి అతి తక్కువ కాలంలోనే ఫలితాలు ప్రకటించాలనే తొందరలో జరిగే పొరపాట్లు విద్యార్థులకు గ్రహపాటుగా మారడం శోచనీయం. చివరికి ట్యాబులేషన్ దశలోనూ ఘోరమైన తప్పులు జరగడం విద్యార్థుల వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకు గొడ్డలి పెట్టుగా మారుతుంది. పరీక్షల నిర్వహణ మూల్యాంకనం ఈ రెండుప్రక్రియలు సరిగా జరగకపోతే విద్యార్థుల భవిష్యత్తు తారుమారు కావచ్చు. అగమ్యగోచరం కావచ్చు.వారు కొన్నిసార్లు తీవ్రమైన చర్యలకు పాల్పడవచ్చు. వీటిలో నిర్లక్ష్యం, ఉదాసీనత పనికిరావు. వీటిని ఒక యజ్ఞంలాగా మాత్రమే నిర్వహించాలి. సున్నితమైన విద్యార్థుల మనసులపై ఏరకమైన దుష్ప్రభావంపడకూడదు. ఏమాత్రం ఆదమరిచి ఉన్నా అది తీవ్రపరిణామాలకు దారితీస్తుంది.పరీక్షలు వాయిదాపడవచ్చు, తిరిగి నిర్వహించవలసిన అగత్యం ఏర్పడవచ్చు. ఈ పరీక్షల తర్వాత పోటీ పరీక్షలకు తయారయ్యే విద్యార్థులపై అది దారుణమైన ప్రభావాన్ని చూపవచ్చు. గతవారం ఒక రాష్ట్రంలో నిర్వహించిన పరీక్షలన్నీ రద్దుచేసి మళ్లీ నిర్వహించుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సిగ్గుచేటు. ఎంబిబిఎస్ లాంటి ఉన్నతమైన వృత్తి విద్యా కోర్సుల్లో కూడా కాపీయింగ్ జరగడం దారుణం. వ్యాపం కుంభకోణం ఇంకా మన కళ్ల ముందు నుంచి చెదిరిపోలేదు. మార్కులే ప్రమాణంకాదు. ఫలితాలే గీటురాయి కాదు. పరీక్షలే జీవితానికి అంతిమ పరీక్షలుకావు. అసలు నాలుగవ తరగతి పూర్తి చేసిన విద్యార్థికి ఓఎంఆర్ జవాబు పత్రం ఇచ్చి అతని తెలివిని పరీక్షిస్తున్నామా లేదా అతని సాంకేతిక పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్నామా అనేది విజ్ఞులు ఆలోచించాలి. ఉపాధ్యాయులు లేదాపట్టభద్రులే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసిన ఓట్లు మునిగిపోతున్న రోజులువి. మనం ఎవరిని పరీక్షిస్తున్నాము ఎందుకు పరీక్షిస్తున్నాము ఏ విధంగా పరీక్షిస్తున్నాము అనే విషయాలు తెలియనంత కాలం పరీక్షలు, వాటి మూల్యాంకనం, ఫలితాలు అన్ని ఒక ప్రహసనంగానే నిలిచిపోతాయి. దారుణమైన మూల్యాంకనానికి విద్యార్థులు వారితల్లిదండ్రులు ఎంతో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. జవాబు ఎన్నిపేజీలు రాశాడో చూసి మార్కులు వేయడం, జవాబు పత్రం బరువును చూసి మార్కులువేయడం, ఇంగ్లీష్ మీడియం పేపర్లు తెలుగుమీడియం టీచర్లుదిద్దడం, తెలుగు మీడియం పేపర్లు ఇంగ్లీష్ మీడియం బోధించే టీచర్లు దిద్దడంలాంటి అసంబద్ధమైన విషయాలు మూల్యాంకనంలో చోటుచేసుకుని విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. విద్యార్థుల చేతిరాతచూసి కూడా మార్కులు వేస్తే అవి వారి తలరాతను మారుస్తున్నాయి. ఈప్రక్రియలు అన్నింటినీ సజావుగా లోపరహితంగా పూర్తి చేసి ఫలితాలు ప్రకటిస్తే విద్యార్థిలోకం నిజంగా హర్షిస్తుంది. •

# ఆరోగ్యానికి ఆలంబన మాతాశిశు సంక్షేమం

ఆడ జన్మకు సార్థకత అమ్మతనం. కళ్ల ముందు నడిచే దైవం అమ్మ.పునర్జన్మను పొందిన మరో బిడ్డకు ప్రాణం పోసే అమ్మతనం మహిళలకు దేవుడిచ్చిన అపూర్వ అవకాశం. మాతృత్వం ఓ అద్భుత దైవకార్యంతో సమానం. ప్రాణాపాయం ఉంటుందని తెలిసి కూడా అమ్మతనమనే పేరును తెచ్చుకోవడానికి తాను గర్భిణిగా నవమాసాలు బిడ్డను మోసి, ప్రసవ వేదనను సంతోషంగా భరించి, కేరు కేరను ఏడ్చే నవజాత శిశువు స్వరాన్ని వింటూ నొప్పులను మరిచి మురిసిపోతుంది అమ్మ అయిన అతివ. గర్భిణిగా, ప్రసవంలో, ప్రసవానంతరం కూడా తల్లికి సురక్షిత ఆరోగ్యాన్ని అందించడం మన కనీస బాధ్యత. ప్రేమ, త్యాగం, అవధులు లేని ధైర్యంఅనే విలువలను ఇంధనాలుగా మలిచి మహిళ మాతృత్వాన్ని అనుభవిస్తుంది. ఒక సర్వే ప్రకారం ప్రపంచదేశాల్లో భారతీయ మహిళలు లేదాతల్లులు ప్రమాదకర వాతావరణాల్లో జీవితాలను గడుపుతున్నారని, ప్రపంచ గర్భిణి మహిళల మరణాల్లో 15 శాతం వరకు భారతంలోనే జరుగుతున్నట్లు తెలడం విచారకరం. సాలీనా 44,000

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మంది మహిళలు ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో లేదా ప్రసవానంతరం సరైన వైద్యసేవలు అందని కారణంగా మరణిస్తున్నట్లు తెలుస్తున్నది. మన దేశగర్భిణులు,ప్రసవ సమయంలో లేదా ప్రసవంతర్వాత తల్లులు 12శాతం వరకు మరణిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్త తల్లుల మరణాలు 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరగడం గమనార్హం. 190 నుంచి 2015 వరకు 44శాతం తల్లుల మరణాలు తగ్గడం,2016 నుంచి 2030 వరకు ఒక లక్షతల్లుల్లో 70కన్న తక్కువ మరణాలునమోదు అయ్యేవిధంగా పలు కటుదిట్టమైన చర్యలుతీసుకోవడం జరుగుతున్నది. గ్రామీణ, పేదవర్గాలకు చెందిన మహిళలు అధికంగా ప్రమాదకర వాతావరణాల్లో బతుకులు ఈడ్చడంజరుగుతున్నది. గర్భిణులు, ప్రసవ సమయం, ప్రసవానంతరం తల్లి, బిడ్డసురక్షకు నాణ్యమైన వైద్యఆరోగ్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల కనీసబాధ్యత అని తెలుసుకోవాలి. ఈ విధులకు సుశిక్షితులైన వైద్య సిబ్బందిని నియమించడం ప్రభుత్వాల కనీస కర్తవ్యం. మాతాశిశు సంక్షేమమే రేపటి ఆరోగ్యవంతమైన పౌరసమాజ స్థాపనకు పునాదులుగా తీసుకోవాలి. అమ్మతనం అమృతభావం. శిశువుకు తెలిసిన తొలి దైవం కన్నతల్లి మాత్రమే.ఇంట్లో కొలువైన అమాయకబాధ్య తగల ప్రేమ మూర్తి అమ్మ మాత్రమే. మాతృత్వం కోసం పరితపించే మహిళ నుంచి ప్రసవానంతర తల్లి వరకు అన్ని దశల్లో మాతృశిశు ఆరోగ్యాన్ని బలపరచడం మన కనీస బాధ్యత. అమ్మతనంపట్ల అవగాహన, తల్లులు లేదా గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రసవ సమయ సవాళ్లను అధిగమించడం, సురక్షిత ప్రసవం, ప్రసవానంతర చర్యలు తీసుకోవడంలాంటి అంశాలే కొనసాగాలి. అమ్మను ప్రసవ సమయంలో కోల్పోయిన బిడ్డలంత దురదృష్టవంతులులేరు. అమ్మ మనసు వెన్నంట మృదువు. అమ్మ ప్రేమ కలుషితం కాని అనుభవం. మాతృత్వానికి తలవంచి, నేటి భార్యను రేపటి తల్లిగా భావించి తగు జాగ్రత్తలు తీసుకుందాం. మాతాశిశు సంక్షేమానికి గొడుగు పడదాం. •

# తగ్గే డిమాండ్‌పై అంశాలన్నీ ప్రభావితమే!

సాధారణంగా సమిష్టి డిమాండ్ (మొత్తం డిమాండ్) అంటే ఒక నిర్దిష్ట ధర వద్ద, ఒక నిర్దిష్టకాలంలో వస్తువులు, సేవలకు మార్పిడి చేయబడిన మొత్తం ద్రవ్యంగా వ్యక్తీకరించబడుతుంది. మొత్తం డిమాండ్‌ను సాధారణంగా వినియోగం,పెట్టుబడి, ప్రభుత్వ వ్యయం, నికర ఎగుమతులు వంటి నాలుగు వనరుల మొత్తంగావర్ణిస్తారు. ప్రపంచ సమిష్టి డిమాండ్ తగ్గడానికి దోహదపడే ప్రధాన అంశాలుగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయం వంటివి ఉన్నాయి. ప్రపంచ ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, జీవన వ్యయసంక్షోభం, ఇంధన ధరలు, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ పరపతి కఠినత్వం, కోవిడ్ మహమ్మారి పరిణామాలు, ముడి పదార్థాల కొరత, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, వాణిజ్య అనిశ్చితి మొదలైనవి మొత్తం డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. ఇవేకాక వినియోగదారుల విశ్వాసం తగ్గడం, రుణస్థాయిలు పెరగడం, నిత్యావసర వస్తువులపై ఖర్చుతగ్గడం, ఉద్యోగ అభద్రత, వ్యాపార జాగ్రత్తలు వాతావరణ మార్పు వంటి పర్యావరణ అంశాలు సమిష్టి డిమాండ్ తగ్గడానికి కారణమవుతున్నాయి. సమిష్టి డిమాండ్ తగ్గడం వల్ల వాస్తవ స్థూలదేశీయోత్పత్తి, ఆర్థిక ఉత్పత్తి తగ్గే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం 2025, 2026 సంవత్సరాల్లో ప్రపంచవృద్ధి 3.3 శాతంగా అంచనా వేయబడింది. ఇది చారిత్రక సగటు 3.7 శాతం కంటే తక్కువ. అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో మందగమనం ప్రపంచ డిమాండ్ బలహీనపడటానికి దోహదం చేస్తుంది. అమెరికా, యూరోపియన్ దేశాల నుండి చైనా, భారతదేశం బ్రెజిల్ వరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దేశాలు ద్రవ్యోల్బణం, వడ్డీరేటు పెంపుదల, ప్రపంచ సరఫరా గొలుసు అంతరాయాలు,భౌగోళిక రాజకీయ అనిశ్చితుల మిశ్రమం కారణంగా తగ్గుతున్న సమిష్టి డిమాండ్ సమస్యను ఎదుర్కొంటున్నాయి. భారతదేశంలో తగ్గుతున్న మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే అంశాలు అనేక ఇతర ఆర్థికవ్యవస్థల మాదిరిగానే భారతదేశం కూడాతగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా గణనీయంగా ప్రభావితమవుతుంది. భారతదేశంలో మొత్తం డిమాండ్లో తగ్గుదల ప్రధానంగా తగ్గిన వినియోగం, తగ్గిన పెట్టుబడి, తగ్గుతున్న ప్రభుత్వ వ్యయం, బలహీనమైన నికర ఎగుమతుల నుండి వస్తుంది. ఏ దేశమైనా దేశీయ

డాక్టర్. పి.ఎస్. చారి

వినియోగంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది, ఇది దాని స్థూల దేశీయోత్పత్తిలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంటుంది.అందువల్ల, డిమాండ్‌లో ఏదైనా మందగమనం ఆర్థిక వ్యవస్థలోని అన్నిరంగాలలో భిన్నపరిణామాలను కలిగిస్తుంది. ఆర్థికమాంద్యం, పేదరికం, అసమానత, రాజకీయ అస్థిరత, ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంపైప్రభావం, నిరర్థక ఆస్తులు వంటి విస్తృత ఆర్థికపరిణామాల కారణంగా భారత దేశం తగ్గుతున్న మొత్తం డిమాండ్ ద్వారా తీవ్రంగా ప్రభావితమవుతుంది. ఈప్రభావాలు ఉపాధి నుండి వ్యాపార



పెట్టుబడి, ఎగుమతులు, ఆర్థిక ఆరోగ్యంవరకు వివిధ రంగాలలో అలలురేపుతాయి. భారతదేశంలో మొత్తం డిమాండ్‌ను ప్రభావితం చేసే కీలక అంశాలు చూసినప్పుడు ద్రవ్యోల్బణ ఒత్తిడి ఫిబ్రవరి 2025లో 3.6శాతం ఇది కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది, వినియోగాన్ని ప్రభావితంచేస్తుంది.రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లకు ప్రతిస్పందనగా వడ్డీ రేట్లను పెంచింది, ఇది ప్రైవేట్ పెట్టుబడి, వినియోగాన్ని తగ్గించవచ్చు. ప్రధాన ఆర్థికవ్యవస్థలలో అమెరికా, చైనా మందగమనం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు,కొవిడ్ మహమ్మారి వంటి ప్రపంచ అంశాలు భారతదేశ ఎగుమతులు, పెట్టుబడి రాకపోకలు ద్రవ్యోల్బణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి.ప్రభుత్వ సంస్కరణలు వస్తువులుసేవల పన్ను మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత వంటి నిర్మాణాత్మక సంస్కరణలు దేశీయ తయారీ, పెట్టుబడి ఎగుమతులను పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, వాటి పూర్తి ప్రభావాలు కార్యరూపం దాల్చడానికి సమయం పట్టవచ్చు. డిసెంబర్ 2024లో, భారతదేశంలో ప్రైవేట్ వినియోగం స్థూలదేశీయోత్పత్తిలో 64.8శాతం వాటాను కలిగి ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గ్రామీణ భారత దేశం గణనీయమైన కోలుకుంది.అయినప్పటికీ పట్టణ ప్రాంతాలు ఇప్పటికీ మొత్తం వినియోగంలో ఎక్కువ వాటాను కలిగిఉన్నాయి. అయితే, వ్యవసాయ ఇబ్బందులు, ఆదాయ అసమానత ఇతర నిర్మాణాత్మక సవాళ్ల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి కొద్దిగా నెమ్మదిగా ఉంది. భారతదేశ రిటైల్ రంగం దేశస్థూల దేశీయోత్పత్తికి దాదాపు 10శాతం దోహదపడుతుంది. వచ్చే దశాబ్దంలో దాదాపు 9 10శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధిరేటు వద్ద వృద్ధి చెందుతుందని అంచనావేయబడింది. 2032 నాటికి దాదాపు 2 ట్రిలియన్ల విలువను చేరుకుంటుంది. భారత దేశ వినియోగదారుల విశ్వాసం హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అధిక ఇంధన ధరలు ఉపాధి ఆందోళనల కారణంగా 2024లో వినియోగదారుల ఆశావాదం తగ్గినట్లు నీల్సన్ ఐక్యూ వినియోగదారుల విశ్వాస సూచిక చూపించింది. 2024లో, ఏప్రిల్ డిసెంబర్ కాలంలో భారత దేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 27శాతం పెరిగాయి. అయితే, అధిక నిష్క్రమణల కారణంగా నికర తగ్గింది. 2024-25 ఆర్థికసంవత్సరంలో, భారతదేశ ప్రభుత్వ వ్యయం 48.21 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. ఇది స్థూలదేశీయోత్పత్తిలో 19.4శాతం ఈభాగాలలో ఏదైనా తగ్గుదల సమిష్టి డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఒక దేశం కేంద్రబ్యాంకు నియంత్రణలో ఉన్న ద్రవ్యవిధానం, రుణవ్యయాలు, పెట్టుబడి, వినియోగదారుల ఖర్చులను ప్రభావితం చేయడం ద్వారా మొత్తం డిమాండ్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఫెడరల్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ఆర్థికవ్యవస్థను ఉత్తేజ పరిచేందుకు వారి బెంచ్ మార్క్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రతికూల వడ్డీరేట్లతో ప్రయోగాలు చేశాయి.ఆర్థికవ్యవస్థలో డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రభావితం చేయడానికి ప్రభుత్వాలు ఆర్థికవిధానాన్ని ఉపయోగించవచ్చు. చైనా బెల్ట్ అండ్రోడ్ ఇనిషియేటివ్, 2021 అమెరికా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్లు వంటిపెద్దస్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మొత్తం డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో ఆర్థిక ఉద్దీపన ప్రకటించాయి. ఈ ప్రభావాల తీవ్రత,సమిష్టి డిమాండ్ తగ్గుదల పరిమాణం విధాన రూపకర్తలు, ఇతర ఆర్థిక ఏజెంట్ల ప్రతిస్పందనలపై ఆధారపడి ఉంటుంది. •

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలకు వంటల పోటీలు

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని యర్రగొండపాలెం సెక్టారు పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలకు వంటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో మీ.పద్మవతి, ఎంపీడీవో, ఎంఇఒ హాజరయ్యారు. పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను తయారు చేసుకోవడం ఎలా తయారు చేసుకోవాలి అనే విధానంపై కార్యకర్తలు ఆశ వర్కర్లకు అవగాహన కల్పించడం జరిగినది. వంట.అలాగే ఎంపీడీవో మాట్లాడుతూ రాగులు సజ్జలు కొర్రలు జొన్నలు, కొర్రలు అరికలు చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. అలాగే పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని జంతు సంబంధమైన ఆహారాలను తగ్గించి తగ్గించి వృక్ష సంబంధమైన ఆహారాలను విరివిగా తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు తెలియచేశారు. పోటీలలో పాల్గొన్న వారికి అందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్జిఓ సెక్టార్ సంస్థ సభ్యులైన మరియాబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలకు ఘన ఏర్పాట్లు

- కనిగిరిలో నిర్వహణకు ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి, ఏప్రిల్15, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 16న కనిగిరిలో ఎంటీఆర్ కళ్యాణ మండపంలో జరుగను న్నాయి. ఈ సందర్భంగా కందుకూరు రోడ్డులో గల ఎంటీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆర్యవైశ్య నాయకులతో కలిసి పరిశీలించారు. జిల్లా నలుమూలల నుండి రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, అధికారులు సలహా 3 వేలకు పైగా ఆర్యవైశ్యులు ఈ వేడుకకు హాజరుకానున్నందున, పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్యవైశ్యులు కొలపర్తి మారుతికుమార్, కోట సురేష్‌బాబు, వివి మనోహర్‌రావు, రాచపూటి వెంకటేశ్వర్లు, ఐవీ నారాయణ, వెలుగూరి చంద్రశేఖర్, కొప్పరపు సత్యాలు, అద్దంకి పెద్ద రంగబాబు, సద్గురు చలువాది బాబు, ఆంధ్ర కాఫీ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముని్సపల్ కార్మికులకు న్యాయం చేయాల్సిందే

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**




సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో టి.విజయమ్మ అధ్యక్షతన నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన పది నెలలు గడుస్తున్నా కారుణ్య నియామకాలు లేకపోగా, అరవై సంవత్సరాల వయస్సు దాటిందని విధుల నుంచి తొలగించడం దారుణమని, పాలకుల తీరు మారకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.

## వలస కార్మికుల ఆరోగ్యస్థితి పరిశీలన

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



కొత్తపట్నం పిహెచ్‌సి పరిధిలోని ఆలూరు గ్రామం ఆర్ఆర్ కాలనీలో వలస కార్మికుల ఆరోగ్య స్థితిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. బిపి, షుగర్, హెచ్‌బి పరీక్షలు అనంతరం మందులు ఇచ్చి ఆరోగ్య పరిరక్షణ చేయాలని సబ్‌సెంటర్ స్టాఫ్, ఆషా వర్కర్స్‌ను, ఆధార్‌కార్డులు ఇపి ్పంచాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎఫ్‌డిపి కార్యక్రమం ఒక రోజు ఆర్ఆర్ కాలనీలో నిర్వహించాలని, అత్యవసర కేసులలో పేషెంట్‌ను 108 వాహనం ద్వారా తరలించి వైద్య సేవలు అందిచాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైన తమ్మినేని చాతుర్య

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ గురుకులాలు, సాంఘిక సంక్షేమ గురుకులాలు, ఎపి మోడల్, ప్లస్ 2 జూనియర్ కళాశాలలు, కెజిబివిలలో రాష్ట్ర స్థాయిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అవార్డులను అందజేస్తోంది. ఈ ఏడాదికి గాను జనరల్, ఒకేషనల్ గ్రూప్‌ల నుంచి ఎంపికైన 52 మందిలో కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని తమ్మినేని చాతుర్య(980/1000) వుండటం విశేషం.

## పేస్‌లో స్టార్ట్ అప్ ఫైనాన్స్‌పై అవగాహన సదస్సు

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రైసింగ్ క్యాపిటల్, స్టార్టప్ ఫైనాన్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపన్యాసకునిగా డాక్టర్ అరుణ్ కుమార్ వ్యవహరించారు ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు ఎక్కువగా ఐటీరంగం వైపు ఆకర్షితులవుతున్నారని, పారిశ్రామికవేత్తలు లాగా మారాల్సిన అవసరం ఉందని తద్వారా సమాజంలో ఉపాధి కల్పనకు ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా సంపదను ఎలా సృష్టించాలో, స్టార్టప్ సంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పనకు ఏ విధంగా సహాయ పడాలో వివరించారు .ఈ సందర్భంగా ఏర్పాఉపాధి కల్పనకు ఇవి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు అదేవిధంగా సంపదను ఎలా సృష్టించాలో స్టార్టప్ సంస్థలను స్థాపించి ఉద్యోగ కల్పనకు ఏ విధంగా సహాయ పడాలో వివరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి వి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ రూప అకేష్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వీరాంజనేయులు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గిరిబాబు, కోఆర్డినేటర్ పీవీ సుబ్బారెడ్డి వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొణిజేడులో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**టంగుటూరు, ప్రభాతవార్త**



కొణిజేడు గ్రామంలో అంబేద్కర్ నగర్‌లో 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ విఆర్ఓ పోకూరి నరేంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. ముందుగా అంబేద్కర్‌కు నివాళుల ర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అంబేద్కర్ యొక్క ఆశయాలను, స్ఫూర్తిని పొంది వారి మార్గాన్ని అనుసరించి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి సమాజ హితము కోసం అందరూ పాటుపడాల్సిందిగా ఆయన సూచించారు. అంబేద్కర్ యూత్ ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, యువత, విద్యార్థులు, పెద్దలు, ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

## మలేషియా యూనివర్శిటీ డాక్టోరియల్ ఫెలోషిప్

**ఒంగోలు టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



క్విస్ విద్యా సంస్థల అధినేత నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తికి మలేషియాలోని యుసిఎస్ఐ విశ్వ విద్యాలయం పోస్ట్ డాక్టోరియల్ ఫెలో షిప్ ప్రదానం చేసింది. అంతర్జాతీయ పరిశోధన, నిర్వహణలో కంప్యూటర్ సైన్స్, డిజిటల్ ఇన్నోవేషన్ సహకారం ఒక మైలురాయి అని కళ్యాణ్ చక్రవర్తి చేసిన పరిశోధనకు గుర్తింపుగా యూని వర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దాతుక్ పిడిఎఫ్ సర్టిఫికేట్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాయూన్, డాక్టర్ జాఫర్ పాల్గొన్నారు.

# నకిలీ పా'పాలు'

- కొరవడుతున్న నాణ్యత
- తాగితే ఆరోగ్యానికి ముప్పే

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో నకిలీపాలు తయారు చేస్తున్నారు. కొంత మంది విషపూరిత డిటర్జెంట్, యూరియా వంటివి కలుపుతున్నారు. పాల కల్తీపై జిల్లాలో ఫిర్యాదులు వస్తున్నా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు నామమాత్రమే. దిగుబడి తగ్గి డిమాండ్ పెరగడంతో కల్తీ, కృత్రిమ పాల తయారీపై అక్రమార్కులు మొగ్గు చూపుతున్నారు. ప్రతి ఇంటి అవసరమైన పాల కోసం ప్రజలు లీటరుకు రూ.70నుంచి రూ.90 వరకు వెచ్చించడానికి వెనుకాడటం లేదు. 10 లీటర్లు 20 లీటర్లుగా మార్చి ప్రజారోగ్యంతో చెలగాటమాడు తున్నారు. కొవ్వు లేని పాలల్లో లాక్టోస్, ప్రొటీన్, మినరల్ అనే పదార్థాలు ఉంటాయి. వీటిని పెంచేందుకు కల్తీ చేస్తారు. చిక్క దనంతో పాటు రంగు, ఎక్కువ కాలం నిల్వ కోసం వివిద రసాయనా లను వాడుతున్నారు. రోజులో పది లీటర్లు కల్తీ పాలు అమ్మినా రూ.800లు వరకు సంపాదించవచ్చనే ఉద్దేశంతో కొందరు అక్రమా ర్కులు పాల్పడుతున్నారు. పాలను రైతులు నేరుగా ఇళ్లకు తిరు గుతూ వినియోగించడంతో ప్యాకేజీ వ్యాపారులు విక్రయిస్తుంటారు. వీటిపై తనిఖీలు లేకపోవడంతో ఏవి నాణ్యమైనవి తెలుసుకోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఆహార తనిఖీ అధికారులు నగర పాలక సంస్థలోని ప్రజారోగ్య శాఖ, పశుసంవర్ధకశాఖ అధికారులు చేపట్టాల్సిన తనిఖీలు మచ్చుకైన కనిపించడం లేదు.



**కనిపెడితేనే మేలు..పిండి పదార్థాలు కల్తీ:**

పాలల్లో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపినప్పుడు నీలి రంగుగా మారితే పిండి పదార్థాల కల్తీ జరిగినట్లు. యూరియా కలిపితే టీ స్పూన్ పాలకు అర చెంచా సోయాబిన్ పిండిని కలిపి మిశ్రమాన్ని బాగా కలియబెట్టి ఐదు నిమిషాల తరువాత ఆ పాలల్లో ఎర్ర రిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగంగా మారుతుంది. లిట్మస్ పేపర్లు అన్ని మందుల దుకాణాల్లో లభిస్తాయి. డిటర్జంట్ 5 మి.లీల పాలు , 5 మి.లీల నీళ్లు కలిపి భాగా కలియబెట్టినప్పుడు నురుగు ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ జరిగినట్లు గుర్తిస్తారు. కృత్రిమ పాలు చేదు కలిగి వ్రేళ్ళ మధ్యలో తీసుకుని రుద్దినప్పుడు సబ్బు వంటి భావన కలుగుతుంది. వేడిచేసినప్పుడు పసుపురంగుగా మారుతాయి. కృత్రిమ పాల తయారీకి నీళ్లు, రంగులు, చౌక నూనెలు, క్షారద్రావణాలు, యూరియా డిటర్జెంట్‌లు వాడతారు. పాల కల్తీని అరికట్టేందుకు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కల్తీని నిరోధించాలని లేని పక్షంలో పిల్లల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు.

## అవకాశాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలి





- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**ఒంగోలు, ప్రభాతవార్త**

అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతూ పబ్లిక్ పరీక్షలలో ప్రతిభ చూపిన బాలికలకు మలబార్ ఛారిటబుల్ ట్రస్టు తరుపున మంగళవారం స్థానిక ఈకేవీకే కాలేజీలో జరిగిన స్కాలర్ షిప్‌ల పంపిణీ కార్యక్రమం లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ మౌలిక వసతులు కల్పిస్తూ ప్రతిభ కలిగిన బోధనా సిబ్బంది ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు చెప్పారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకున్నట్లు తెలిపారు. వాటి ఫలితంగానే ఇంటర్మీడి యట్‌లో మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలతో పాటు మలబార్ చారిటబుల్ ట్రస్టు వంటి సంస్థలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం విద్యాపరమైన విషయాలే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్ పెంచుకోవడంతో పాటు ఆసక్తి ఉన్న రంగాల్లోనూ నైపుణ్యం పెంచుకోవ డంపై విద్యార్థులు దృష్టి సారించాలని ఆమె అన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని అందుకునేలా అడుగులు వేయాలని చెప్పారు. కేవలం ఇంటర్‌తోనే చదువు ఆపవద్దని, ప్రతి ఆడ బిడ్డ కనీసం డిగ్రీ పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వశక్తితో నిలిచేలా సాధికారిత సాధించాలని చెప్పారు. తాను స్కూల్ వయస్సులోనే కలెక్టర్ కావాలని నిర్ణయించుకున్నానని, అప్పటి నుంచి ఆ దిశగా అడుగులు వేశానని వారిలో స్ఫూర్తిని నింపారు.ఈ సందర్భం గా మద్దిపాడు, సింగరాయకొండ, టంగుటూరు, కొండపి, ఉప్పుగుం డూరు, చీమకుర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజీలలోని 68 మంది బాలికలకు సీఎస్ఆర్ నిధులతో రూ.5.66 లక్షల విలువైన చెక్కులను కలెక్టర్ వారికి అందించారు. మలబార్ గోల్డ్ ఒంగోలు స్టోర్ హెడ్ శామ్యూల్ మాట్లాడుతూ ఛారిటి కింద 5 శాతం సీఎస్ఆర్ నిధులను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతిభ గల బాలి కలకు ప్రోత్సాహక స్కారల్ షిప్‌లు ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తం గా 1928 మంది బాలికలకు రూ.1.67 కోట్లను ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపవరింగ్ ఎడ్యుకేషన్ ఎంపవరింగ్ మదర్ హుడ్ ఇతి వృత్తంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రోత్సాహక స్కాలర్ షిప్పులు అందుకున్న బాలికలు మాట్లాడుతూ తమకు ఆర్థిక సహాయం చేసిన మలబార్ చారిటబుల్ ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ విద్యా అవ సరాలకు వీటిని ఉపయోగించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఓ సైమన్ విక్టర్, ప్రిన్సిపాల్ రామిరెడ్డి, మలబార్ గోల్డ్ మేనేజర్ గోపి, మార్కెటింగ్ ఇన్‌ఛార్జి జమీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ కింద ఉక్కపోత.. వైసీపీ మాజీ మంత్రి
# టీడీపీకి సపోర్ట్..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాజకీయం అంటేనే రకరకాలైన ఎత్తులు వ్యూహాలు ఉంటాయి. అవి ప్రత్యర్థులకు అప్లై చేస్తే క్రమంలో సొంత పార్టీలో వారు కూడా తమకు అవసరమైన సందర్భాల్లో ప్రయోగిస్తుంటారు. తమ వారి మీదనే వారు ఈ రకంగా ప్లాన్ చేస్తుంటారు. వైసీపీలో అలా ఒక మాజీ మంత్రి, వైసీపీ అధినాయకత్వానికి అత్యంత విధేయత ఉన్న నేత అయిన ఆదిమూలపు సురేష్ పార్టీకి వెన్నుపోటు పొడిచారన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం ఎంపీపీని గద్దె దించేందుకు ప్రయత్నిస్తున్న టీడీపీకి ఆ పార్టీ పెట్టిన అవిశ్వాసానికి ఆ మాజీ మంత్రి తన వర్గం వారిని ఆ వైపు పంపించి సపోర్టు చేయించారన్న ప్రచారం జోరుగా సాగుతున్నట్లు సమాచారం. అయితే మొత్తం 16 మంది మెంబర్స్‌కు గాను సరిసగంగా అక్కడ బలబలాలు ఉన్నాయి. ఈ ఫిరాయింపులతో మారడంతో చివరి నిమషంలో టీడీపీలోకి వెళ్లిన వైసీపీ మెంబరు వైసీపీకి అనుకూలంగా ఓటు వేయడంతో త్రిపురాంతకం ఎంపీపీ వైసీపీ పరం అయిందని అంటున్నారు. ఆదిమూలపు సురేష్ ఇదంతా చేయించారన్న ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఆయన ఎందుకు చేశారు, ఎందుకు చేస్తారు అన్న చర్చ కూడా వైసీపీ వర్గాల్లో సాగుతుంది. వైసీపీలో క్రియాశీలకంగా ఉంటూ వచ్చారు. జగన్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైనా ఆదిమూలపు సురేష్ 2019 నుంచి 2024 మధ్యలో ఆయనకు కీలకమైన శాఖలు ఇచ్చారు. తొలుత విద్యాశాఖ, తరువాత మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఇచ్చారు. జగన్ మంత్రి వర్గంలో ఐదేళ్ల పాటు మంత్రిగా కొనసాగారు. అయితే ఆయనకు 2024 ఎన్నికల్లో యర్రగొండపాలెం ఎమ్మెల్యే టిక్కెట్‌ను అధినాయకత్వం ఇవ్వకుండా కొండపి నియోజక వర్గం ఇవ్వడం జరిగింది. అక్కడ ఆయన పరాజయం పాలయ్యారు. యర్రగొండపాలెంలో టిక్కెట్ దక్కించుకున్న తాటిపర్తి చంద్రశేఖర్ గెలుపొందారు. దాంతో చంద్రశేఖర్, ఆదిమూలపు సురేష్ మధ్య కోల్డ్ వార్ జరుగుతున్నట్లు సమాచారం. చంద్రశేఖర్‌ను పార్టీ హైమాండ్ వద్ద తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఆయన సొంత నియోజకవర్గంలో ఎంపీపీ అవిశ్వాసం వేళ వైసీపీ ఓటమికి మాజీ మంత్రి పూనుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకే ఆయన వర్గాన్ని టీడీపీలోకి పంపించినట్లు విశ్వస నీయ సమాచారం. ఈ మొత్తం వ్యవహారం అధినాయ కత్వానికి చేరడంతో ఈ విషమం పెద్ద సీరియస్ అయి నట్లు సమాచారం. అయితే పార్టీలో ఉంటూ అధినేతను నమ్మిన వారే ఇలా చేస్తే ఎలా అన్న చర్చ ఫ్యాన్ పార్టీలో జరిగినట్లు తెలుస్తోంది. సురేష్ వర్గీయులు మాత్రం రాజకీయంగా తనకు స్థానిక ఎమ్మెల్యే దెబ్బతీస్తున్నాడని పలువురు వద్ద అంటున్నట్లు తెలిసింది. ఏదీ ఏమైనా యర్రగొండపాలెంలో వైసీపీలో వర్గ పోరు మొదలైంది. మాజీ మంత్రి వర్సెస్ తాజాగా ఎమ్మెల్యేల మధ్య కోల్డ్ వార్ మొదలైంది. హైకమాండ్ జోక్యం చేసుకుని ఎవరి హద్దుల్లో వారు ఉండాలని లేని పక్షంలో పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ముందుగానే హెచ్చరిం చడం మంచిదని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## అక్రమంగా క్రాకర్స్ విక్రయిస్తే కఠిన చర్యలు

- దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- డీఎస్పీ సాయి యశ్వంత్ ఈశ్వర్

**పామూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**




రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనిగిరి డివిజన్ పరిధిలోని కొండపి, పామూరు, కనిగిరి సర్కిల్స్ పరిధిలో మంగళవా రం లైసెన్స్ క్రాకర్స్ దుకాణాలతో పాటు అనుమానం ఉన్న బడి కొట్లలో సైతం క్రాకర్స్ విక్రయిస్తున్నట్లు అనుమానం ఉన్న ప్రతి షాపు ను తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేసినట్లు డీఎస్పీ సాయి యశ్వంత్ ఈశ్వర్ తెలిపారు. మంగళవారం నాడు జరిగిన క్రైమ్ మీటింగ్ అనంతరం విలేకర్లతో డీఎస్పీ మాట్లాడుతూ పరిమితికి మించి అమ్మినా అట్టి వారిపై తీసుకోబోవు చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఎంతటి వారైనా కేసు పెట్టి లైసెన్సు రద్దు చేయిస్తామన్నారు. పగటి దొంగతనాలు పామూరుతో పాటు, నెల్లూరు, పొదిలి, కోవ్వూరు, బుచ్చి తదితర ప్రాంతాల్లో అత్యధికంగా జరిగినట్లు దొంగతనాలకు పాల్పడే వారు షిఫ్ట్ డిజైర్ కారులో నలుగురు ఐదుగురు ముఠాగా ఏర్పడి దోచుకెళ్తున్నట్లు తెలిపారు. చోరీ చేసే వారు తెలివిగా నంబరు ప్లేట్లను తరచు మారుస్తున్నట్లు తెలిపారు. అందే కాకుండా అద్దాలకు బ్లాక్ ఫిల్మ్‌ను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలకు చిక్కకుండా పక్క దారి పట్టిస్తున్నట్లు డీఎస్పీకి తెలిపారు. అదే విధంగా ఫోక్సో కేసులు డివిజన్ పరిధిలో రెండు నమోదు అయినట్లు పాఠ్యాంశాలు బోధించా లని ఉపాధ్యాయులు చిన్నారులను లైంగిక వేధించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సైతం పిల్లల మానసిక ఎదుగుదల గురించి, వారిలో వచ్చే మార్పుల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని చెప్పారు. మైనర్స్ డ్రైవింగ్‌పై రూ.25లు జరిమాన వేయడమే కాకుండా తల్లిదం డ్రులపై కేసు నమోదు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుమాని తులు సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాల న్నారు. కార్యక్రమంలో సీఐ భీమా నాయక్, పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల ఎస్సైలు కిషోర్‌బాబు, సుమన్, కృష్ణపావని పాల్గొన్నారు.



## శిద్దా హనుమంతరావు, పుష్పలత దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన శిద్దా రాఘవరావు..





ఒంగోలు సంతపేట షిర్డీ సాయిబాబా దేవస్థానంలో జరిగిన శిద్దా హనుమంతరావు, పుష్పలత షష్ఠిపూర్తి వేడుకలకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీపద్మావతి, శిద్దా సుధీర్‌కుమార్, శిద్దా శృతి, మన్యం సునీత. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ దంపతులు, బియన్ విజ యకుమార్, జనసేన నాయకులు కంది రవిశంకర్ తదితరులు పాల్గొని హనుమంతరావు, పుష్పలత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సముద్రములో చాపల వేట నిషేధం

**కొత్తపట్నం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**




కొత్తపట్నం మండలంలో మత్స్య సంపద వృద్ధి కొరకు ఈనెల 15 నుండి జూన్ 14 వరకు వేట నిషేధించడం జరిగింది. మత్స్యకారులు ఈవేట లేని సమయంలో మత్స్యకారులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొం టామని అన్నారు, జీవనం సాగించేందుకు ప్రభుత్వం ప్రతి కుటుంబానికి మత్స్యకర భరోసా అందిస్తుందని దానిని సకాలంలో ఇయ్యాలని మత్స్యకారులు కోరుకుంటున్నారు. వేట లేని కారణంగా సముద్ర తీరంలోని పడవలను ఒడ్డుకు చేర్చుకొని వలలు సురక్షిత ప్రాంతానికి చేర్చు కున్నారు.

## డివైడర్‌ను ఢీకొని మోటార్ సైకిలిస్టు మృతి

**సింగరాయకొండ, ఏప్రిల్ 15,ప్రభాతవార్త**



ప్రమాదవశాత్తు మోటర్ సైకిల్ వెళ్తూ డివైడర్‌ను ఢీకొని ఓ యువకుడు (35) మృతి చెందిన సంఘటన మూలగుంటపాడు సమీపంలోని ఎమర్జెన్సీ ల్యాండింగ్ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యద్దనపూడి మండలం పెద్ద జాగర్లమూడి గ్రామానికి చెందిన మహబూబ్ సుభాని 35 సంవత్సరాలు యువకుడు గూడూరులోని ఓ హోటల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తూ ఉంటాడు. అతని తల్లిని చూసేందుకు ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తున్న మహబూబ్ సుభాని మంగళవారం తెల్లవారుజామున మూలగుంటపాడు పోలేరమ్మ గుడి సమీపంలో నెల్లూరు వైపు వెళ్ళు ఎమర్జెన్సీ ల్యాండింగ్ జాతీయ రహదారి పై మోటర్ సైకిల్ పై వెళ్తున్న సుభాని ప్రమాదవశాత్తు డివైడర్ ను బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో సుభాని తలకు గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో 108 సహాయంతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సుభాని మృతి చెందినట్లు ఏఎస్ఐ మహబూబ్ బాషా తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.

## నేడు కుట్టుమిషన్ శిక్షణా తరగతులు

**అద్దంకి ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణంలోని చినగానుగపాలెం సచివాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు కుట్టుమిషన్ తరగతులు ప్రారంభమౌతాయని అద్దంకి మున్సిపల్ కమీషనర్ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా సంజీవనగర్ సచివాలయంలో కూడ ఉదయం 10 గంటలకు బెసిక్ టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తారని మండలంలోని 26 గ్రామ పంచాయతీలలో 249 మంది శిక్షణ కొరకు పేర్లు నమోదు చేసుకున్నారని ఎంపిడిఒ తెలిపారు. 90 రోజులపాటు ఈ శిక్షణ నిర్వహించనున్నట్లు, ఉదయం 72 మందికి మధ్యాహ్నం 72 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు పెర్కొన్నారు. ఈ శిక్షణలో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయబడుతుందని, కనీసం 80 శాతం హాజరు వున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్ ప్రభుత్వంవారిచే అందజేయబడునని పేర్కొన్నారు.

## వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**అద్దంకి ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**



కొత్తపేటకుచెందిన గుంజి వెంకాయమ్మ జ్ఞాపార్థం అమె కుమారుడు రోటేరియన్ గుంజి హనుమంతరావు సింగరకొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు ను రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు, చప్పిడి వీరయ్య, రామకోటేశ్వరరావు, లేవి ప్రసాద్, మురళీ కృష్ణ, హరిప్రసాద్, శివకుమారి, అంజమ్మ, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన

**అద్దంకి ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**



తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సింగరకొండపాలెం ఎంపిపిస్కూల్ ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాలలో అడ్మిషన్ కొరకు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను అవగాహన కలిగించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం,మంచి పోషకాలతో కూడినభోజనం,ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని,తల్లిదండ్రులకువివరించారు. అయితే 1వ తరగతిలో 10 మందిని అడ్మిట్ చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్. హనుమంతరావు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయితా శ్రీనివాసరావు,పూర్ణచంద్రరరావు, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు చికిత్స కోసం 70 వేలు ఆర్థిక సహాయం

**అద్దంకి ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**



అద్దంకిలో ఎస్ఎస్‌సి -1989-90 బ్యాచ్‌కి చెందిన టీం సభ్యులు కిడ్నీ, లివర్, యూరినల్ సమస్యతో బాధపడుతున్న చిన ఉల్లగల్లు గ్రామానికి చెందిన 10 సంవత్సరాలు బాలుడు తప్పెట యాయిత్యకు 70,500 వేల ఐదువందల రూపాయలు నగదును వారి తల్లిదండ్రులు సమక్షంలో అందజేశారు. ఈ బాలుడికి వైద్యసేవలు నిమిత్తం ఎస్ఎస్‌సి మిత్ర బృందం ఈ సహాయాన్ని అందించారు. స్థానిక గీతామందిరంలో జరిగిన కార్యక్రమంలో ఈ సహాయాన్ని వీరు అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రమేష్‌బాబు, శ్రీనివాసరావు, బత్తుల పురుషోత్తం, డి.వెంకటరావు, కొత్త శ్రీమాన్నారాయణ, కుందా బాలాజీ, గార్లపాటి మురళీ కృష్ణ, గంటాసాల శ్రీనివాసరావు, చెన్నుపల్లి నాగేశ్వరరావు, జవ్వాజి సత్యనారాయణ, బెల్లం రాజేష్ తదితరులు వున్నారు.

### ఎపి బ్రహ్మణ సేవా సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీగా టంగుటూరి

**అద్దంకి ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**



ఏలూరు పట్టణంలోని అంబికా ఫంక్షన్ హాలులో మంగళవారం ఎపి బ్రహ్మణ సేవా సంఘ సమఖ్య రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా అద్దంకిలోని ప్రకాశం ఎయిడెడ్ పాఠశాల కరస్పాడెంట్ టంగుటూరి ప్రకాశం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

**అద్దంకి ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**



అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా స్థానిక బస్‌స్టాండ్‌లో మొదటి రోజున అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్యారేజిలో అర్‌టిసి సిబ్బందికి,బస్‌స్టాండ్ అవరణలో ప్రజలకు అగ్నిమాపక అసరతలపై అవగాహన కలిగిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో అగ్ని మాపక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ద్వారా అధిక లాభాలు

**జె.పంగులూరు ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు అధిక లాభాలను పొందవచ్చుని,అదే విధంగా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకో వచ్చునని,మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల సమైఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక తయారు చేసే విధివిధాలపై అటు వ్యవసాయశాఖ, ఇటు వెలుగు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ విభాగ అడిషనల్ డిపిఎం జయమోహన్ మాట్లాడుతూ రానున్న వ్యవసాయ సీజన్‌లో ప్రకృతి వ్యవసాయ కార్యచరణ తయారు చేసి అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపిఎం జె.ప్రసాద్‌తోపాటు గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ సంఘాల ప్రతినిధులు, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల మస్టర్లలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

**- డ్వామా పీడీ జోసఫ్ కుమార్**

**కొనకనమిట్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



ఉపాధి హామీ కూలీల మస్టర్లలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ జోసఫ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక స్థానిక ఎంపీడీఓ సమావేశపు హాల్‌లోక్షేత్ర,సాంకతిక సహాయకులు సిబ్బందితో సమీక్షించారు. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం పనులు చేయించాలని, పని ప్రదేశంలో మస్టర్లు వేయాలని, పనికి రాకుండా ఇతర ప్రాంతాలలో ఉండే వారికి మస్టర్లు వేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయన్నారు. పనులలో అవకతవకలు లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రోజువారి కూలీ రూ.307పడుతుందని, నిర్ధేశించిన ప్రకారం కూలీలద్వారా క్షేత్రసహాయకులు పనులు చేయించాలన్నారు. గోకుల షెడ్‌లకు బిల్లులు మంజూరు కావాల్సి ఉందన్నారు. గ్రామాలలో పని లేని వారందరికి పనులు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీడీ లలిత,ఏపీవోబులెన్‌రావు,టీఎఫ్ఏలు పాల్గొన్నారు.

## బొమ్మనంపాడులో ఉచిత కంటివైద్య శిబిరం

**అద్దంకి ,ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



ఒంగోలులోని జిమ్స్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో బొమ్మనంపాడు గ్రామంలో సర్పంచ్ గోరంట్ల శ్రీనివాసరావు సౌజన్యంతో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. ఈ శిబిరంలో 150 మందకి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 30 మందకి కంటి శుక్లాల ఆపరేషన్ చేయాలని డాక్టర్‌లు నిర్ణయించారు.ఈ సందర్భంగా కొందరికి ఉచితంగా మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌ఒ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ మాదాల పూజిత, ఎన్.మనోజ్, వర్ష, డి.నరసింహారావు, వందనం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు శానిటరీ సామాగ్రి పంపిణీ

**సింగరాయకొండ, ఏప్రిల్ 15,ప్రభాతవార్త**



స్థానిక గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులుకు దుస్తులు,నిత్యావసర సరుకులు,పాదరక్షకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని సర్పంచ్‌తాటిపర్తివనజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సామాగ్రి పంపిణిని గ్రామ వార్డు సభ్యుల, సర్పంచ్ వనజా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వనజా మాట్లాడుతు గ్రామంలో పారిశుధ్య నిర్వహణ మరియు పరిశుభ్రతలో పంచాయతీ కార్మిక సిబ్బంది యొక్క పనితీరు ఎంతో గొప్పదని వారిని గౌరవించవలసిన అవసరం ఉందనని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి వి.జగదీష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్. శ్రీనివాసులు , బిల్ కలెక్టర్ శ్రీనివాసులు ,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మా సమస్యను మేమే పరిష్కరించుకుంటాం

**సీఎస్‌పురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మా సమస్యను మేమే పరిష్కరించుకుంటామని మండలంలోని కోయిలంపాడు ముస్లిం మైనార్టీ వర్గాలుఅధికారులకు తెలియజేశారు. కోవిలంపాడు రెవెన్యూలోని 215/2 సర్వే నెంబర్‌లో కోయిలంపాడులోని ముస్లిం మైనార్టీలకు గతంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఉన్నారు. ఈ స్థలం విషయంలో ముస్లిం మైనార్టీ వర్గాల మధ్య వివాదం ఏర్పడింది. ఈ వివాదం పరిష్కారం కోసం తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి, ఎస్సై ఆర్.సుమన్‌లు మంగళవారం గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోకపోతే స్థలాన్ని ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో స్పందించిన ఇరు వర్గాల వారు తమ సమస్యను తామే పరిష్కరించుకుంటామని తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీంతో మూడు రోజులలో సమస్యను పరిష్కరించుకోవాలని అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖాదర్ బి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాష, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఖాదర్, వీఆర్వో తిరుపతయ్య, సర్వేయర్ జీవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈదురు గాలుల బీభత్సం

**సీఎస్‌పురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండలంలో మంగళవారం ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. మంగళవారం సాయంత్రం సమయంలో మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ గాలుల కారణంగా సీఎస్‌పురంలో బత్తుల వెంకటాద్రి ఇంటి వద్ద ఓ వేపచెట్టు నేల కూలడంతో విద్యుత్ వైర్లు తెగిపోయి గృహాలపై పడ్డాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. విద్యుత్ లైన్‌లలో సమస్యలు రావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలి



**సీఎస్‌పురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు క్రమం తప్పకుండా తీసుకుని వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య,ఎంఈఓ రాజాల కొండారెడ్డిలు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవాలు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం, ఉపయోగాలు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు.కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ హోమద్యుతి గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సరళారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 17న భగవద్గీత పారాయణంకు తరలిరావాలి

**మార్టూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

పూజ్యగురుదేవులు చిన్మయానంద వారిచే చిన్మయమిషన్ అనే ఆధ్యాత్మిక సంస్థ ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా అన్ని ప్రాంతాలలో భగవద్గీత పారాయణం ప్రజలచే సమిష్టిగా చేయించడం జరుగుతుందని, చిన్మయారణం, త్రికూట ఆశ్రమం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి ప్రమాదాల నుండి ప్రజలు సురక్షితంగా ఉండాలనే భావంతో మార్టూరులోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణం నందు భక్తుల సహకారంతోఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు విశేషంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### స్కాట్ అండ్ గైడ్స్ ద్వారా క్రమ శిక్షణ, దేశభక్తి పెరుగుతుంది


**పెద్దదోర్నాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్ దీక్షా ప్రమాణ్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అనసూయాదేవి అధ్యక్షతన జరిగిన దీక్షా ప్రమాణ్ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఎస్ఎంసీ చైర్మన్ షేక్ ఖాదర్ వలి హాజరయ్యారు. పాఠశాలకు చెందిన 16 మంది బాలురుచే స్కౌట్స్ యూనిట్, 16మంది బాలికలచే గైడ్స్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. స్కౌట్స్,గైడ్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు అనసూయ దేవి తెలిపారు. స్కౌట్ మాస్టర్‌గా వై.ఆంజనేయులు వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ వి.నాగమూర్తి, సీనియర్ ఉపాధ్యాయులు కే.కిరణ్, కే.ఆవులయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




### జేపి చెరువు గ్రామంలో వైభవంగా శ్రీరంగనాయక స్వామి గ్రామోత్సవం

**రాచర్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండలంలోని జేపిచెరువు గ్రామంలో శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి గ్రామోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి ఉభయదేవేరులను ప్రత్యేక వాహనంపై విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించి ప్రతిష్టించారు. అర్చక స్వాములు ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అధికారులు గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీ రంగనాయక స్వామి అమ్మవార్లను గ్రామం అంతా ఊరేగించి ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు, అభిషేకాలు చేశారు. బ్రహ్మోత్సవాల అనంతరం నేడు గ్రామోత్సవంతో బ్రహ్మోత్సవాల కార్యక్రమం పూర్తయింది.ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య మాట్లాడుతూ ఈ నెల 12 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 14వ తేదీతో ముగిశాయని బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా గతంలో ఎన్నడూ జరగని విధంగా జరిగాయని అన్నారు. నేడు ఉదయం 9గంటలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడిడన ఆధ్వర్యంలో స్వామివారి చక్రస్నానం కార్యక్రమం పూర్తిచేసి సాయంత్రం 8గంటలకు జేపిచెరువు గ్రామంలో గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో గ్రామోత్సవం నిర్వహించి ఈ బ్రహ్మోత్సవాలను పూర్తి చేశామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతానికి సహకరించిన ఆలయ సిబ్బందికి, కమిటీ సభ్యులకు, భక్తులకు, ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు స్థానిక కూటమి నాయకులు కన్నసాని గోపాల్ రావు, బొల్లవరం ఆదినారాయణ, సిద్దం పెద్ద నరసింహులు, జెట్టి వెంకటేశ్వర్లు, పుట్ట బాలకృష్ణ, పుట్ట మురళి, పసుపులేటి జమాల్, చిన్న నరసింహులు, వేల్పుల రాజేశ్వరరావు, వేల్పుల ప్రసాద్, స్థానిక మాజీ ఎంపిటిసి సభ్యురాలు బూజుమేకల శ్యామలాదేవీ, ఖాశిం వలి, మేకల తిరుపాల్, పుట్ట బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ముప్పవరం షిరిడి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- అన్నదాన కార్యక్రమం**



**జె.పంగులూరు ,ఏఫ్రిల్ 15, ప్రభాతవార్త**

ముప్పవరంలోని శ్రీ లక్ష్మీగణపతి షిరిడి సాయినాథ్ మందిర 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. మంగళవారం స్వామివారి గ్రామాత్సోవంతో పాటు అనేక కార్యక్రమాలు జరిగాయి.అభిషేకహోమం, నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### సంపత్, జయపాల్‌లు అత్యుత్తమ మ్యూజిక్ ప్రదర్శనతో మరెన్నో అవార్డులు అందుకోవాలి

**గిద్దలూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**





మ్యూజిక్ ముద్దుబిడ్డలు కె.సంపత్‌కుమార్, కె జయపాల్‌లు తమ అత్యుత్తమ మ్యూజిక్ ప్రదర్శించి భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు. గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన హాలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ మ్యూజిక్ ప్రదర్శనలో వీరిరువురు తమ మ్యూజిక్ ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నారు. ఆన్‌లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోగా అందులో మన గిద్దలూరు ప్రాంతానికి చెందిన మ్యూజిక్ ముద్దుప్రియులు ఉపాధ్యాయుడు కె సంపత్ కుమార్ (కెఎస్ పల్లి), కె జయపాల్ (అభి) కూడా ఉన్నారు. ప్రపంచ రికార్డు నెలకొల్పి ఈ బృందంలో వీరి మ్యూజిక్‌ను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్ మరియు హల్లేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకుడు అగస్టీన్ దండంగిలు వీరిరువురికి సర్టిఫికేట్లతోపాటు గోల్డ్‌మెడల్స్ కూడా అందించడం జరిగింది. ఈ ఘనత సాధించిన సంపత్ కుమార్, జయపాల్‌లను వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించి భవిష్యత్తులో అత్యుత్తమ మ్యూజిక్‌ను ప్రదర్శించి ఇలాంటి ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని వారు కోరారు.

### చిలకపాడులో అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఎంపీపీ విజయ



**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం చిలకపాడు గ్రామంలో జరిగిన అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో భాగంగా అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌విగ్రహాలకు ఎంపీపీ బుడంగుంట విజయ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలకపాడు ఉప సర్పంచ్ పాలపర్తి రవి, మండల అభివృద్ధి నాయకులు బుడంగుంట నాగేశ్వరరావు, అంబేద్కర్ యూత్ ఫోర్స్ చిన్నారులు పాల్గొన్నారు.

## మద్దులూరులో అంబేద్కర్‌కు పాలాభిషేకం

**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ మైనం శైలజ, అమర్నాథ్ దంపతులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. తదుపరి అంబేద్కర్‌కు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామాభివృద్ధి నాయకులు నువ్వల మీరయ్య, గ్రామ నాయకులు దాసరి సింగారావు, కే.బ్రహ్మయ్య, ఏం.ఆనందరావు, అంబేద్కర్ యూత్ బృందం పాల్గొన్నారు.

### జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యాక్షులుగా ఆదిరెడ్డి నియామకం పట్ల పలువురు ప్రశంసలు

**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా సంతనూతలపాడు మండలం ఎండ్లూరు వీఆర్వో అన్నపురెడ్డి చిన్న ఆదిరెడ్డి ఈ మేరకు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆదిరెడ్డి జిల్లా వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆదిరెడ్డిని మంగళవారం నాడు సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వీఆర్వోలు సంఘం అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, పలువురు వీఆర్వోలు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

### అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార వంటకాల ప్రదర్శన

**కొనకనమిట్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

పొదిలి ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, ఆయాలు తయారు చేసిన పౌష్టికాహార వంటకాల ప్రదర్శన స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభమైన పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల పౌష్టికాహార వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఉత్తమ వంటకాలను ఎంపీక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 బరిగే నరసింహారావు, ఈవోఆర్డీ శ్రీదేవి, సూపర్‌వైజర్లు ప్రసన్న, చరిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## డ్రాప్ అవుట్ లేని మండలంగా రాచర్ల గుర్తించబడాలి

**- ఎంఈఓ గిరిధర్ శర్మ , శివకోటేశ్వరరావు**



**రాచర్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
డ్రాప్ అవుట్ లేని మండలంగా రాచర్ల గుర్తించబడాలని అందుకొరకు అందరం కలిసికృషిచేద్దామని మండల విద్యాశాఖాధికారులు వి గిరిధర్‌శర్మ, ఏ శివకోటేశ్వరరావులు అన్నారు. బాల కార్మికులు డ్రాప్ అవుట్ లేని మండలంగా రాచర్లను చూపించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారని, ఆమె ఆదేశాల మేరకు మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన మంగళవారం వారు అంగన్ వాడీ కార్యకర్తలతో స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, ట్రాన్సిషన్, బడిబయట పిల్లలందరినీ తిరిగి పాఠశాలలో చేర్పించుటకు తగు యాక్షన్ ప్లాన్ రూపొందించుటకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ ట్రాన్సిషన్, జీరో పర్సెంట్ డ్రాప్ అవుట్ నిర్ధేశించుకుని ప్రతి హ్యాబిటేషన్ మండలాన్ని బాల కార్మికులు, డ్రాప్ అవుట్ లేని మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి సారించాలని అంగన్ వాడీ నుండే విద్య ఆరంబానికి పునాది ఏర్పడాలని, విద్యార్థులకు పాఠశాలల్లో చేరాలనే ఆసక్తి మొదలవ్వాలన్నారు. అందుకు అంగన్ వాడీ కార్యకర్తలు తమవంతు బాధ్యతలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించగా అందుకు వారు తమవంతు కృషిచేస్తామని తమ కార్యోన్ముఖతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి, రాచర్ల మండలం కార్యలయ విస్తరణ అధికారి ఐ వెంకటేష్, రాచర్ల జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బిఎల్ రామానాయక్, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా అనోజిరావు



**రాచర్ల, ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త**
గిద్దలూరు మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా కత్తి అనోజిరావు నియమితులయ్యారు. ఈ మేరకు తనకు స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కార్యాలయం నుండి సమాచారం అందిందని, త్వరలో జరగబోయే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తమకు నియామక పత్రం అందుతుందని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రాచర్ల మండలం సోమిదేవిపల్లి పంచాయితీ సంగపేట గ్రామానికి చెందిన తనను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అక్కున చేర్చుకొని తన కుటుంబ సభ్యునిగా అత్యంత ప్రాధాన్యతనిచ్చి పార్టీలో ఒక స్థానాన్ని కల్పించి అంచలంచెలుగా నన్ను అభివృద్ధిపదంలో నడిపించి నేడు ఒక ఉన్నతమైన స్థానానికి నన్ను ఎంపిక చేశారని అందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పార్టీలో సాధారణ కార్యకర్తగా 30సంవత్సరాల నుండి ఉన్నానని, 15సంవత్సరాలు అశోక్ రెడ్డి అనుచరుడిగా నడిచానని, పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న తనను అధినాయకత్వం గుర్తించి జిల్లా ఎస్సిసెల్ పార్లమెంటు ప్రధాన కార్యదర్శిగా నియమించిందని అన్నారు. అటు పార్టీ, ఇటు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తన చిత్తశుద్ధిని గుర్తించి తనకు ఉన్నత స్థానం కల్పించారని, పార్టీకి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పదవి అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చు

**- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి**



**రాచర్ల, ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త**
ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు ఎస్సీ కులానికి చెందిన వారు దరఖాస్తులు చేసుకోవచ్చని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 సంవత్సరానికి సంబంధించి వివిధ పథకాల ద్వారా రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిందని, రుణాలు పొందాలనుకునే వారు మీసేవా ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. ఏ పథకానికి చేసుకోవాలనుకున్న ఆ పథకానికి సంబంధించిన వివరాలు మీసేవాలో లభిస్తాయని వాటిని ఆధారం చేసుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రత్యేకంగా ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఆ తర్వాత లబ్దిదారుల ఎంపిక ఉంటుందన్నారు. వచ్చేనెల 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే సమయం ఉందని మీసేవాలో ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తులుచేసుకోవాలని అన్నారు. 21సంవత్సరాలు నుండి 50సంవత్సరాల లోపు వారు మాత్రమే సబ్సిడీ రుణాలు పొందేందుకు అర్హులని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ సర్టిఫికేట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్, రేషన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోన్ నెంబరుతో మీసేవాలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పశువుల తొట్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

**- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి**




**రాచర్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
నిర్మాణాల్లో ఉన్న పశువుల తొట్లను వెంటనే పూర్తి చేయాలని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రాచర్ల గ్రామంలో నిర్మాణాల్లో ఉన్న పశువుల తొట్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఉపాధిహామీ పథకం ద్వారా రాచర్ల గ్రామానికి 5పశువుల తొట్లు మంజూరయ్యాయని, వాటి నిర్మాణాలు నిర్ణీత సమయంలో పూర్తి కావాలసి ఉందని అయితే ఇంకా నిర్మాణాలు కొంత అసంపూర్తిగా ఉన్నాయన్నారు. రాచర్ల గ్రామానికి 5పశువుల తొట్లు మంజూరయ్యాయని ఒక్కొక్క తొట్టి నిర్మాణ వ్యయం దాదాపు రూ.40వేలు అన్నారు. ఇవి నిర్మించడం ద్వారా పాడిపశువులు, తిప్పల్లో, కొండకోనల్లో మేత కొరకు వెళ్ళే పశువులు, గొర్రెలు, వివిధ మూగజీవాలకు ఈ తొట్ల వలన అధిక ప్రయోజనం కలుగుతుందని అవి దాహార్తి తీర్చుకోవడానికి ఈ తొట్లు ఉపయోగపడతాయని అన్నారు. వేసవికాలం అయినందున మూగజీవాలు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండటంతో నీటి నిల్వకు త్వరగా నిర్మిస్తే అవి దాహార్తి తీర్చుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. కాబట్టి త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ ఆర్ మహాలక్ష్మి, ఈసీ జె నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, కోటిలింగారెడ్డి స్వామి, సత్యబాబు, బీఎఫ్‌టి కోటి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ దప్పిలి కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు బైక్ నడపడం చట్ట విరుద్ధం..

**- ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులు బాధ్యులే - సిఐ సుబ్బారావు**




**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
పట్టణంలోని స్థానిక మార్కాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం సిఐ సుబ్బారావు ట్రాఫిక్ నియమాలు, మైనర్లకు, వారి తల్లిదండ్రులకు జరిగే ప్రమాదాలు, చట్టపరంగా చర్యలు, శిక్షల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇటీవల పట్టణంలో పెరిగిన ట్రాఫిక్ రీత్యా తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, రోడ్డున పడుతున్న కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు డిఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో సిఐ సుబ్బారావు నేతృత్వంలో పట్టణఎస్సైలు ఎం.సైదుబాబు,రాజమోహన్‌రావు, అంకమరావు, ట్రాఫిక్ ఎస్సైలు పట్టణంలోని ప్రధాన రహదారుల కూడళ్ల నందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బైకులను నడుపుతున్న మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. బైక్ యజమానులను, మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి హెచ్చరించడం జరిగింది. మైనర్లకు బైకులు ఇవ్వటం ప్రమాదకరం, చట్ట విరుద్ధం అని మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు, ట్రాఫిక్ నియమాలు పాటించరు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దానికి వాహన యజమాని, తల్లిదండ్రులే బాధ్యులవుతారని వారి మీద కేసు నమోదు చేయడం జరుగుతుందని శిక్ష పడుతుందని హెచ్చరించారు. మైనర్లకు బైకులు ఇవ్వటం క్షమించరాని నేరం అని హెచ్చరించారు. అనంతరం అనుమతికి మించి ప్రయాణీకులను, అధిక బరువుగల లగేజిని ఎక్కించి, ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయము కలిగిస్తున్న పలు ఆటోలను ఆపి ఆటోడ్రైవర్లకు కూడా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలు అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని తెలిపారు.

## పలు కేంద్రాల్లో పోషణ పక్వాడా వేడుకలు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడు అంబేద్కర్ నగర్, వల్లపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారంవేడుకలు జరిగాయి. గర్భవతులు, బాలింతలకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. తక్కువబరువుతో పోషక విలువ గల పదార్థాల ద్వారాఆరోగ్యసంరక్షణ కలుగునని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.నాగలక్ష్మి, పార్వతి భాయిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపాడు సెక్రటరీ పి.రమేష్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.


## సమన్వయంతో డ్రాప్‌అవుట్స్ నివారణకు చర్యలు చేపట్టాలి

**- ఎంపిడిఓ బండారు శ్రీనివాసులు**



**యర్రగొండపాలెంరూరల్, ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త**
విద్యాశాఖ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో డ్రాప్‌అవుట్స్ నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ బండారు శ్రీనివాసులు సూచించారు. విద్యార్థులలో డ్రాప్‌అవుట్స్ నివారణకు చర్యలు చేపట్టడం కోసం మంగళవారం ఎంపిడిఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. యర్రగొండపాలెం మండల పరిధిలో ఈ సమీక్షను పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ భవనంలో ఎంపిడిఓ బండారు శ్రీనివాస్ అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో డ్రాప్ అవుట్లు తగ్గించడం, బాలికల అక్షరాస్యత శాతం పెంచడంపై సుదీర్ఘంగా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుకూలంగా పాఠశాలలు నిర్వహించాలని, బడిఈడు పిల్లలందరు బడిలోనే ఉండాలని, బాల కార్మికులుగా కొనసాగరాదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డ్రాప్ అవుట్ల నివారణకు విద్యాశాఖ చేపడుతున్న చర్యలను ఆరాతీశారు. మారుమూల గ్రామాలపై దృష్టిసారించి 6నుంచి 18సంవత్సరాలలోపు విద్యార్థుల్లో డ్రాప్ అవుట్లను నివారించే విధంగా అంగన్ వాడీ కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. విద్యాశాఖ ఉపాధ్యాయులు అంగన్ వాడీ కార్యకర్తలు సమన్వయమై విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ యర్రగొండపాలెం మండలంలో 908మంది డ్రాప్ అవుట్లు ఉన్నారని వారందరినీ బడివైపు అడుగులు వేసేందుకు అంగన్ వాడీ కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేయాలని తెలిపారు. మరో ఎంఈఓ మల్లూనాయక్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుంచి ప్రమోషన్ పద్ధతి ద్వారా పిల్లలు తరగతి గదులలో కూర్చోవాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత, సూపర్‌వైజర్లు సుజాత, పద్మజ, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

### నాయిబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా బోదనం శ్రీనివాసులు ఏకగ్రీవ ఎన్నిక



**కంభం రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని శ్రీ కోటసత్యమాంబ దేవీ ఆలయంలో మంగళవారం నాయిబ్రాహ్మణ సంఘం నూతన పట్టణాధ్యక్షులుగా బోదనం శ్రీనివాసులు, మండల అధ్యక్షులుగా పాణ్యం గురు ఆంజేయులు,ట్రెజరీగా పాణ్యం గురుస్వామి (ఎల్ఐసి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బోదనం శ్రీనివాసులు మాట్లాడుతూ నాయిబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకముంచి తనను నాయిబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులుగా ఎన్నుకున్న నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు ముక్కన ఆదినారాయణ, సెక్రటరీ కాకర్ల వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు యడవకుండ మధు, చెరుకూరి కృష్ణ, చెరుకుపల్లి మల్లిఖార్జున్, డి కాశయ్య, కమిటీ సభ్యులు ఈదర వెంకట్, సుబ్రహ్మణ్యం, పాణ్యం గురు సత్యనారాయణ, చేకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అగ్నిమాపక వారోత్సవాలు

**- సుందరయ్య కాలనీలో అవగాహన కార్యక్రమం**




**మార్కాపురం రూరల్, ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవలశాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం మార్కాపురం పట్టణంలోని సుందరయ్య కాలనీ నందు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. అక్కడి ప్రజలకు గృహములలో, జరుగు ప్రమాదాల గురించి అవగాహన కల్పించి, అదేవిధంగా నివారణ చర్యల గురించి వారికి తెలియజేయడం జరిగింది. గృహములలో సంభవించు గ్యాస్ లీకేజ్ వైర్‌ల గురించి అవగాహన కల్పించి వాటిని ఏ విధంగా నివారించాలో వారికి ఉదాహరణలతో వివరించడం జరిగింది. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. మంటలను త్వరితగతిన అదుపులోకి తెచ్చేందుకు అత్యాధునిక పరికరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. తరువాత రైల్వేస్టేషన్ నందు అక్కడి ప్రజలకు వారోత్సవాల పోస్టర్లను, కరపత్రాలను పంచడం జరిగింది.

### మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల కన్వర్జెషన్ సమావేశం



**పొన్నలూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎంపీడీఓ డాక్టర్ సుజాత అధ్యక్షతన కాన్వర్జెషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్రాన్సాక్షన్ కార్యచరణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం ట్రాన్సాక్షన్ కార్యచరణ ప్రణాళిక, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, బడి బయట పిల్లలను పాఠశాలకు చేర్పించడం ముఖ్య ఉద్దేశం. ఈ సమావేశం ఎంపీడీఓ పరిధిలో అన్ని పాఠశాలలో ట్రాన్సాక్షన్ 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు అలాగే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ 21నుండి 23వ తేదీ వరకు పగ్బందీగా అమలు చేయాలని అదేవిధంగా బడి బయట ఉన్న పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఈ.రవిచంద్రబాబు, టి.హరిబాబు,అంగన్‌వాడీసూపర్‌వైజర్ రమాదేవి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ అభియాన్ లక్ష్యం

**పొన్నలూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
మండలంలోని చౌటపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో మంగలవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ అభియాన్ లక్ష్యం అని, దీనిలో భాగంగా పిల్లలు తల్లులు వివిధ రకాల న్యూట్రిషన్‌తో తయారు చేయబడిన వివిధ పిండివంటలు వాటి గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు



**పొన్నలూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
పొన్నలూరు మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకునేవారు అర్హులైన ఎస్సీ అభ్యర్థులు మే10వ తేదీ లోపు ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, మండలంలో అర్హత కలిగిన ఎస్సీ అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ డాక్టర్ సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రమోషన్ అయ్యే విద్యార్థులను డ్రాపౌట్ కాకుండా చూడండి



**పెద్దదోర్నాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
వచ్చే విద్యాసంవత్సరానికి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలు తీసుకొని ఆధార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్ వంటి వాటిలో తప్పులుంటే సరి చేయించుకోవాలని,అదేక్రమంలో5,7,8ప్రమోట్ అయిన విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను విద్యార్థులను చైతన్యపరిచి పాఠశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్, బి.మస్తాన్ నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం దోర్నాలలో ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయులు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సచివాలయ సిబ్బంది, సమావేశం నిర్వహించారు. బడి వయసు ఉన్న పిల్లలు ఎవరు కూడా బడి బయట లేకుండా చూడాలని, వలసలు వెళ్లే తల్లిదండ్రులను చైతన్యపరిచి పిల్లలు బడికి వచ్చే విధంగా ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది చూడాలని సూచించారు. ఆయా క్లస్టర్ ఉపాధ్యాయులు తమ పరిధిలోని సచివాలయ సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు బడికి వెళ్తున్నారా లేదా అనే వివరాలు సేకరించిఉంచాలనిసూచించారు.ఈకార్యక్రమంలోఎంఈఓ-2 ఎం.కొండలరావు,క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సచివాలయ వెల్ఫేర్‌అసిస్టెంట్లు, విద్యాశాఖ సీఆర్‌ఎంటీలు పాల్గొన్నారు.

## మహిళపై దాడి - ఘటనపై కేసు నమోదు

**బల్లికురవ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
మండలంలోని వైదన గ్రామానికి చెందిన ఒర్సు రమణమ్మపై దాడి ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 14వ తేదీ సాయంత్రం సమయంలో ఒర్సు వెంకటేశ్వర్లు మరో ముగ్గురు కలిసి ఆస్తి పంపకం విషయంలో ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో రమణమ్మకు, ఆమె భర్తకు తీవ్ర గాయాలు కావడంతో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో వారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.

## పుణ్యజలాలతో స్వామివారికి చక్రస్నానం

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల**




**రాచర్ల, ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త**
శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల అనంతరం మంగళవారం ఉదయం 9గంటలకు శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలోని నెమలిగుండంలో గల పుణ్య శుద్దజలంతో శ్రీ స్వామివారికి చక్రస్నానం నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి నీటిగుండంలో ఆలయ పూజారులు వేద మంత్రాల నడుమ వందలాది భక్తులు వీక్షిస్తుండగా స్వామివారికి చక్రస్నానం జరిపించారు. ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. అనంతరం శ్రీ స్వామివారి ఉత్సవాలు ముగిసిన అనంతరం ఈ పవిత్రమైన చక్రస్నానం చేయిస్తారు. ఈ కార్యక్రమం చేయడం ద్వారా యజ్ఞం చేసిన విగ్రహాలను శుద్ధిచేయడం జరుగుతుంది. ఆ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చక్రస్నాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఎం పానకాలరావు, ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య, ఆలయ ఇన్‌స్పెక్టర్ బి నాగమల్లేశ్వరరాజు, ఆలయ సిబ్బంది, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, టిడిపి నాయకులు దప్పిలి విజయభాస్కర్ రెడ్డి, దుత్త బాలీశ్వరయ్య, స్థానిక నాయకులు కటిక యోగానంద్, బెల్లంకొండ సాయిబాబా, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, పుట్ట బాలకృష్ణ, శిరిగిరి వెంకటపతి, నందిపైపుల శ్రీనివాసులు, జెట్టి వెంకటేశ్వర్లు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు. గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె రామకోటయ్య, రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తమ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## అంగన్ వాడీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



**కంభం రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
అంగన్‌వాడీ కేంద్రాలలో పిపి-2 పూర్తి చేసిన పిల్లలందరినీ సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓలు బి మాల్యాద్రి, టి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ సమావేశంలో అంగన్ వాడీ కార్యకర్తలను ఉద్దేశించి మట్లాడుతూ ప్రీప్రైమరీ -2 పూర్తి చేసిన అంగన్ వాడీ పిల్లలందరూ 100శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అంగన్ వాడీ కార్యకర్తలు కృషిచేయాలని, పూర్వ ప్రాథమిక స్థాయిలో డ్రాప్ అవుట్ కాకుండా చూసే బాధ్యత అంగన్ వాడీ కార్యకర్తలదేనని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కంభం మండల జడ్‌పిటిసి కొత్తపలి జ్యోతి శ్రీనివాసులు మాట్లాడుతూ పిపి-2 పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, కావున అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమిష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సిడిపిఓ నీలోఫర్, క్లస్టర్ హెడ్‌మాస్టర్లు, సిఆర్‌పిలు, సూపర్‌వైజర్లు వి చెంచులక్ష్మి, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు నడుం బిగించండి

**- జడ్పీసీఈఓ చిరంజీవి**



**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలలో నమోదైన విద్యార్థులు అందరూ తిరిగిపై తరగతుల్లో అదే ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు గాను వారి తల్లిదండ్రులను మరింతగా చైతన్య పరచాలని మండల స్పెషల్ ఆఫీసర్, జడ్పీ సీఈఓ బి.చిరంజీవి కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు మండల స్థాయిలో వివిధ శాఖల ఉద్యోగులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. పోషణ పక్వాడా కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు చేపట్టబోయే ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ విధివిధానాలపై సమావేశం సమీక్షించారు. ఈ విద్యా సంవత్సరం చివరి రోజుల్లో ఎండోమెంట్ డ్రైవ్ కార్యక్రమంను పగడ్భందీగా నిర్వహించనున్నట్లు ఎంపీటీసీ సురేష్ బాబు పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 21వ తేదీ లోపు చేర్పించాలన్నారు. ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఆరో తరగతి నందు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు కోరారు. ప్రతి గ్రామంలో ఇందుకు సంబంధించి ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రాప్‌అవుట్స్‌ను నివారించాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ డి.వెంకారెడ్డి, వెలుగు ఏపీఎం టి.బాబురావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగలక్ష్మీ, పార్వతి బాయ్‌లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### పారిశ్రామికవేత్త శిద్దా రాఘవరావును ప్రశంసించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
ఒంగోలులోనిసంతపేట సాయిబాబా మందిరం నందు మంగళవారం జరిగిన పారిశ్రామికవేత్త, కృష్ణసాయిగ్రానైట్స్ ఎండీ, శిద్దా హనుమంతరావు షష్టిపూర్తి వేడుకలలో సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, దంపతులు పారిశ్రామికవేత్త శిద్దా సూర్యప్రకాష్‌రావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్,జనసేన పార్టీ జిల్లా నాయకులు కంది రవిశంకర్ తదితరులు పాల్గొని శిద్దా హనుమంతరావును ఆశీర్వదించిన వారిలో ఉన్నారు. వేదపండితులు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టీడీపీ నేత నరసింహారావుకు ఘన నివాళులు




**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ నేత రావులపల్లి నరసింహారావుకు మంగళవారం నాడు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు ఘన నివాళులర్పించారు. మండలంలోని మైనంపాడు గ్రామంలో నరసింహారావు మృతదేహాన్ని వారు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి,టీడీపీ నాయకులు ఆళ్ల అవినాష్,ఆళ్ల పోతన తదితరులు నరసింహారావుకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

### నూతన చైర్మన్ గంగరాజును సత్కరించిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి స్వాములు



**సంతనూతలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
మార్కాపురం శ్రీ కాటమరాజు దేవస్థానం నూతన చైర్మన్‌గా నియమితులైన గుమ్మ గంగరాజును రాష్ట్రటీడీపీ కార్యదర్శి అడకా స్వాములు కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిన్నిక లక్ష్మీ ప్రసాద్, ఎస్.వెంకటరావు, జి.వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, యోగయ్య, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు
## కోటేశ్వరరావు తండ్రి కోటయ్యకు పలువురు ఘన నివాళులు



**సంతనూతలపాడు ,ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎనికపాడు గ్రామంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మాజీ ఏఎంసీ డైరక్టర్ కోటి కోటేశ్వరరావు తండ్రి కోటయ్య మృతి చెందారు. మంగళవారం నాడు ఎనికపాడు గ్రామంలో సర్పంచ్ తలారి వెంకటరావు, బీజేపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు సంకే సుబ్బారావు, మండల ఎస్సీసెల్ నాయకులు ఇస్తర్ల శ్రీనివాసరావు, మార్పుడి అంజయ్య, శ్రీనివాసరావు, రమేష్, పైడి యుగంధర్, దాసరి బాబురావు, పాలపర్తి శ్రీనివాసరావు, వంకాయలపాటి యల్లమంద, అట్లూరి సుబ్బారావు, కారుమంచి నాగరాజు, జి.చేజర్లయ్య తదితరులు కోటయ్యకు ఘన నివాళులర్పించారు.

## వర్షప్రభావిత బాధితులకు పరిహారం అందేలా చూడాలని ఆర్డీఓను కోరిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని సూరా పాపిరెడ్డినగర్‌లో రెండు రోజుల క్రితం గాలివాన బీభత్సానికి రెండు రేకుల ఇల్లు కూలిపోగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ మంగళవారం సిబ్బందితో కలిసి కూలిన ఇళ్లను పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ కలిశారు. ఇటీవల గాలి వాన బీభత్సానికి శివారు కాలనీలలోని పలు నివాసాలు కూలిపోయాయని, శంఖవరంలో కూడా ఓ మహిళ గోడకూలి మృతి చెందిందని ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించి బాధితులకు నష్టపరిహారం అందే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డీఓ బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆకట్టుకున్న పౌష్టికాహార స్టాల్

**వేటపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



వేటపాలెం మండలం చుండూరు ఆదిశేషమ్మ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి పరచిన నిర్మాణాన్ని ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేటపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ అందరిని ఆకట్టుకుంది. ఏడో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నప్రాసనం, సీమంతాలు, వెయ్యి రోజుల కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కలిగించారు. స్టాల్ ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, సీడీపీఓ టి.ఝాన్సీ, తహశీల్దార్ పార్వతి, ఎంపీడీఓ రాజేష్, ఎంఈఓ సుబ్బయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సజ్జపుష్పవల్లి, లీలావతి, కుమ్ముద్వతీ, శేషమ్మ, కవిత, ప్రసన్న, తబిత అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

### - ఉగాది పురస్కార గ్రహీతకు సన్మానం

**చీరాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మండల పరిధిలోని దేవాంగపురి గ్రామంలో ఉన్న గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం 65మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. బట్ట మోహన్‌రావు పుష్పల్లీ చారిటబుల్ ట్రసుటన ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ మిలటరీ అధికారి కి.శే బట్ట శంకరరావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఈ దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. రాష్ట్ర ఉగాది పురస్కార గ్రహీత వడలి రాధాకృష్ణకు ట్రస్టు తరుపున వైద ఆశీర్వచనంతో ఘనంగా సన్మానించారు. వేటపాలెం పట్ట భద్రుల సంఘం అధ్యక్షులు ప్రతివెంకట సుబ్బారావు మాట్లాడుతూ నిరుపేదలకు ఐదు సంవత్సరాలుగా, మంగళ శనివారాలు అన్నదానం చేయటం అభినందనీయమని అన్నారు. తెలుగు సాహితీరంగంలో వినూత్నమైన రీతిలో రచనలు చేసి పలు అవార్డులు అందుకున్న ఉగాది పురస్కార గ్రహీత వడలి రాధాకృష్ణకు సన్మానం చేయటం ఎంతో ముదావహమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుచైర్మన్ బట్ట మోహన్‌రావు, ఉగాది పురస్కార అవార్డు గ్రహీత వడలి రాధాకృష్ణ, ట్రస్టు సభ్యులు పుట్టం రాజు సీతారామయ్య, గుత్తి పరంజ్యోతి, సత్రం రోహిణి కుమార్, సత్రం రోహిణి కుమార్, బండారు రాజేష్, విశ్వనాథ్ శాస్త్రీ, సజ్జ వీర రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్‌లో అనర్హుల గుర్తింపు ఎజెండా - తహశీల్దార్ పార్వతి

**వేటపాలెం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



వేటపాలెం మండలంలోని దత్తక్షేత్రం చేనేతపురి, కొణిజేటి రోశయ్య నగర్ కాలనీల యొక్క లేఅవుట్ డోర్‌టు డోర్ వెర్ఫికేషన్ కార్యక్రమ ఏజెండాను మండల తహశీల్దార్ పార్వతి మంగళవారం నాడు ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లేఅవుట్ నందు అనర్హులను గుర్తించే క్రమంలో రెవెన్యూ ఉద్యోగులు కొన్ని బృందాలుగా ఏర్పడి ఏప్రిల్ 16,17, 19వరకు డోర్ టు డోర్ వెర్ఫికేషన్ నిర్వహిస్తారని, విచారణ సమయంలో లబ్దిదారులు అందుబాటులో ఉండి తమ వద్ద గల పట్టా కానీ, పీసీ గాని చూపించాలని, ఇవి లేనట్లయితే రేషన్ కార్డు ఆధార్ కార్డులతో అందుబాటులో ఉండి సహకరించాలని తెలియజేశారు.

## చలివేంద్రాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

**చీరాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**





చీరాల పురపాలక సంఘం పరిధిలోని మున్సిపల్ ఆఫీస్, మసీద్ సెంటర్, గడియార స్తంభం సెంటర్, రైల్వే స్టేషన్ నందు చలివేంద్రముల ప్రారంభోత్సవం చేసిన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలకొండయ్య మాట్లాడుతూ వేసవి కాలంలో గొంతు ఎండిపోతుంటుంది. అందుకే చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటాం. ఇక రోడ్డుపైకి వస్తే మండుటెండలో దాహార్తి వేస్తూ ఉంటుంది. అందుకని వేసవి కాలాన్నీ దృష్టిలో ఉంచుకుని సామాన్య ప్రజలకు పాదచారులకు, అందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, చీరాల మున్సిపల్ కమీషనర్, చైర్మన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ఎస్‌బీఐ ఎస్సీ,ఎస్టీ యూనియన్ ముందంజ

### - గ్రంథాలయం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు - పాఠశాలకు చేయూత

**చీరాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**





విద్యారంగ అభివృద్దే లక్ష్యంగా ఎస్‌బీఐ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓ సమర్ధవంతమైన సామాజిక బాధ్యత చర్యగా విద్యార్థుల అవసరాలను తీర్చేందుకు ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ మేడికొండ సునీల్ ఆర్థిక సహకారంతో రెండు ముఖ్యమైన ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేశారు. పేరాలలోని ఆంధ్రరత్న పాఠశాలలో రూ.1,00,000 ఖర్చుతో ఆధునిక గ్రంథాలయాన్ని నిర్మించారు. విద్యార్థులకు అత్యుత్తమ చదువును అందించాలన్నదే ప్రధాన ఉద్దేశంగా ఈ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పలు సబ్జెక్టులపై పుస్తకాలు, నోట్‌లు, అధ్యయన పరికరాలు, చదువుకోవడానికి ప్రశాంతమైన వాతావరణం లభించనుంది. ఈ గ్రంథాలయం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరగడం ఖాయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అదే విధంగా శృంగారపేట, చర్చి కాంపౌండ్‌లో ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో శుద్ధ తాగునీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ద్వాఆర విద్యార్థులు ఆరోగ్యకరమైన నీటిని పొందే అవకాశం లభిస్తుంది. వేసవి కాలంలో నీటి సమస్యలు అధికంగా ఉంటాయి. కాబట్టి ఇది ఎంతో అవసరమైన సదుపాయం మారింది. ఈ సందర్భంగా మేడికొండ సునీల్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం మనం చేయగలిగిన ప్రతి సహాయం భవిష్యత్తు తరాల అభివృద్ధికి పునాది అవుతుందని, ఇది మా బాధ్యత మాత్రమే కాదు, గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్బీఐ చీఫ్ మేనేజర్ రాజేష్, చందన, కర్ర ప్రదీప్, కార్తీక్, విజయ్ కుమార్, జయ కుమార్, పైడి రాజేష్, మండల విద్యా శాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి: ఎంపిడిఓ

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగులుప్పలపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.మహాలక్ష్మి మండలంలోని ఎంఈఓలు, ఐసీడీఎస్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, మహిళా పోలీసులతో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, 100శాతం ట్రాన్సిషన్, డ్రాపౌట్స్ అందరిని పాఠశాలలో చేర్పించుట, బంగారుబాల్యం వంటి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష చేసి, పై కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు. బడి ఈడు పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్యాలయ ఏవో మూర్తి, ఎంఈఓలు టి.రవి, ఇవి రమణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉష, శ్రీదేవి, ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

**టంగుటూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన టంగుటూరులోని ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ఏ.రమణారెడ్డి ర్యాలీని ప్రారంభించి షాపు యజమానులకు అవగాహన కల్పిస్తూ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గృహిణిలు ముఖ్యంగా వెళ్తున్న ప్రాంతంలోని గాలి, వెళుతూరు ఉండే ప్రాంతంలోని సిలిండర్లను అమర్చుకోవాలని తెలియజేశారు. ఈ వారోత్సవాలు 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని ఫైర్ ఆఫీసర్ తెలియజేశారు. అదే విధంగా స్కూల్లో హాస్పిటల్లో హోటల్స్ అగ్నిమాపక అధికారులు సూచించిన నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు గనుక బస్టాండ్ సెంటర్లోని నాలుగు రోడ్ల కూడలిలో షాపు యజమానులకు, షాపింగ్ మాల్స్ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్‌పీ పాల్ బర్నబ, డీఎల్ఓపీ డి.వెంకటేశ్వర్లు, ఎఫ్ఎల్ఎం పి.యేసోబు, ఎఫ్ఎల్ఎం పి.సుబ్బారావు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించాలి

### - ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య

**పామూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు సంద్భంగా మంగళవారం వెలుగు కార్యాలయంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గోళ్ల పద్మజ, పార్వతిల ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, ఎంఈఓ జి.కరుణ కుమారిలు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారంప అగాహన కల్పించారు. ఆకు కూరలు, చిరుధాన్యాలు వంటివి క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, ఆకు కూరలు, చేపలు, మాసం, డ్రై ఫ్రూట్స్, చిక్కీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల నరేష్‌రెడ్డిని సన్మానించిన మండల అధ్యక్షులు గంగసాని, మండల నాయకులు

**పామూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**




ఓం శ్రీ పరాశక్తి తల్లి ట్యూషన్ పాయింట్, కోచింగ్ సెంటర్ పామూరు, సీఎస్ పురం, ట్రైనర్ ముత్యాల నరేష్ రెడ్డికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ ప్రతిభ అవార్డు వచ్చిన సందర్భంగా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి దుశ్శాలువా, పూలదండతో ఘనంగా సన్మానించిన పామూరు మండలం వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైసీపీ మండల నాయకులు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, గట్లవిజయభాస్కర్‌రెడ్డి, షేక్ చాంద్ భాషా, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, షేక్ బారా షరీఫ్, పోతుల రమేష్, ఎం80 నాయబ్ రసూల్, తుపాకుల ఆంజనేయరెడ్డి, చింతలపూడి మల్లిఖార్జున రెడ్డి, దండు నారాయణరెడ్డి, మితికాల బాలకృష్ణ, కోడూరి లక్ష్మీనారాయణరెడ్డి, వేముల రాంబాబు, గడ్డం వెంకట నారాయణరెడ్డి, చింతం బాలిరెడ్డి, షేక్ కాలేషా, పాలేటి ప్రేమ్ కుమార్, షేక్ నాగూర్ భాషా తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## కనిగిరి రైల్వే పనులను సందర్శించిన టీడీపీ యువ నేతలు

**పామూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే పనుల నిర్మాణంలో భాగంగా కనిగిరిలో నిర్మించిన రైల్వే స్టేషన్, ట్రాక్ నిర్మాణాలను లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ, యువనేత బొల్లా నరసింహారావు చౌదరి, ఫోర్‌మెన్ కమిటీ మెంబరు మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి జిల్లా మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ అమీర్ బాబు, బూత్ కమిటీ ఇన్‌ఛార్జి బండ్ల రమణయ్య మంగళవారం నాడు సందర్శించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా పనులు త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కనిగిరి ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

## నవధాన్యాలు సాగుతోనే భూసారం పెంపుదల సాధ్యం

### - డీపీఎం సుభాషిణి

**ముండ్లమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



ముండ్లమూరు ఎంఏఓ ఆఫీసు ముందు ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి మండల స్థాయి సిబ్బంది 23 రకాల విత్తనాలు, 30 క్వింటాళ్లతో పీఎండీఎస్ కిట్లు తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు అధికారిణి సుభాషిణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఏపీడీఎంపీ ప్రాజెక్టు డైరెక్టర్ రమణ మాట్లాడుతూ వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతు ఈ విధమైన విత్తనాలతో సాగు చేసి భూసారాన్ని పెంచాలని తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేసి భూమిని, మనుషుల ఆరోగ్యాన్ని కాపాడాలని రైతులను ఉద్దేశించి తెలియజేశారు. సుభాషిణి మాట్లాడుతూ ప్రధాన పంట కన్నా ముందు ఈ విధంగా 20 రకాల విత్తనాలతో కిట్లు తయారు చేసి రైతులకు ఆర్ఎస్‌కేల ద్వారా అందుబాటులో ఉంచి నవధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నామని ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రతి రైతుని ఆహ్వానిస్తున్నామని రైతులు ఎక్కువ విస్తీర్ణంలో చేయడానికి ప్రోత్సహిస్తున్నామని ఈ సంవత్సరం గ్రామ సభ ర్యాలీలు ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో ఫరూక్, ఏపీఎం హనుమంతరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ జే.ప్రభాకర్, ఇన్‌ఛార్జిలు ఎం.కోటయ్య, ఎం.వేణుగోపాల్, ఈ.నాగ సుభాషిణి, డి.యోగేశ్వరమ్మ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

## 25 ఏళ్ళ నాటి జ్ఞాపకాలు...

### - ఉత్సాహంగా అర్ధవీడు 10వ తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

### - చిన్ననాటి జ్ఞాపకాలతో తీరంలో సందడి

**కొత్తపట్నం, ప్రభాతవార్త**



25 ఏళ్ళ నాటి జ్ఞాపకాలు.. ఎక్కడో పశ్చిమ ప్రాంత మారుమూల గ్రామంలోని గురుకుల పాఠశాలలో చదివిన చిన్న నాటి చదువులు...సుదీర్ఘ కాలం తర్వాత బాల్య మిత్రులంతా సముద్ర తీర ప్రాంతంలో ఒక్కటైన సందర్భం...వారందరిలో మరుపురాని అనుభూతిని కల్గించింది. ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం సముద్ర తీర ప్రాంతంలోని చోళా రిసార్ట్లో అర్ధవీడు 2001, 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక ఎంతో ఉత్సాహంగా సాగింది. 25 ఏళ్ల క్రితం కలిపి చదువుకున్న విద్యార్థులు ఒక చోట ఏకం కావడంతో వారి మధ్య ఆనందానికి అవధులు లేకుండాపోయింది. ఒకరుకొకరు అలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఆనంద సాగరంలో మునిగితేలారు. బాల్య మిత్రులతో చదువుకున్న చదువులు, కలిసి తిరిగిన ప్రాంతాలు, చేసిన అల్లరి ఒకరు కొకరు గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. అరకొర టెక్నాలజీ



ఉన్న సమయంలో ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంత మారుమూల గ్రామం అర్ధవీడు గురుకుల పాఠశాలలో చదువుకున్నామని, 25 ఏళ్ళ తరువాత చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం. ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి కమిటీ సభ్యులుగా, నిర్వాహకులుగా వ్యవహరించిన తోటి మిత్రులకు వారి అభినందనలు చెబుతూ భవిష్యత్తులో కూడా ప్రతీ సంవత్సరం మిత్రులంతా కలిసే విధంగా ప్రణాళికలతో ముందుకెళ్తామని కమిటీ సభ్యులు తెలిపారు. చోళ రిసార్ట్లో ఆహార పదార్థాలు, వసతులు చాలా బాగున్నాయని,పర్యాటక ప్రాంతంలో అన్నీ మౌలిక వసతులతో ఇక్కడ ఏర్పాటు చేయడంతో పర్యాటకులు ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ఆనందంగా తీరంలో గడపవచ్చునని పూర్వవిద్యార్థులు తెలిపారు.

## సర్వేరెడ్డిపాలెంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**





గ్రామంలోని అంబేద్కర్ నగర్‌లో 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఐడియాలజి అసోసియేషన్ సర్వేరెడ్డిపాలెం (రిజిస్టర్ నెంబర్ 51/2025 సంఘం) ద్వారా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ పంచాయతీ సెక్రటరీ భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్‌కు నివాళులర్పించి అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అంబేద్కర్ యొక్క ఆశయాలను, స్ఫూర్తిని పొంది వారి మార్గాన్ని అనుసరించి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి సమాజ హితము కోసం అందరూ పాటుపడాల్సిందిగా వారు సూచించారు. ఈ సంఘం ద్వారా భవిష్యత్తులో అనేక సంఘ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థులు, పెద్దలు, ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

## వారం రోజులు పాటు అన్నదాన కార్యక్రమం

### - మాజీ నెట్‌క్యాప్ డైరక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి

**దర్శి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**





దర్శిలోని చలివేంద్రం దగ్గర ఉన్న కాశీనాయన క్షేత్రంలో సానికొమ్ము పెద్ద వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు ప్రముఖ వ్యాపారవేత్త మాజీ నెట్ క్యాప్ డైరక్టర్ సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులు పాటు వచ్చే మంగళవారం వరకు ప్రతి రోజు మూడు పూటలా కాశీ నాయన క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారి కుమారుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కాశీనాయన క్షేత్రానికి అన్నదానానికి సంబంధించిన బియ్యం, కూరగాయాలు, నూనె, పప్పు, గింజలు దానికి సంబంధించిన వస్తువులను కాశినాయన క్షేత్రం నిర్వాహకులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానికొమ్ము తిరుపతిరెడ్డి, తమ్ముడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి - ఎంపీపీ

**ముండ్లమూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ సుంకర సునీత అన్నారు. మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు చేపట్టాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, పంచాయతీ రాజ్ ఏఈ ఎం.వెంకటేశ్వర్లు, సీడీపీఓ సీహెచ్ భారతి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎన్వి రమణ, డీపీఎం సుభాషిణి, తహశీల్దార్ లక్ష్మీ నారాయణ, ఎంపీడీఓ జనార్దన్, వైద్యాధికారి బి.మధు శంకర్, ఎం.జాస్మిన్, పశువైద్యాధికారిణి ఎం.విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## హైవేలపై డీజిల్ దొంగలు చేస్తున్న ఇద్దరు దొంగలు అరెస్టు

**టంగుటూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

టంగుటూరు లారీ యూనియన్ ఆఫీసు వద్ద, తూర్పు నాయుడుపాలెం లారీ యూనియన్ ఆఫీసు వద్ద ఈ నెలలో జరిగిన డీజిల్ దొంగతనం కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివారావు ఆధ్వర్యంలో సింగరాయకొండ సీఐ సీహెచ్ హజరత్తయ్య పర్యవేక్షణలో టంగుటూరి ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, అతని సిబ్బంది ప్రత్యేకమైన చొరువతో ఇద్దరు మెరజోత్ చిన్న హూన్యా నాయక్ తండా గ్రామం, బొల్లాపల్లి మండలం, పల్నాడు జిల్లా, రెండో వ్యక్తి మెరజోత్ హున నాయక్ కేశవారిపేట తండా గ్రామం బొల్లాపల్లి మండలం పల్నాడు జిల్లాకు చెందిన వీరు డీజిల్ దొంగలను మంగళవాం ఉదయం 11.30గంటల సమయంలో టంగుటూరు ఎస్సై అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 220 లీటర్ల డీజిల్‌ను స్వాధీనం చేసుకోవడం అయింది. వారిద్దరిని రిమాండ్ నిమిత్తం హాజరు పరచగా వారికి జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారు.

16-4Pg5exJMWQE.qxd:16-4Pg5exJMWQE.qxd 16/04/25 9:55 PM Page 1



# ఎగుమతులు నిలిపివేసి చైనాషాక్

## ఆందోళనలో అగ్రరాజ్యం



**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా-చైనాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగుతోంది. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యుఎస్ 145 శాతానికి పెంచినట్లు ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతటితో ఆగకుండా తమ దేశంలో లభ్యమయ్యే అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలను యుఎస్‌కు ఎగుమతి చేయడాన్ని ఆపేస్తున్నట్లు బీజింగ్ పేర్కొంది. ఈ ప్రకటనపై అమెరికా స్పందించింది. ఖనిజాల ఎగుమతి విషయంలో చైనా తీసుకున్న నిర్ణయం ఆందోళనకరంగా ఉందని ట్రంప్ ముఖ్య ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన కెవిన్ హసెట్ పేర్కొన్నారు. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల తయారీ రంగంలో ఈ ఖనిజాల అవసరం ఎక్కువగా ఉందన్నారు. డ్రాగన్ నిర్ణయంవల్ల పశ్చిమదేశాల్లో ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్ తయారీ, సెమీ కండక్టర్ల కంపెనీలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని.. వీటిపై డ్రాగన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని తెలిపారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌ల వల్ల 100 శాతం మాంద్యం వస్తుందని తామేమీ అనుకోవట్లేదని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న అరుదైన ఖనిజాల్లో దాదాపు 90 శాతం చైనా నుంచే వెళుతున్నాయి. తాజాగా బీజింగ్ చేపట్టిన చర్యల ప్రభావం కేవలం అమెరికా వరకే పరిమితం కాదు.. అన్ని దేశాలపైనా ఉండనుంది. తొలుత చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను ట్రంప్ 54 శాతం పెంచడంతో కీలక విడిభాగాల ఎగుమతులను చైనా ఆపేసింది. మరోసారి అగ్రరాజ్యం సుంకాలను 145 శాతానికి పెంచడంతో అరుదైన ఖనిజాలు, కీలకమైన లోహాలు, అయస్కాంతాలు, ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేయడం బీజింగ్ నిలిపివేసింది. దీంతోపాటు ఎక్స్‌పోర్ట్ లైసెన్స్‌లను పరిమితం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అమెరికాలోని లాక్‌హీడ్ మార్టిన్, టెస్లా, యాపిల్ వంటి సంస్థలు చాలా ముడిపదార్థాలు కోసం జీబింగ్‌పైనే ఆధారపడుతున్నాయి. అమెరికా ప్రభుత్వం వద్ద రేర్‌ఎర్త్ మినరల్స్ నిల్వలు ఇప్పటికే ఉన్నాయి. కానీ, తమ డిఫెన్స్ కాంట్రాక్టర్లకు సరఫరా చేయడానికి మాత్రం ఇవి సరిపోవు. దీంతో అమెరికా ప్రభుత్వం చైనా చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అయితే సుంకాల విషయంలో చైనాతో పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నట్లు యుఎస్ ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు.



## అజిత్ సినిమా మేకర్స్‌కు ఇళయరాజా నోటీసులు

**చెన్నై, ఏప్రిల్ 15:** కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ఖిగుడ్ బ్యాడ్ అగ్లీ. డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ నెల 10న రిలీజైన సినిమా మంచి టాక్ దక్కించుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద డీసెంట్ వసూళ్లు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో మేకర్స్‌కు షాక్ తగిలింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా మేకర్స్‌కు లీగల్ నోటీసులు పంపారు. గతంలో ఆయన మ్యూజిక్ అందించిన మూడు పాటలను అనుమతి లేకుండా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో వాడుకున్నారని నోటీసుల్లో పేర్కొన్నారు. అందుకుగానూ రూ.5 కోట్ల పరిహారం డిమాండ్ చేశారు. అంతేకాకుండా తక్షణమే సినిమా నుంచి ఆ పాటలను తొలగించి, క్షమాపణ చెప్పాలని కోరారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా గతేడాది ఓ మలయాళ సినిమాకు కూడా ఇళయరాజా లీగల్ నోటీసులు పంపారు. యుత్‌ఫుల్ హిట్‌గా నిలిచిన మంజుమ్మెల్ బాయ్స్ సినిమాలో వాడిన ఓ పాటకు సంబంధించి హక్కులు తనవేనని ఇళయరాజా క్లెయిమ్ చేసుకున్నారు. ఈమేరకు రూ.2కోట్లు పరిహారం డిమాండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంలో మూవీమేకర్స్ రూ.60లక్షలు చెల్లించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది. ఇక భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమాకు ఓవర్సీస్ ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ లభిస్తోంది. రీసెంట్‌గా అక్కడ ఈ సినిమా వన్‌మిలియన్ డాలర్ క్లబ్‌లో చేరిపోయింది. ఈవిషయాన్ని తెలుపుతూ మేకర్స్ పోస్ట్‌చేశారు. కాగా, ఈసినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికేరూ.150కోట్లు వసూలుచేసింది. తమిళనాడులోనే రూ.80 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఇదే వారంలోనే రూ.200కోట్ల క్లబ్‌లో చేరడం పక్కా అని ట్రేడర్స్ అంచనా వేస్తున్నారు.

# అణ్వాయుధాలు వీడకపోతే సైనిక చర్య

## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అణుఒప్పందంపై ఇరాన్‌తో అమెరికా ఒకవైపు చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను మర్చిపోవాలని, లేకపోతే ఆ దేశంలోని అణు స్థావరాలపై సైనిక చర్యకు దిగుతామని పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇరాన్ అణ్వాయుధాలను పూర్తిగా మరిచిపోవాలి.లేదంటే ఆ దేశంలోని అణుస్థావరాలపై సైనిక చర్యకు దిగుతా. న్యూక్లియర్ ఒప్పందానికి మేము వారితో చాలా దగ్గరగా ఉన్నాం. అయితే, ఆ దేశం కావాలనే ఈ ఒప్పందంపై తాత్సారం చేస్తోంది' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇరాన్ తమను మోసం చేస్తున్నట్లు కన్పిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక, న్యూక్లియర్ డీల్‌పై ఇటీవల ఒమన్‌లో తొలి విడత చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన చర్చలు ఈ శనివారం రోమ్‌లో జరగనున్నాయి. ఒమన్‌లో జరిగిన తొలి విడత చర్చలు సజావుగా సాగాయని ఇరాన్‌కు చెందిన మీడియా సంస్థ పేర్కొంది. ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీలు పాల్గొన్నారు. సమావేశానంతరం అరాగ్చీ ఇరాన్ ప్రభుత్వ టివితో మాట్లాడుతూ ఈ విషయంపై మరోసారి సమావేశమవుతామన్నారు. ఈ పరోక్ష సమా వేశంలో చర్చలు కొనసాగించాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయి. అందులో భాగంగానే ఈ శనివారం మరోసారి సమావేశం కానున్నాయి. కాగా ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్న ప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రం గానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అగ్రరాజ్యం వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటి నుంచి ఎన్నో యేళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. పరోక్ష చర్చలకు ఇరాన్ సైతం అంగీకరించింది. అయితే, అణు ఒప్పం దానికి టెహ్రాన్ అంగీకరించకపోతే మాత్రం తీవ్ర పరిణామాలు తప్పవంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# సూడాన్ దాడుల్లో 300మందికి పైగా పౌరులు మృతి



**ఖర్టూమ్, ఏప్రిల్ 15:** ఆఫ్రికా దేశం సుడాన్ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దాడులతో అతలాకుతలమోతోంది. డార్ఫర్ ప్రాంతంలో రెండు రోజులపాటు జరిగిన దాడుల్లో 300 మందికి పైగా పౌరులు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ వెల్లడించింది. గత శుక్ర, శనివారం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్ ప్రాంతంలోని జామ్జామ్, అబూషాక్ క్యాంపులపై దాడులకు పాల్పడ్డాయి. ఈ దాడుల్లో 300 మందికి పైగా పౌరులు మరణించినట్లు ఆఫీస్ ఫర్ ది కోఆర్డినేషన్ ఆఫ్ హ్యూమానిటేరియన్ అఫైర్స్ పేర్కొంది. మృతుల్లో 10 మంది రిలీఫ్ ఇంటర్నేషనల్‌కు చెందిన మానవతా సిబ్బంది కూడా ఉన్నట్లు పేర్కొంది. వాళ్లంతా జామ్జామ్ శిబిరంలోని ఆరోగ్య కేంద్రాల్లో తమ విధుల్లో ఉండగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. మృతుల్లో 23 మంది చిన్నారులు ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ దాడులను యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తీవ్రంగా ఖండించారు. శత్రుత్వాన్ని వెంటనే ముంగిచి పౌరులకు, మానవతా సిబ్బందికి రక్షణ కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు.కాగా, జామ్జామ్ క్యాంపుపై ఆర్ఎస్ఎఫ్ దాడులు కారణంగా గత రెండు రోజుల్లో 60 నుంచి 80 వేల కుటుంబాలను నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి వలస సంస్థ ప్రకటించింది. ఇక 16 వేల మంది పౌరులు జామ్జామ్ శిబిరాన్ని వీడినట్లు తెలుస్తోంది. సుడాన్ అంతర్యుద్ధం రెండేళ్ల కిందట మొదలైంది. 2023 ఏప్రిల్ 15న సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్ ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో ఇరువర్గాల మధ్య దాడులు మొదలయ్యాయి. సుడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ రెండు వర్గాల మధ్య జరిగిన దాడుల్లో 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 29,600 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడులను తీవ్ర స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనఖి అని ఐక్యరాజ్య సమితి అప్పట్లోనే పేర్కొంది. ఈ ఘర్షణల వల్ల దాదాపు కోటి 30 లక్షల మంది సుడాన్ వదిలి పొరుగు దేశాలకు వలస వెళ్లినట్లు ఐక్యరాజ్య సమితి గణాంకాలు చెబుతున్నాయి.



# అయోధ్య గర్భగుడి శిఖరంపై ఎత్తయిన కలశం

**అయోధ్య, ఏప్రిల్ 15:** అయోధ్య రామాలయంలోని గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల ఎత్తైన కలశాన్ని ప్రతిష్ఠించారు. వేద ఆచార్యులు ఈ మహత్తర కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. దీంతో జన్మస్థల సముదాయంలో నిర్మించిన ఆలయాలలో శబ్ద రుషుల ప్రతిష్ఠ కూడా పూర్తైంది. ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న పరకోటలోని 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాన్ని మరికొద్ది రోజుల్లో ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం ఆలయ నిర్మాణ కార్మికులు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.

**గర్భగుడి శిఖరం పని పూర్తి:** బైశాఖి పర్వదినం, డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ జయంతి నాటికి శ్రీరాముడి ఆలయ గర్భగుడి శిఖరం పని పూర్తయిందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. సోమవారం ఉదయం 9.15 గంటలకు కలశ ప్రతిష్ఠ పూజలతో ప్రారంభింభమైందని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు శిఖరంపై కలశ ప్రతిష్ఠ పూర్తైందని వెల్లడించారు. గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల కలశం ఆలయ సముదాయంలోని పరకోట నిర్మిస్తున్న 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాలు ఏర్పాటు చేస్తాం. ఆలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో రామ్ లాల్లా కూర్చుని ఉన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్ ఉంది. 6 ఆలయాలలో దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అంతేకాకుండా సత్య మందిరాలలో విగ్రహాల ప్రతిష్ఠ పూర్తయింది. మిగిలిన శేషావతార్ ఆలయం ఈ ఏడాది పూర్తవుతుందని చంపత్ రాయ్ తెలిపారు.

**రామాలయానికి బెదిరింపులు:** కాగా, అయోధ్య రామాలయానికి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ రావడం వల్ల కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను మరింత పెంచారు. అయితే, దీనిపై ఆలయ అధికారులు, పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక మెయిల్ ఐడీకి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు. ఇటీవల అయోధ్య రామాల యంలో శ్రీరామనవమి వేడుకలు గ్రాండ్‌గా జరిగాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి కావడం వల్ల సంబరాలు అంబరాన్నంటాయి. రామయ్య దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై సూర్యతిలకం చూసి భక్తులు తన్మయత్వం చెందారు.



# పాకిస్థాన్‌పై బలోచ్ తిరుగుబాటుదారుల పంజా

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 15:** భద్రతా బలగాలను తీసుకెళుతున్న వాహనమే లక్ష్యంగా మంగళవారం పాకిస్థాన్‌లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ముగ్గురు భద్రతాధికారులు మరణించగా మరో 18 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో వాయువ్య పాకిస్థాన్‌లో ఇద్దరు పోలియో వర్కర్లను కిడ్నాప్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని మస్టంగ్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది వాహనంపై తొలిసారి దాడి జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి షహిద్ రిండ్ వెల్లడించారు. దీనిలో ది బలోచిస్థాన్ కానిస్టేబుళ్ల బృందం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ బృందం కలాత్ నుంచి తిరిగివస్తుండగా వేర్పాటువాదులు గురిపెట్టినట్లు వెల్లడించారు. ఈ దాడికి ఐఇడిని వాడినట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు ఏ గ్రూప్ ఈ దాడికి బాధ్యత వహించలేదు. దాడి జరిగిన సమయంలో వాహనంలో 40 మంది పోలీసులు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని క్వెట్టాకు తరలించగా.. స్వల్పగాయాలతో బయటపడిన వారిని స్థానిక వైద్యశాలలో చేర్చారు. ఈ దాడిని పాక్ అధ్యక్షుడు జర్దారీ, ప్రధాని హెహబాజ్ షరీఫ్ ఖండించారు. ఉగ్రవాదులపై యుద్ధం ఆగదని ఈ సందర్భంగా షరీఫ్ వెల్లడించారు. గత నెలలో బలోచిస్థాన్‌లో భద్రతా దళాలను తరలిస్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలునే వేర్పాటువాదులు హైజాక్ చేశారు. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతం క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలు మార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీ స్థాయిలో కాల్పులు జరిపారు. ఈ సందర్భంగా వారు దాదాపు 182 మంది బందీలను పట్టుకోవడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొన్ని గంటల పాటు పాక్ దళాలు శ్రమించి చివరికి రైలును స్వాధీనం చేసుకొన్నారు. పాకిస్థాన్‌లోని దాదాపు 44 శాతం భూభాగం తన సొంతమైన బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. కోటిన్నర జనాభా గల ఈ పర్వత రాష్ట్రంలో మాత్రం అత్యధిక పేదరికం ఉంది. ప్రత్యేక దేశంలో ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

# శిశు అక్రమరవాణా చేస్తే ఆసుపత్రుల లైసెన్స్ రద్దు

## సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** నవజాత శిశువుల అక్రమ రవాణా కేసుల విషయంలో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం కనబరుస్తున్న తీరుపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏ ఆసుపత్రిలో అయినా చిన్నారుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే వెంటనే లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సంబంధిత అధికారులతోపాటు ప్రభుత్వానికి మంగళవారం కఠిన మార్గదర్శకాలు నిర్దేశించింది. ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఓ ఆసుపత్రిలో నవజాత శిశువు అపహరణకు గురయ్యాడు. దీంతో వెంటనే ఆ చిన్నారి తల్లి దండ్రులు పోలీసులను ఆశ్రయించారు. అప్పటికే గుర్తు తెలియని వ్యక్తి ఆ చిన్నారిని విక్రయించాడు. అయితే నిందితుడిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా, అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించిన దంపతులకు నిరాశే మిగిలింది. కేసునుపై విచారించిన న్యాయస్థానం నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. దీంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ బాధితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ కేసును సుప్రీంకోర్టు విచారించింది. చిన్నారుల అక్రమ రవాణా కేసులపై యూపీ ప్రభుత్వ తీరు, నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన అలహాబాద్ హైకోర్టుపై సీరియస్ అయింది. అక్రమ రవాణా పెండింగ్ కేసులకు సంబంధించి విచారణ ఎలా కొనసాగుతోందో తెలియజేయాలని దేశవ్యాప్తంగా హైకోర్టులను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నిందితుడి బెయిల్ రద్దు చేసింది.

**విచారణ ఆరు నెలల్లోపు పూర్తి కావాలి:** ఇలాంటి కేసులకు సంబంధించిన విచారణను 6 నెలలలోపు పూర్తిచేయాలని, రోజూవారీ విచారణను కూడా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. కుమారుడిని పొందేందుకు ఆశపడిన నిందితుడు, రూ.4 లక్షలకు చిన్నారిని పొందాడని వ్యాఖ్యానించింది. ఒకవేళ నిజంగా బిడ్డ కావాలని అనుకుంటే అక్రమ రవాణా చేసేవారిని సంప్రదించాల్సింది కాదని పేర్కొంది. ఆ చిన్నారిని దొంగతనం చేసి తనకు అందించారనే విషయం నిందితుడికి బాగా తెలుసని చెప్పింది. ఇలాంటివారు సమాజానికి ముప్పు అని వ్యాఖ్యానించింది. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని ధర్మాసనం తెలిపింది.

# 14యేళ్లుగా మోడీకోసం పాదరక్షలు వేసుకోని కశ్యప్ అభిమానికి స్వయంగా బూట్లు ఇచ్చిన ప్రధాని మోడీ



**హర్యానా, ఏప్రిల్ 15:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హరియాణా పర్యటనలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. మోదీ ప్రధాని కావాలని, ఆయన్ను కలిసిన తర్వాతే పాదరక్షలు ధరిస్తానంటూ 14ఏళ్ల క్రితం ప్రతిజ్ఞ చేసిన రామ్‌పాల్ కశ్యప్ అనే అభిమానినికలిశారు. దీంతో ఆ అభి మానికి బూట్లు గిఫ్ట్‌గా అందజేసిన ప్రధాని మోదీ వాటిని తొడుక్కొనేందుకూ సాయం చేశారు. యమునానగర్‌లో కైతాల్‌కు చెందిన రామ్‌పాల్ కశ్యప్‌ని కలిశాను. నేను ప్రధానమంత్రి అయిన తర్వాతే పాదరక్షలు ధరిస్తానని అతడు 14 ఏళ్ల క్రితం ప్రతిజ్ఞ చేశారు. ఈరోజు ఆయన వచ్చి నన్ను కలిశారు. ఇలాంటి వ్యక్తుల ఆప్యాయత, ప్రేమను అంగీకరిస్తాను. కానీ, దయచేసి సామాజిక కృషి, దేశ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టండి" అని ప్రధానమంత్రి సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో వీడియోను షేర్ చేసుకున్నారు.14 ఏళ్లుగా తాను పాదరక్షలు లేకుండానే ఉన్నట్లు కశ్యప్ మోదీకి తెలిపారు. ఆ తర్వాత బూడిద రంగులో ఉన్న స్పోర్ట్స్ షూ ఆయనకు అందజేశారు. భవిష్య త్తులో ఇలా చేయొద్దని కశ్యప్‌కు ప్రధాని సూచించారు.

# మళ్లీ మా నాన్నే బీహార్ ముఖ్యమంత్రి: నిషాంత్‌కుమార్

**పాట్నా, ఏప్రిల్ 15:** ఈ యేడాది చివరలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున సిఎం అభ్యర్థి ఎవరనే విషయంలో విపక్షాల వాదనలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తనయుడు నిషాంత్‌కుమార్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఎన్డీయే తరఫున తన తండ్రే సిఎం అభ్యర్థి అని, నితీష్ నాయకత్వంలోనే ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పాట్నాలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమిలో నితీష్ కుమార్ నాయకత్వాన్ని కేంద్రమంత్రి అమిత్‌షా, బీహార్ బిజెపి అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి కూడా ధ్రువీకరించారని చెప్పారు. ఎన్నికల తర్వాత నితీష్‌కుమార్‌ను తప్పిస్తారంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై నిషాంత్ స్పందిస్తూ.. 'ఆయన సిఎం ఎందుకు కాకూడదు? అమిత్‌షా చెప్పారు. సామ్రాట్ చెప్పారు. దానిపై ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. నితీష్‌కుమార్ ఆరోగ్యంపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా నిషాంత్ కొట్టివేశారు.

# జెనీవాలో వేలానికి గోల్కొండ నీలివజ్రం



**జెనీవా, ఏప్రిల్ 14:** ఒకనాటి గోల్కొండ రాజ్యంలోని వజ్రాల గనుల్లో దొరికిన అరుదైన 'గోల్కొండనీలి'వజ్రం' వేలానికి రానుంది. ప్రఖ్యాత క్రిస్టీస్ సంస్థ స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మే 14వ తేదీన ఈ వజ్రాన్ని విక్రయించనుంది. రాచ వారసత్వం, విభిన్నమైన నీలిరంగులో, 23.24 కేరట్ల పరిమాణంతో ఉండటంతో 'గోల్కొండ బ్లూ'కు మంచి ధర పలుకుతుందని క్రిస్టీస్ సంస్థ ప్రతినిధి రాహుల్ కడాకియా తెలిపారు. ప్రస్తుతం ఒక ఉంగరానికి అమర్చి ఉన్న ఈ వజ్రానికి రూ.300 కోట్ల నుంచి రూ.430 కోట్ల వరకు పలుకుతుందని అంచనా వేస్తున్నట్టు వెల్లడించారు. 'గోల్కొండ బ్లూ' వజ్రం గురించి తెలిసిన చరిత్ర ప్రకారం.. మొదట్లో అది ఇండోర్ రాజు మహారాజా యశ్వంత్‌రావు హోల్కర్2 వద్ద ఉండేది. 1923 సమయంలో చేతికి ధరించే బ్రాస్‌లెట్‌లో ఈ వజ్రాన్ని పొదిగారు. తర్వాత ఇండోర్ పియర్స్‌గా పిలిచే మరో రెండు వజ్రాలతో కలిపి 'గోల్కొండ బ్లూ'ను మహారాణి ధరించే నెక్లెస్‌లో అమర్చారు. ఆ కాలంలో ఇండోర్‌కు వచ్చిన ఫ్రెంచ్ చిత్రకారుడు బెర్నార్డ్ బౌటెట్ గీసిన చిత్రంలో మహారాణి ఈ నెక్లెస్‌ను ధరించి ఉండటం గమనార్హం. 1947లో నాటి ప్రఖ్యాత ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్‌స్టన్ చేతికి 'గోల్కొండ బ్లూ' వజ్రం చేరింది. తర్వాత బరోడా మహారాజు దాన్నికొనుగోలు చేశారు. కొంతకాలం అనంతరం మళ్లీ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లి పోయింది. తాజాగా జెనీవాలోని ఫోర్ సీజన్స్ హోటల్‌లో వేలం వేయనున్నారు. సాధారణంగా స్వచ్ఛమైన నీలంరంగులో ఉండే వజ్రాలకు డిమాండ్ ఎక్కువ. ఇంతకు ముందు 14.62 కేరట్ల 'ఓపెన్‌హైమర్ బ్లూ' వజ్రం ఏకంగా రూ.495 కోట్లకు అమ్ముడవడం గమనార్హం.

# వీసాల రద్దుపై కోర్టును ఆశ్రయించిన విదేశీ విద్యార్థులు

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా విదేశాంగ శాఖ వీసాలు రద్దు చేయటాన్ని సవాల్ చేస్తూ పలువురు విదేశీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేక పోతున్నామని, తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు సహా మేరీల్యాండ్, ఒహియో స్టేట్ వంటి ప్రఖ్యాత ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్య అభ్యసిస్తున్న విదేశీ విద్యార్థులు కోర్టును ఆశ్రయించిన వారిలో ఉన్నారు. హమాస్‌కు మద్దతుగా జరిగిన క్యాంపస్ ఆందోళనల్లో పాల్గొన్నారంటూ కొందరు విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ సర్కార్ రద్దు చేసింది. అయితే ఆందోళనల్లో పాల్గొనని విద్యార్థుల వీసాలు కూడా రద్దయినట్లు కళాశాలలు పేర్కొంటున్నాయి. కొందరు విద్యార్థులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినందుకు వీసా రద్దు చేసినట్లు చెప్తుండగా, మరికొందరి విషయంలో అధికారులు సరైన కారణాలు చెప్పటం లేదని బాధితులు కోర్టుకు విన్నవించారు. ఇలాంటి కారణాలతో వీసాలు రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి లేదని విద్యార్థులు వాదిస్తున్నారు. క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన విద్యార్థులతోపాటు, అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని కూడా ట్రంప్ సర్కార్ దేశంవిడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది. తరువాత పలు యూనివర్సిటీ విద్యా ర్థుల వీసాలను కూడా రద్దు చేసింది. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను, హమాస్ లాంటి ఉగ్రవాద సంస్థలకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. ఇప్పుడు అన్నంత పని చేశారు.

**విద్యార్థి వీసాలు ఎలా పని చేస్తాయి?**

అమెరికాలో విద్య అభ్యసించాలంటే విదేశీ విద్యార్థులు ఎఫ్1 వీసా తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం అమెరికాలోని ఓ విద్యా సంస్థలో ప్రవేశం పొందిన తరువాత, విద్యార్థులు అమెరికా రాయబార కార్యాలయంలో లేదా విదేశాల్లోని కాన్సులేట్‌ల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అక్కడ వారిని ఇంటర్వ్యూ చేసి, అన్ని అర్హతలు ఉంటే ఎఫ్1 వీసాను జారీ చేస్తారు. అయితే ఇలా ఎఫ్1 వీసా పొందాలంటే, విద్యార్థులు తమ చదువుకయ్యే ఆర్థిక వనరులు తమ దగ్గర ఉన్నాయని నిరూపించుకోవాలి. అలాగే వాళ్ల అకడమిక్స్ చాలా బాగుండాలి. ఈ ఎంట్రీ వీసాలను స్టేట్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తూ ఉంటుంది. ఎప్పుడైతే విదేశీ విద్యార్థులు అమెరికాలో అడుగుపెడతారో, అప్పటి నుంచి వారి కార్యకలాపాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్‌సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేసే స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ పర్యవేక్షిస్తుంది. అయితే ఇటీవలి కాలంలో, ఈ హోంల్యాండ్ సెక్యూరిటీ తన డేటా బేస్ నుంచి పలువురు విదేశీ విద్యార్థుల చట్టపరమైన నివాస స్థితిని తొలగించింది. దీనితో ఆ విద్యార్థులు అమెరికాలో చదువుకోవడానికి వీలులేకుండా పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇప్పుడు ఆ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.



# తమిళనాడు స్వయంప్రతిపత్తిపై ప్రత్యేక కమిటీ



**చెన్నై ఏప్రిల్ 15:** గవర్నర్ ఆర్‌ఎన్ రవితో విభేదాలు కొనసాగుతున్న నేప థ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయం ప్రతిపత్తి కోసం చర్యలను సిఫార్సు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈమేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రక టన చేశారు. రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని వివరంగా పరిశీలిస్తుంది. జనవరి 2026లో తన మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఈ కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. సిఫార్సులతో కూడిన తుది నివే దికను ఈ కమిటీ రెండేళ్లలో సమర్పించనున్నట్లు స్టాలిన్ తెలిపారు.

# రాష్ట్రంలో మొత్తం 16 మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

**విజయవాడ,ఏప్రిల్ 15.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొత్తం 16 మంది డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కుంచే జ్ఞానవేణిని ఎస్‌డీసీ, ఎన్‌హెచ్ 16, విశాఖపట్నంగా నియమించింది. ఎం రామ సుబ్బయ్యను ఎస్‌డీసీ, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, సత్య సాయి జిల్లా. కె. భవానీని పశ్చిమ గోదావరి జిల్లాలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. కె. ఉమారాణి, వైఎస్ఆర్ కడప జిల్లాలోని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. బి. నారాయణ.. కృష్ణా జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. టి. చిరంజీవిని.. కర్నూలు జిల్లా హైసింగ్ పీడీగా నియమించింది. డి. హుస్సేన్ సాహెచ్, నెల్లూరు జిల్లా టీజీపీ హౌసింగ్, స్పెషల్ కలెక్టర్‌గా నియమించింది. జి. మమ్మి.. కాకినాడ జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎంగా నియమించింది. పి.రామాంజనమ్మ.. వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్‌డీసీ, కేఆర్ఆర్‌సీగా నియమించింది. జి సువర్ణమ్మ. తిరుపతి టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్‌గా నియమించారు. టి. సవరమ్మ..విజయనగరంలోని చీపురుపల్లిలో తోటపల్లి బ్యారేజ్ యూనిట్ 2 ఎస్‌డీసీగా నియమించింది. కే. శ్రీనివాస్, గుంటూరు ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా..జిల్లేపల్లి మాధవిని విశాఖపట్నం జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నియమించింది.బి. లీలా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పేరాజంపేట బదిలీ చేశారు.శ్రీ పి. వెంకట రమణను తిశ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ జనరల్ మేనేజర్‌గా నియమించారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీ టి. వెంకట సునీలు టిటిడి డిప్యూటీ ఈఓగా నియమించారు.

# ప్రపంచ ఆహార పథకంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య ఒప్పందం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆహార పథకం తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భాగస్వామ్య ఒప్పందం కుదిరింది.మంగళవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆహార పథకం సంస్థతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వ్యవసాయ వాతావరణ మార్పులు ,వాటిని తట్టుకునే వివిధ అంశాలపై కీలకంగా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు శ్రీలంక మరియు భారతదేశం లోని ప్రాంతీయ వ్యవసాయ పరిస్థితులకు అనుగుణమైన వాతావరణ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక పై ఒప్పంద పత్రం ను మార్చుకున్నారు . ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ,రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒప్పంద పత్రం లపై సంతకాలు చేశారు. ఈ పథకాన్ని మన దేశములో ఆంధ్ర ప్రదేశ్,ఒడిశా మరియు తమిళ నాడు రాష్ట్రములో 5 సంవత్సరముల వరకు అమలు పరచడం జరుగుతుంది . సన్న ,చిన్న కారు ,మహిళా రైతులను వ్యవసాయ రంగములో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన స్థానిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిస్తూ , ఆ పరిస్థితులను తట్టుకుని వారిని బలోపేతం చేయడం పథక ఉద్దేశము అని తెలిపారు. మన రాష్ట్రములో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యములో మొట్ట మొదటగా వైఎస్ఆర్ కడప జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మరియు ఆహార పథకం భాగస్వాయంతో అమలు పరచడం జరుగుతుంది. ఈ పథక డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ మాట్లాడుతూ ,ఈ పథకం ద్వారా అమలు పరిచే విధానాల వల్ల సన్న ,చిన్న ,మహిళా రైతులు తీవ్రంగా మారుతున్న వ్యవసాయ వాతావరణ పరిస్థితులకు తట్టుకుని సుస్థిర వ్యవసాయం సాధించే దిశగా వారిని బలోపేతం చేయడానికి దోహదపడుతుంది అని తెలిపారు .



:ప్రపంచ ఆహార పథకం డైరెక్టర్ ఎలిజబెత్ ఫెయిరీ,రాష్ట్ర వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

బుడితి రాజశేఖర్ ఐఏఎస్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల చిన్న రైతులకు వారి ప్రాంతాలకు అనుగుణమైన స్థానిక సమాచార సూచనలను పొందటం వల్ల ఎప్పటికప్పుడు

మార్పులు చేసుకుంటూ ,వాతావరణ వ్యతిరేక పరిస్థితులనుండి పంటలను రక్షించుకునే అవకాశం వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీవీ చలపతి రావు ఐఎఫ్ఎస్,రాష్ట్ర చీఫ్ ఫారెస్ట్ అధికారి ,అటవీ శాఖ; డాక్టర్ శారద జయలక్ష్మీ ,వైస్ ఛాన్సలర్,ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం,డాక్టర్ సుదర్శన్ మాయసేన్ ,

ఆహార పథక కోఆర్డినేటర్ ,బి రామా రావు ఐఏఎస్,రైతు సాధికార సంస్థ ,కరుణ సాగర్వ,వాతావరణ శాఖ,వివి విజయ లక్ష్మీ , డి హరిబాబు చౌదరి వ్యవసాయ శాఖ నుండి పాల్గొన్నారు.

## సమాచార, పౌరసంబంధాల సంచాలకులు హిమాన్షు శుక్లా ఔదార్యం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**.కర్నూలు జిల్లా మంత్రాలయం కు చెందిన కుటుంబం ఒక సమస్యతో ఏపీ సచివాలయానికి వచ్చింది.తమ సమస్యను ఎవ్వరికి వివరించాల్లో తెలియక అయోమంలో అక్కడే ఆ కుటుంబసభ్యులు.అటుగా వచ్చిన సమాచార, పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా. చేసి,వారెందుకు వచ్చారో దగ్గరకు వెళ్ళి అడిగారు.వారు తమ సమస్యను ఆయనకు వివరించారు.వెంటనే ఆ జిల్లా కలెక్టర్ తో హిమాన్షు శుక్లా తక్షణమే ఫోన్‌లో మాట్టాడారు. వారి ముందే సమస్యను పరిష్కరించారు.. అది ఆయన సమస్యపై స్పందించే తీరుకు సమస్య పట్ల చిత్తశుద్ధికి ఈ సంఘటన నిదర్శనం. నిత్యం వందలాది మంది తమ సమస్యల పరిష్కారానికి నాయకులు, అధికారుల దగ్గరకు వస్తుంటారు. అయితే ఇక్కడ పేద దంపతులు తమ సమస్య పరిష్కారానికి కూడా వచ్చారు. అయితే వారికి లోపలికి ఎలా వెళ్లాలో తెలియదు.. ఎవరిని కలవాలో తెలియదు.. మామూలుగా అయితే అధికారులు తమ పనిఒత్తిడి వల్ల సహజంగా ఎవ్వర్నీ పట్టించుకోరు.. అయితే సహజంగానే ప్రజా సమస్యల శుక్లా స్పందిస్తారు.ఈ రోజు అదే జరిగింది. తమ సమస్యను తమ సమస్యగా భావించి వారు ఎక్కడ నుంచి వచ్చారో తెలుసుకుని సమస్య పరిష్కారంలో తన వంతు చేసి పరిష్కరించిన హిమాన్షుకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## అరవింద్ పనగరియాకు మంత్రి పయ్యావుల ఘనస్వాగతం

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** 16 వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ అరవింద్ పనగరియా,ఇతర సభ్యులకు విజయవాడకు మంగళవారం రాత్రి చేరుకున్నారు.వారికి విజయవాడ(గన్నవరం)ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈరోజు రాత్రి వారు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో బసచేస్తారు.బుధవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తారు.సీఎం చంద్రబాబు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో వారు పలు అంశాలపై చర్చిస్తారు.

రాష్ట్రంలో ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి నాలుగు రోజుల పాటు పర్యటించనున్న ఫైనాన్స్ కమిషన్ బృందం.

నాలుగు రోజుల పర్యటనలో విజయవాడ, తిరుపతి నగరాల్లో పర్యటించనున్న పనగారియా బృందం.

## అంబేద్కర్ విగ్రహానికి అవమానం

### బాబా సాహెబ్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులు

**దళిత సంఘాలు నిరసన - సంఘటన ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ బిందు మాధవ్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఏప్రిల్ 15 ప్రభాతవార్త** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న శుభతరంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన సంఘటన చోటుచేసుకుంది.సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించి ఆందోళనకారులతో చర్చించారు. దీనికి సంబంధించి స్థానికులు అన్నవరం పోలీసులు తెలిపినవరాల ప్రకారం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ లోగల శంఖవరం గ్రామంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి అవమానపరిచారు. అంబేద్కర్ మెడలో చెప్పులు దండను ఉదయం గమనించిన స్థానికులు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు. చేశారు దీంతో భారీ ఎత్తున దళిత సంఘాల నేతలు గ్రామాని చేరుకుని రహదారిపై ఆందోళన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న అడ్మిన్ ఎస్ పి భాస్కరరావు పోలీసు బలగాలతో సంఘటన ప్రాంతాన్ని చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో పలు ప్రాంతాల నుంచి వచ్చే దళిత సంఘాల నేతలను నిలిపివేశారు సాయంత్రం సంఘటన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించి ఆందోళనకాలతో చర్చించారు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సీసీ ఫుటేజ్ ఆధారంగా 24 గంటల్లో నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని ఎవరు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని ఇప్పటికే విస్తృతంగా పోలీసు బలగాలు గాలిస్తున్నాయని దళితుల్లో 20 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు . సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని గుర్తించిన వారికి తగిన పారితోషకం ఇవ్వడం జరుగుతుందని పోలీసులు ప్రకటించారు నిందితులు దొరికేవరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు అడ్మిన్ ఎస్పీ భాస్కరరావు శంకవరంలో ఉంటారని తెలిపారు.

# రాష్ట్రానికి ఈ ఏడాది వానలు ఎక్కువే , మరో మూడు నెలలు ఎండలు ఎక్కువే-ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:**భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి వార్త తెలిపింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను విడుదల చేసింది.ము ఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు వాన తాకిడి ఎక్కువగా ఉందని వివరించారు. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. “జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు“ అని ఆయన తెలిపారు. “ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు“ అని మృత్యుంజయ్ మోహపాత్ర చెప్పారు. ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం. నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షాకాలం(నాలుగు నెలల కాలం)లో వర్షాలు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి.

# ప్రపంచానికి అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత!

## - రైల్వేలో అధికారికంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 15,ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డిఆర్ఎం సుధాకర్‌లు పేర్కొన్నారు. రైల్వే బోర్డు ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఆడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పరిస్థితుల్లో ఆనాడు అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్,ప్రభుతులు ఎదుర్కొన్న కష్టాల ఫలితమే నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సమావేశంలో రైల్వే అధికారులు హెచ్ఎల్ఎన్ ప్రసాద్,మధుసూదనరావు,జి వాలి, యల్లయ్య,శ్రావణ్ కుమార్,మణికంఠ, అభిరామ్,సుదర్శన్‌రెడ్డి,మంగాచార్యులు,యం విజయకుమార్,ఎస్‌సి,ఎస్‌టి అసోసియేషన్ డివిజనల్ కార్యదర్శి మురళీకృష్ణ,కార్మిక సంఘాల నాయకులు ప్రభాకర్,యస్ విజయకుమార్,మల్లికార్జున,వెటరన్ నాయకులు జి రాముడు,రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,అధికారులు పాల్గొన్నారు.



# అసత్య ప్రచారంతో అశాంతిని రెచ్చగొట్టాలని చూస్తున్నారు: మంత్రి అనిత

## అరాచశక్తులను నిర్ధాక్షిణ్యంగా అణచివేస్తాం

## రెల్లి కులస్తులకు ఒక శాతం రిజర్వేషన్

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి: సమాన, స్వేచ్ఛ హక్కులు, అవకాశాలను కల్పించమే ప్రభుత్వం లక్ష్యమనిరెల్లి కులస్థులకు కూడా 1శాతం** రిజర్వేషన్ కల్పించామని ఏపీ అంతరంగిక(హోం) మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు.రాష్ట్రంలో అసత్య ప్రచారంతో అశాంతిని రెచ్చగొట్టాలని కొన్ని అరాచకశక్తులు ప్రయత్నిస్తున్నామన్నారు.అటువంటి శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామన్నారు.మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ అన్ని ఉపకులాలకు సమాన అవకాశాలు కల్పించడంపై దృష్టిఎట్టామన్నారు.తేదీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జల వనరులు,సాంఘిక సంక్షేమం,హోం,పర్యాటక శాఖల మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, వంగలపూడి అనిత,కందుల దుర్గేశ్ లు మీడియాకు వివరించారు సమాజంలో వివిధ ఉప కులాల మధ్య ఏకీకృత మరియు సమానమైన పురోగతి కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల మధ్య ఉపవర్గీకరణను అమలు చేయటానికి సాంఘిక సంక్షేమ శాఖ చేసిన ముసాయిదా ఆర్డినెన్స్ ప్రతిపాదనకు రాష్ట్ర మండలి ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను అమలు చేయడానికి చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆర్డినెన్స్ కు ఆమోదం లభించింది. సమాజంలో అన్ని షెడ్యూల్డ్ కులాల వర్గాల ఏకీకృత మరియు సమాన ప్రగతిని నిర్ధారించడమే ఈఆర్డినెన్స్ ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 59 షెడ్యూల్డ్ కులాలను జనాభా,వెనుకబాటుతనం మరియు సామాజిక సమైక్యతల ఆధారంగా మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఈ మూడు కేటగిరీలకు రిజర్వేషన్ల శాతం క్రింది విధంగా నిర్ణయించబడింది: గ్రూప్। (12 కులాలు) 1శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు.తిరుపతి అనేది పవిత్ర స్థలం..సున్నితమైన అంశంతిరుమల తిరుపతి దేవస్థానంగా గతంలో చైర్మన్ గా చేసి రాజకీయాలు చేస్తుండడం దుర్మార్గం అన్నారు.మత ఘర్షణలు, శాంతిభద్రతలను దెబ్బతీయాలనేదే విపక్షాల కుట్ర అన్నారు.టీటీడీపై బురదజల్లి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని యత్నించారుగతంలో పింక్ డైమండ్‌పైనా ఇలాగే దుష్ప్రచారం చేశారు పాస్టర్ ప్రవీణ్ మృతిపైనా తప్పుడు ప్రచారం చేశారురాష్ట్రంలో మతకలహాలు సృష్టించాలని వైసీపీ ప్రయత్నిస్తోందిశాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు కుయుక్తులు పన్నుతున్నారుసిట్ విచారణ పూర్తి చేస్తాం.. బాధ్యులపై చర్యలు తప్పవుఆర్కియాలజీ డిపార్ట్మెంట్ లేదన్నా పింక్ డైమండ్‌పై విషప్రచారం టీటీడీ, గోశాలపై ఈవో శ్యామలారావు నిజాలు వెల్లడించారుఅనంతపురం హెలికాప్టర్ ఘటనపైనా అలాగే అబద్ధాలు చెప్పారు, అసత్య కథనాలు రాశారు1100 మందితో జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పించామని చెబితే మోహరింపు అని ఒక పత్రిక రాసిందిప్రవీణ్ పగడాల

ఘటనను కూడా మత ఘర్షణలకోసం శతవిధాల ప్రయత్నించారునిజాలు చెప్పడం, వాస్తవాలను వెల్లడించడానికే ప్రభుత్వం చాలా బ్యాలెన్స్‌గా వ్యవహరించింది నరసన్నపేటలోని టెంపుల్ దగ్గర జీసస్ వాక్యాలు రాయించారు..చర్చి దగ్గర జై శ్రీరామ్ అని రాయించారుజగన్ లాంటి ఒక క్రిమినల్ రాజకీయాల్లో ఉంటే ఎలా ఉంటుందనడానికి జరుగుతున్న పరిణామాలే నిదర్శనంజగన్ గ్యాంగ్ అరాచకాలను ఎదుర్కొని నిజాలు ప్రజల ముందుంచేందుకు అప్రమత్తంగా ఉన్నాం.

# విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**- ఘనంగా జేఆర్‌సి-లైఫ్ స్కిల్స్ విద్యాసంస్థల విద్యార్థుల అభినందనోత్సవం**

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేందుకు చదువులతోపాటు సగటు పౌరులుగా సామాజిక-రాజకీయ పరిణామాలను అవగాహన చేసుకుని రాష్ట్ర-దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి విద్యార్థుల అభినందనోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఏ రాజగోపాల్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో పలు గ్రూపుల్లో ప్రతిభ ప్రదర్శిస్తూ విద్యార్థులు రాష్ట్ర, పట్టణస్థాయిల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు, వారి తలిదండ్రుల అభినందిస్తూ సత్కరించారు. జెఆర్‌సి పూర్వ విద్యార్థి టి శ్రీధృతి స్పెయిన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఎక్స్‌పోలో ద్వితీయ బహుమతి సాధించి 5 వేల యూరోల క్యాష్ ప్రైజ్ గెలుచుకున్న సందర్భాన్ని అభినందిస్తూ సభలో ధృతిని ఘనంగా సన్మానించారు. అలాగే మరొక పూర్వ విద్యార్థిని కె నాగిని సిఎంఏ పరీక్షల్లో ఆల్ ఇండియా 12వ ర్యాంక్, సిఏ ఇంటర్‌లో ఆల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించటాన్ని ప్రశంసిస్తూ సత్కరించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట ఖ్యాతిని విద్యార్థులు ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి అబ్బులు, వైస్‌ప్రిన్సిపాల్ కెవిన్ రమేష్, లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ కాలేజీప్రిన్సిపాల్ టివి రాజు, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, కమిటి సభ్యులు అప్పన ఉదయభాస్కర్ అధ్యాపకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్ర-జిల్లా-నియోజకవర్గ స్థాయిల్లో ఆల్‌టైమ్ రికార్డులతో నూతన శకాన్ని ఆవిష్కరిస్తుండటం అభినందనీయమని జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్



లైఫ్ స్కిల్స్ ర్యాంకర్లను అభినందిస్తూ జ్ఞాపికాలు బహూకరిస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, జెఆర్‌సి విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు.

ప్రశంశించారు. ఈసందర్భంగా మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ సంప్రదాయక కోర్సుల కంటే వృత్తి విద్యా కోర్సుల ద్వారా సత్వర ఉద్యోగ, ఉపాధులు పొందవచ్చునన్నారు. ఎవరైతే ఎక్కువ ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందుతారో వారు వృత్తి విద్యా ఉన్నత శిఖరాలను అధిగమిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు ప్రకటించిన ఒకేషనల్ సీనియర్, జూనియర్ ఇంటర్ ఫలితాల్లో లైఫ్‌స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మరోకసారి తమ రికార్డులను తామే అధిగమిస్తూ రాష్ట్రస్థాయిలో సెకండ్, జిల్లాస్థాయిలో ఫస్ట్, నియోజకవర్గస్థాయిలో ఆల్‌టైమ్ ఫస్ట్ రికార్డులు సొంతం చేసుకోవటం సామాన్యమైన ప్రతిభ కాదని హర్షం వ్యక్తంచేశారు. రికార్డులు సృష్టించిన పి రాణి, పి సుస్మిత, కె శైలజ, యు క్రాంతితేజ, జూనియర్ ఇంటర్ ఒకేషనల్ ఫలితాల్లో ఇ చైతన్య, డి త్రివేణి, యు ఉమామహేశ్వరకి, ఎల్ భువనేశ్వరీలను వారి తలిదండ్రులను, ప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు ఆర్ నరసింహారావు, కొత్తమాసు మల్లిఖార్జునరావు, జల్లా తిరుపతిరావు, పెనుగొండ వెంకటరాజీవ్, వంగరి వెంకటలక్ష్మి క్రనారాయణ, పెనుగొండ సతీష్, జూటూరి అబ్బులు, కెవి రమేష్ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి,అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి -మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమనిఇ , గతంలో ఎన్నడూ లేనంతగా బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించారని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో బీసీలకిచ్చిన ప్రతి హామీని నెరవేరేస్తున్నామని, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బీసీ కులాలకు చెందిన వివిధ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల మేలుకు సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుంచి బీసీ కులాల అభ్యున్నతికి నిధులు కేటాయిస్తూ వస్తున్నారన్నారు. 202425 బడ్జెట్లో ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు రూ.39,007 కోట్లు, 202526 బడ్జెట్ లో బీసీలకు రూ.48 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒకవైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే మరోవైపు అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టారన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయా కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత మీదేనంటే మంత్రి సవిత స్పష్టంచేశారు.. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు.

# పెళ్లయిన రెండు నెలలకు పుట్టింటికి వచ్చి మృతదేహమైన యువతి

**- పరువు హత్యకు పాల్పడ్డారని భర్తతరపు బంధువులు ఆరోపణ**

**చిత్తూరు, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రేమించి పెళ్ళి చేసుకోవడమే ఆ యువతికి శాపంగా మారింది. ఇంట్లో పెళ్ళి కుదిర్చిన అబ్బాయిని కాదని ఇంట్లో నుండి పారిపోయి ప్రేమించిన అబ్బాయిని పెళ్ళి చేసుకుని రెండు నెలల అనంతరం పుట్టింటికి వచ్చిన ఆ పెళ్ళికుతూరు తిరిగి అత్తారింటికి వెళ్ళకుండా పరలోకంకు వెళ్ళిపోయింది. ఇతర కులానికి చెందిన వాడిని పెళ్ళి చేసుకోవడంతో పుట్టింటి వారి వేధింపులు తాళలేక నూతన వధువు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఓ వైపు, పుట్టింటి వారే పరువు హత్య చేశారని పెళ్ళికుమారుడి బంధువులు మరోవైపు ఆరోపణలు చేస్తుండటంతో అసలు ఏం జరిగిందనే విషయాలను పోలీసులు నిర్ధారించాల్సివుంది. చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ కాలనీలో చోటు చేసుకున్న ఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. బాలాజీకాలనీలో షౌకత్‌ఆలీ, ముంతాజ్‌లు దంపతులు. వీరికి ముగ్గురు కుమార్తెలు. ఇందులో చివరి కుమార్తె యాస్మిన్(26) చిత్తూరు ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఎ పూర్తి చేసుకుని ఉద్యోగ వేటలో ఇంటి వద్దనే వుండేది. ఈ క్రమంలో ఆర్ఎంపి డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న యాస్మిన్ తండ్రి షౌకత్‌ఆలీ చిన్న కుమార్తె యాస్మిన్‌కు పెళ్ళి సంబంధం ఫిక్స్ చేశాడు. చిత్తూరు రామ్‌నగర్‌కాలనీలో ఒక ముస్లీం కుటుంబంతో సంబంధం పెట్టుకోవాలని నిర్ణయించి యాస్మిన్ పెళ్ళి ముహుర్తం ఖరారు చేశాడు. యాస్మిన్‌కు ఫిబ్రవరి 9వ తేదీ వైభవంగా పెళ్ళి చేయడానికి షౌకత్‌ఆలీ కుటుంబసభ్యులు ఏర్పాట్లు చేసుకుంటున్న సమయంలో యాస్మిన్ ఆ కుటుంబానికి పెద్ద షాక్ ఇచ్చింది. ఫిబ్రవరి 9వ తేదీ పెళ్ళి ముహుర్తం ఖరారు అయితే యాస్మిన్ ఫిబ్రవరి 6వ తేదీ ఇంట్లో నుండి పారిపోయింది. యాస్మిన్ ఎస్వీసెట్ కళాశాలలో ఎంబిఎ చదివే సమయంలో తన సహచర విద్యార్థి పూతలపట్టు మండలం పోటుకనుమ గ్రామంకు చెందిన సాయితేజ్‌ను ప్రేమించింది.

## కుమారుడి వివాహేతర బంధం... దారుణ హత్యకు గురైన తండ్రి

**అచ్చంపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:** ఇద్దరు మధ్య ఉన్న అక్రమ సంబంధం పట్టపగలే ప్రధాన రహదారిపై ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన బోరం వీరయ్య (53) కు ఇద్దరు కుమారులు. వ్యవసాయమే ఆ కుటుంబానికి జీవనాధారం. వీరయ్య రెండో కుమారుడు పరమేష్ అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. వీరయ్య కుమారుడు పరమేష్ గ్రామంలో వివాహేతర బంధం పెటుకున్న మహిళను తీసుకొని ఏపీలోని గుంటూరు జిల్లాలోని ఓ గ్రామంలో ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న మహిళా కుటుంబ సభ్యులు వీరిద్దరిని తీసుకొచ్చి గ్రామంలో పంచాయతీ పెట్టారు. ఒకరి వద్దకు మరొకరు వెళ్ళొద్దని గ్రామస్తుల సమక్షంలో రెండు కుటుంబాల వాళ్ళు ఒప్పందం చేసుకున్నారు. మహిళను భర్త దగ్గరకు పంపించారు. గ్రామానికి చెందిన మహేష్‌గౌడుతో సదరు మహిళలకు చాలా సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కాగా కొద్ది రోజుల నుంచి సదరు మహిళతో పరమేష్ సన్నిహితంగా ఉంటున్నాడు. వీరిద్దరి మధ్య పరిచయం కాస్త పెరిగి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలోని కొద్ది రోజుల కిందట వీరిద్దరూ గ్రామం నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత వారిద్దరిని గ్రామానికి తీసుకొచ్చారు. ఆ తర్వాత మహిళ బంధువులు పరమేష్‌పై దాడి చేశారు. దీని గురించి అప్పట్లోనే అచ్చంపేట పోలీసులకు ఫిర్యాదు చేశామని పోలీసులు కేసు పెట్టకుండా నిర్లక్ష్యం వహించారని మృతుని బంధువులు ఆరోపించారు. కాగా మంగళవారం మధ్యాహ్నం భూరం వీరయ్య తన పెద్ద కొడుకు వెంకటేష్, మరో యువకుడు కలిసి తమ ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుంచి గ్రామ సమీపంలోని ఇటుకల బట్టి వద్దకు రాగానే వెనకనుంచి కారులో వీరిని అనుసరిస్తూ వస్తున్న మహేష్‌గౌడ్, అతని బావమరిది శివ, మరో శివలు వీరయ్య వస్తున్న బైకును అచ్చంపేట-హైదరాబాద్ ప్రధాన రహదారిపై వెనుక భాగం నుంచి ఢీకొట్టారు.

# బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ

## బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల వర్గాల వారికి 42శాతం రిజర్వేషన్లు,ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శంషాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కుల గణన సర్వే ప్రామాణికంగా సమాచారాన్ని లక్ష మంది ఉద్యోగుల ద్వారా చేయడాన్ని రాహుల్ గాంధీ కూడా ప్రశంసించారని ఆయన తెలిపారు.

కుల గణన దాని తరువాత జరిగిన ప్రక్రియ సబ్ కమిటీ,బీసీ డెడికేటెడ్ కమిషన్ కేబినెట్ అప్రూవల్ జరిగిందని తెలిపారు. సభలో యాక్ట్ 2,3 ద్వారా బిసిలకు 42 శాతం స్థానిక సంస్థలు,విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి గవర్నర్ దగ్గరకు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల ఏప్రిల్ 8 న ఆమోదం పొందింది అని అన్నారు. గవర్నర్ ధన్యవాదాలు తెలిపారు. బిసి ల రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గరకు వెళ్ళిందని ఆయన వివరించారు.

ఇటీవల సుప్రీంకోర్టు కూడా బిల్లులను రెండు నెలల్లో విషయాన్ని తేల్చాలని చెప్పిందని తప్పకుండా సానుకూలంగా రాష్ట్రపతినుంచి కూడా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. శాసన సభలో బిసి ల రిజర్వేషన్ల పై అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి .న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సమాచార సేకరణ జరిగిందని ఆయన అన్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో బిసి ల నాయకులు ,కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు ,బీసీ మేధావులను పిలిచి చారిత్రాత్మక ప్రక్రియను పూర్తిచేశామని తెలిపారు. 1931 స్వాతంత్ర్య ఉద్యమ తరువాత జరిగిన కుల సర్వే మళ్ళీ ఇప్పుడు మాత్రమే జరిగిందని ఆయన వివరించారు. ప్రజలకు కులగణనపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ అంశాన్ని సానుకూలంగా పార్టీ పరంగా ప్రజలంతా మనవైపు చూసేలా కార్యక్రమాలు నిర్వహించాలని శాసన సభ్యులు ,మండలి సభ్యులు , పార్లమెంట్ సభ్యులకు కోరడం జరిగింది. దేశంలోనే.ఈ అంశాన్ని తీసుకొని ప్రజల్లో పెద్ద ఎత్తున పార్టీ నేతలు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.



## ప్రతీ ఎమ్మెల్యే వేతనం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలి

### రియల్ లీడర్ అద్దంకి దయాకర్... సగం జీతం వాళ్లకే: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలని సీఎల్పీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్‌లో సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి విరాళంగా ఇవ్వాలని చెప్పారు. పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తా అంటే కుదరదని, భయపడే పరిస్థితిలో పార్టీ లేదని సిఎం హెచ్చరించారు. అద్దంకి దయాకర్ లాగా ఓపికతో ఉండాలని, దయాకర్ ఓపికగా ఉన్నాడు కాబట్టి,ఎమ్మెల్సీ అయ్యాడని సీఎం అన్నారు. అద్దంకి దయాకర్‌కు ముందు టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. కానీ సడన్‌గా కొన్ని ప్రత్యేక కారణాల వల్ల కాంగ్రెస్ వెనక్కి తగ్గిందన్నారు.కానీ అద్దంకి దయాకర్ మాత్రం తొందరపడకుండా కాంగ్రెస్ పార్టీలోనే ఓపికగా పనిచేశారని కొనియాడారు. ఇలా అందరూ కార్యకర్తలు అలాగే పార్టీ నేతలు పని చేయాలని కోరారు. అద్దంకి దయాకర్ తన జీతంలో 10శాతం ఎఐసిసికి, 15శాతం పీసీసీ జీతం ఇస్తున్నారని కొనియాడారు. రెండోసారి ప్రభుత్వాన్ని తీసుకురావడమే మన టార్గెట్ అని చెప్పారు. త్వరలోనే ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా అపాయింట్‌మెంట్లు ఉంటాయిన.. రెండోసారి గెలవడానికి మీ నియోజకవర్గాల్లో ప్రభావితం చేసే పనులను తీసుకురండని.. దగ్గరుండి తానే చేయిస్తానని సీఎం చెప్పారు.



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం ఇబ్రహీంపేట ఐకెపి సెంటర్ దగ్గర అకాల వర్షానికి వడ్లు తడుస్తుండగా అటుగా వెళ్తూ వాహనాన్ని ఆపి ధాన్యంపై కవర్లు కప్పి రైతులకు సహాయం చేస్తున్న జవాన్లు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ. 20.19 కోట్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకురూ.20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేసినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ.20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు.ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని, ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సిఎం రేవంత్ =12 మంది లబ్దిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారన్నారు.

మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణానికి సంబంధించి బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామన్నారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. కనీసం 400 ఎస్ఎఫ్‌టికి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్దిదారులు ఇంటిని నిర్మించుకోవాలన్నారు.అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామన్నారు.

# స్త్రీ నిధి నిర్వహణ బాధ్యతలు ఐఎఎస్ అధికారికి అప్పగించాలి

## మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** మహిళలకు రూ.20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్న మాట నిజమే అయితే సంబంధించిన జీవో బయటపెట్టాలని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్వయంగా ముఖ్యమంత్రి మహిళ సంఘాలకు రెండు సార్లు ఆవే చెక్కులు ఇచ్చినా ఇప్పటికి చెల్లుబాటు కాకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.నవంబర్ 19, 2024 నాడు వరంగల్ లో స్వయం సహాయక సంఘ సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను సీఎం అందించారు. మళ్ళీ అవే చెక్కులను మార్చి 8, 2025 నాడు ఇందిరా మహిళా శక్తి పేరిట హైదరాబాద్ లో నిర్వహించిన సభలో సీఎం అందించారు.అయితే ఇప్పటివరకు అవి క్లియర్ గాక మహిళా సంఘాల సభ్యులు ఎదురు చూస్తు న్నారని పేర్కొన్నారు. స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు 50 రూపాయలు ఇచ్చి, 75 రూపాయలు ఇస్తున్నం అని ప్రచారం చేసుకున్నరు. మేము నిలదీస్తే మిగతా 25 రూపాయలు విడుదల చేశారు, కానీ ఇవి ఇంకా మహిళలకు చేరలేదు. వెంటనే చెల్లించండి.ప్రతి విద్యార్థి కొలతలు స్వయంగా వెళ్లి తీసుకోవాలని షరతు పెట్టారు.మీరు ఇచ్చే 75 రూపాయలు ఎలా సరిపోతాయి. ఈ కుట్టు ఛార్జీలు 150 రూపాయలకు పెంచాలని మహిళా సంఘాల తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇచ్చే శ్రీనిధి నిర్వహణ అస్తవ్యస్తంగా మారడం దురదృష్టకరమని చెప్పారు. మొత్తం రుణాలలో 40శాతం వాటా నాన్‌పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ) ఉండటం శ్రీనిధి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నదన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఐఏఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించి శ్రీనిధి భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. వడ్డీ లేని రుణాలపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని, లేదంటే మహిళలే మీకు బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

## కోరుట్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో

# 30 మంది విద్యార్థులకు అస్వస్థత

### ప్రభుత్వ ఆస్పత్రిలో చేరిన ఐదుగురు విద్యార్థులు

### నిలకడగా ఆరోగ్య పరిస్థితి

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 30 మంది విద్యార్థులు అస్వస్థత గురయ్యారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేషన్ కావడం వల్ల జ్వరంతో బాధపడుతుండగ కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పిల్లలు డిహైడ్రేషన్ అవుతుందని దీంతో జ్వరం రావడం వల్ల పిల్లలు అస్వస్థత లోనయ్యారని వారికి సరైన సమయంలో చికిత్స అందించినట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. కొంతమంది చిన్నారులు అస్వస్థతకు గురైన దృష్ట్యా కళాశాలలో పనిచేసి స్థానిక ఏ ఎస్ .ఎం. వారిని వెంట బెట్టుకుని అల్లమయగుట్ట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించగా వైద్యాధికారి డాక్టర్ శివాని వారిని పరిశీలించి చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురు పిల్లలను కోరుట్ల ఏరియా హాస్పిటల్ కు రిఫర్ చేయగా అక్కడి వైద్యాధికారులు పరిశీలించి వారిని అడ్మిట్ చేసుకొని చికిత్స అందించారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం టీ హబులోని ల్యాబ్ కు పంపించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. పాఠశాల సెలవులు ముగిశాక విద్యార్థులు ఎండలో తిరుగకుండా పగటి సమయంలో ఆటలు ఆడకుండా ఉదయము, సాయంత్రం సమయాలలో మాత్రమే ఆటలు ఆడుకో వాల్సిం దిగా సూచించారు. తప్పనిసరి పరిస్థితులలో ఎండలో వెళ్లాల్సి వచ్చినప్పుడు తలకు టోపీలు గాని, టవల్స్ గాని చుట్టుకోవాలని తెలిపాడు. వీలైనంత ఎక్కువగా మంచినీటిని తాగాలని సూచించారు. విషయం తెలిసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఐడియా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ అంకం సురేశ్, వైద్యాధికారులు డాక్టర్ సమీన, డాక్టర్ శివాని, హెల్త్ ఎడ్యుకేటర్ తులసి వెంకటరమణ, ఎపిడమాలజిస్ట్ వంశీ, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శ్రీధర్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన చలివేంద్రాల సంఖ్య

### అత్యవసర నీటిసమస్యల పరిష్కారానికి జిల్లాకు రూ.1 కోటి కేటాయింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పట్టణ, గ్రామీణ కేంద్రాల్లోని బాట సారులు త్రాగు నీటి సమస్యల పరిష్కారం కోసం పంచాయితీరాజ్‌శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో తొలి 6 వేలకు పైగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. వాటికి ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో అధికారులు 8,090 చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఎక్కడ త్రాగు నీటి సమస్య ఉన్నా పంచాయితీరాజ్ శాఖ నిధుల నుంచి 31 జిల్లాలకు కోటి రూపాయల ప్రత్యేక నిధులను విడుదల చేసి వాటిని అత్యవసర తాగు నీటి అవసరాలకు వినియోగించుకునే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలను జారీ చేసింది.గతంలో ఫైనాన్స్ శాఖ నుంచి ప్రత్యేక నిధుల కోసం అనుమతులు ఇచ్చేవారు. కానీ ఏ ఒక్కఏడాది కూడా వాటిని విడుదల చేసిన సందర్భాలు లేవు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు పెట్టుకుని అత్యవసర తాగు నీటి సమస్యల పరిష్కారం కోసం పంచాయితీరాజ్‌శాఖ ఈ కోటి రూపాయాలను కేటాయించింది. ఏదైనా సమస్యతో మిషన్ భగీరథ నీరు అందకపోయినా తమకు కేటాయించిన ప్రత్యేక నిధిని ఖర్చు చేసి ప్రజలకు నీటి సమస్యలు రాకుండా చర్యలు సంబంధిత జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోనున్నారు.

## కంట్లో స్క్రూడ్రైవర్ గుచ్చుకున్న యువకుడికి గాంధీ ఆస్పత్రిలో ఆపరేషన్

**హైదరాబాద్ (సికిందరాబాద్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కంటిపైభాగంలో దిగబడిన స్క్రూడ్రైవర్‌ను సికింద్రాబాద్ గాంధీ వైద్యులు విజయవంతంగా తొలగించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి తెలిపిన వివరాలు ప్రకారం మెదక్‌జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామానికి చెందిన రంజిత్ (21) ఎలక్ట్రికల్ మెకానిక్. ఈనెల 8వ తేదిన మెకానిక్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు స్క్రూడ్రైవర్ కుడి కంటి పైభాగంలో బలంగా దిగబడింది. అదేరోజు బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేటు కంటి ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. అక్కడి వైద్యులు 9వ తేదిన నిమ్స్‌కు తీసుకువెళ్లానని సూచించారు. నిమ్స్‌లో పరిశీలించిన వైద్యులు 10వ తేదిన గాంధీఆస్పత్రికి రిఫర్ చేశారు. గాంధీ ఆప్తమాలజీ వైద్యులు పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి కంటికి ఎటువంటి గాయం కాలేదని, కంటి పైభాగంలో స్క్రూడ్రైవర్ గుచ్చుకుందని నిర్ధారించి న్యూరోసర్జరీ విభాగానికి తరలించారు. గాంధీ న్యూరోసర్జరీ వైద్యులు సుమారు రెండు గంటల పాటు శ్రమించి అరుదైన ఆపరేషన్ నిర్వహించి బాధితరోగి కంటిపై భాగంలో గుచ్చుకున్న స్క్రూడ్రైవర్‌ను విజయవంతంగా తొలగించారు. సర్జరీ అనంతరం రోగి రంజిత్ కోలుకుంటున్నాడని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని తెలిపారు.





రంజిత్ ఆపరేషన్‌కు ముందు, తరువాత

## రేవంత్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 15:** గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో 2016లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. గోపనపల్లిలోని భూ వివాదానికి సంబంధించి రేవంత్‌పై కేసు నమోదు కాగా, రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. ఈ కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ పిటిషన్ వేశారు. జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

## మిస్‌వరల్డ్‌పై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** త్వరలో హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇందులో భాగంగా అధికారులు మంగళవారం చౌముహుల్లా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆధ్వర్యంలోన జరిగిన ఈ సమావేశంలో మిస్ వరల్డ్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా అతిథులకు ఎటువంటి లోటుపాట్లు జరకుండా చూడాలని, అతిథ్యం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా వారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భద్రతకు సంబంధించి ఎటువంటి పొరపాట్లు జరిగినా అంతర్జాతీయంగా అపఖ్యాతి మూటకట్టుకోవాల్సి వస్తుందన్నారు.

# 136 మంది ఉద్యోగులను విధుల్లోకి తీసుకున్న ఆర్టీసీ

### ముఖ్యమంత్రికి ఆర్టీసీ ఉద్యోగుల కృతజ్ఞతలు

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రజావాణీ చొరవతో 136 మంది ఆర్టీసీ ఉద్యోగులను ఆర్టీసీ యాజమాన్యం తిరిగి విధుల్లోకి తీసుకోవడంతో ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, డా.చిన్నారెడ్డి.దివ్యలకు ఆర్టీసీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేసారు.మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణీ కార్యక్రమానికి ఆర్టీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.వివిధ కారణాలతో ఉద్యోగాల నుంచి తొలగించిన 136మందిని ఆర్టీసీ తిరిగి విధుల్లోకి తీసుకుంది.ఇందులో కండక్టర్లు, డ్రైవర్లు,మెకానిక్‌లు,సెక్యూరిటీ గార్డులు ఉన్నారు. వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన సుమారు 472మంది ఆర్టీసీ ఉద్యోగులు తమ తప్పు లను క్షమించి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఎం ప్రజావాణీలో ఇంచార్జి డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యలను కొన్ని నెలల క్రితం కల్సి విజ్ఞప్తి చేసారు. చిన్నారెడ్డి, దివ్యలు ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కార్మిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఛైర్మన్‌గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మెంబర్ కన్వీనర్ గా కమీటీని వేసారు.త్రీమెన్ కమిటీ ఆర్టీసీ ఉద్యోగుల విషయాన్ని పరిశీలించి తొలి విడతగా 136మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకుంటూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఉత్వర్వులు జారీ చేసారు.మిగిలిన 336మంది ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వినేందుకు బ్యాచ్ వారీగా తేదీలను ఖరారు చేసి షెడ్యూల్ ప్రకటించారు. ప్రజాభవన్‌లో మంగళ వారం జరిగిన సిఎం ప్రజావాణీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు చిన్నారెడ్డి. దివ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజావాణికి తరలి వచ్చిన ఆర్టీసీ ఉద్యోగులు

### ప్రజావాణికి అందిన దరఖాస్తులు 274

మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 274దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది శాఖకు సంబం ధించి 53, విద్యుత్ శాఖకు సంబంధించి 39, రెవెన్యూ శాఖకు సంబంధించి 51, ఇంది రమ్మ ఇళ్ల కోసం 70 దరఖాస్తులు వచ్చాయి.ప్రవాసీ ప్రజావాణీకి 1, ఇతర శాఖలకు సంబంధించి 166 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# మానసికస్థితి సరిగాలేని ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** కార్ఖానా పోలీస్‌స్టేషన్ పరిధి లోని ఓ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లో అక్కాచెల్లెళ్లు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. సకాలంలో వివాహం కాకపోవడంతోపాటు ఇద్దరి మానసికస్థితి సరిగా లేకపోవడంతో మనస్తాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్ప డ్డారు. రెండు రోజుల క్రితం అపార్ట్‌మెంట్‌లో నుండి దుర్వాసన వస్తుండడం గమనించిన అపార్ట్‌మెంట్ వాసులు 100కు డయల్‌చేసి పోలీసులకు సమాచారం అందించారు. అపార్ట్‌మెంటులోని నాలుగవ అంతస్తులో నివాసముంటున్న వీణ, మీనా నివాసం నుండి దుర్వాసన వస్తుండడాన్ని గమనించిన పోలీసులు తలుపు తెరిచిచూడగా కుళ్లినస్థితిలో హాల్‌లోని మంచంపై వారి మృతదేహాలు గుర్తిం చారు. వెంటనే కార్ఖానా పోలీసులు వారి మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి తరలించి ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కార్ఖానాలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వీణ(60), మీనా(59) అక్కాచెల్లెళ్లు 12 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరూ ఒకే ఫ్లాట్‌లో ఉంటూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీణ, మీనా తన చెల్లెలు సాధనతో తరచుగా ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేవారని, పదిరోజుల క్రితం చివరగా ఫోన్‌చేసినట్లు తెలిపారు. వీరి కుటుంబంలో ఏడుగురు కుమా ర్తెలు, ఒక కుమారుడు ఉండగా,, వారిలో ఇద్దరు ఇదివరకే మృతి చెందారని పోలీసులు పేర్కొన్నారు. వీరి తండ్రి ఆర్మీలో ఉద్యోగం చేస్తూ పదవీవిరమణ పొందినట్లు పోలీసులు తెలిపారు. అపార్ట్‌మెంట్ వాసులతో మీనా, వీణ సరిగా మాట్లాడేవారు కాదని, వారి మానసికస్థితి కూడా సరిగా ఉండేది కాదని పోలీ సులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వారం రోజుల క్రితమే అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# గన్నవరంలో విమానాశ్రయం ఉండగా.. అమరావతిలో ఎందుకు?

### కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే మళ్లీ భూసేకరణ

### బిఎస్పీ ఎపి సమన్వయకర్త, మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు



మంగళవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిఎస్పీ ఎపి సమన్వయకర్త, మాజీ డిజిపి పూర్ణచందర్‌రావు, వందన్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** అమరావతిలో కొత్త అంతర్జాతీయ విమానాశ్రయం కడతామంటూ, ఇప్పుడు ఏకంగా 44వేల ఎకరాల భూసేకరణకు ఏపీ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోందని, ఇది రైతుల ప్రయో జనాలకు శరాఘాతమని బీఎస్పీ ఏపీ సమన్వ యకర్త, మాజీ డిజిపి డాక్టర్ పూర్ణచందర్ రావు మండిపడ్డారు. మంగ ళవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే మళ్లీ భూసేకరణ చేస్తున్నారుని రైతుల అతి ముఖ్యమైన సమస్యలను పట్టించు కోవడంలేదని ప్రభుత్వంపై మండి పడ్డారు. ప్రస్తుతం ఉన్న భూమిని సమర్థవం తంగా అభివృద్ధి చేస్తే, దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న 288 మంది రైతులకు లాభం కలుగు తుందని కానీ ప్రభుత్వం కార్పొరేట్ అవసరాలపై దృష్టి పెడుతూ, రైతుల భవిష్యత్తును పూర్తిగా విస్మరించడం బాధాకరన్నారు. వ్యవస్థలను బాగు చేస్తారని పాలకులను ఎన్నుకుంటే, వాళ్ళ మరింత అవస్థల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతికి ఇప్పటికే 54 వేల ఎకరాల భూమి ఉంది. అది చాలదన్నట్లు మరో 44 వేల ఎకరాలు సేకరిస్తు న్నారన్నారు. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయం కడతామని చెబుతున్నారు. విజయవాడ, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయా లున్నాయని భోగాపురంలో 2,700 ఎకరాల్లోనే కడుతుంటే ఇక్కడ 57 వేల ఎకరాలు ఎందుకు? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో 5,200 ఎకరాల్లో విమానాశ్రయం ఉంటే, అందులో వాడుతున్నది 750 ఎకరాలు మాత్రమేనని అందులోనే టెర్మినల్స్ అన్నీ ఉన్నాయని 2.8 కోట్ల మంది ప్రయాణికులు దీన్ని వాడుతున్నారన్నారు. అమరావతిలో 2 కోట్ల మంది ప్రయాణికులు రావాలన్నా కనీసం 40 సంవత్సరాలు పడు తుంది. మరి అమరావతి విమానాశ్రయానికి 57వేల ఎకరాలు ఎందుకు? అని ప్రశ్నించారు. పక్క నే ఉన్న గన్నవరం విమానాశ్రయాన్ని విస్తరిస్తే సరి పోతుంది కదా? అని సూచించారు. త్వరలోనే గుంటూరులో భారీ బహిరంగసభ నిర్వహించి, ప్రభత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవ గాహన కల్పిస్తాం అని పూర్ణచంద్రరావు పేర్కొ న్నారు. కార్యక్రమంలో బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మాజీ డైరెక్టర్ వందన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజులపాటు ప్లాట్‌ఫామ్‌ల మూసివేత

# 120 రైళ్ల దారిమళ్లింపు

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** రైల్వే ప్రయాణికులకు తాత్కా లికంగా అసౌకర్యం తప్పడంలేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ప్రారంభమవుతున్న వేళ రైల్వే ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. స్టేషన్‌లో భారి స్థాయిలో జరుగబోయే ఆధునీకరణ పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థను ఆధునీకరించడంపై విశేషంగా దృష్టి పెట్టడంతో దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లను అంతర్జాతీయ ప్రమాణాల తరహాలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో బాగంగా దక్షిణ మధ్యరైల్వే అధికారులు స్టేషన్‌ను కూడా ఆధునీకరణలో భాగంగా ఆరు ఫ్లాట్ ఫామ్‌లను వంద రోజుల పాటు మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటిం చారు. ఈ మేరకు 100 రోజుల పాటు స్టేషన్ పరిధిలోని మొత్తం ఆరు ప్లాట్‌ఫామ్‌లను మూసివేస్తున్నట్లుగా ప్రకటించారు. దీంతో దాదాపు 120 రైళ్లను చర్లపల్లి రైల్వే జంక్షన్, కాచిగూడ,నాంపల్లి, స్టేషన్లకు దారి మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణంలో భాగంగా రూ. 720 కోట్ల వ్యయంతో రైల్వే శాఖ ఆధునీకరిస్తుంది. స్టేషన్‌లో ప్రపంచ స్థాయిలో సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. భారీ స్కై కాంకోర్స్, లిఫ్టులు,ఎస్కలేటర్లు, ఫుటవర్ బ్రిడ్జను నిర్మించనున్నారు. ఇందులో 110 మీటర్ల వెడల్పు, 120 మీటర్ల పొడవుతో నిర్మించనున్న భారీ స్కై కాంకోర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అందులో రిటైల్ ఔట్లెట్స్, రెస్టారెంట్లు, కియోస్క్ ఏర్పాటు చేయనున్నారు. ముందుగా ప్లాట్ఫాం నెం.23, 45లలో దాదాపు 50 రోజుల పాటు పనులు కొనసాగనున్నాయి. అక్కడ పనులు పూర్తి అయిన వెంటనే నాలుగు ప్లాట్ఫామ్‌లను పున ప్రారంభించి ప్రారంభిస్తున్నారు. అనంతరం ప్లాట్ఫామ్ నంబర్ 10 వైపు పనులు ప్రారంభిస్తారు. కాగా స్టేషన్ అధునీకరణలో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ భవనం చరిత్రలో కలిసిపోయింది. నాజాం హాయాంలో హైదరాబాద్ స్టేట్ రైల్వేస్ పేరుతో వెలుగు వెలిగిన ఈ స్టేషన్ భవనాన్ని ఆదునీకరణలో భాగంగా ఇప్పటికే నేల మట్టం చేసిన సంగతి తెలిసిందే. ప్రతి రోజు ఈ స్టేషన్ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు దాదాపు 3 లక్షల మంది ప్రయాణిస్తుంటారు.

16-1pg10.qxd:16-1pg10.qxd 16/04/25 10:02 PM Page 1





క్రిస్ గేల్


షాన్ మార్ష్


విరాట్ కోహ్లీ


డేవిడ్ వార్నర్


రాబిన్ ఉతప్ప


రుతురాజ్ గైక్వాడ్

# ఆరెంజ్ క్యాప్ హీరో?

## అత్యధిక రన్స్‌పై పోటీ

## అత్యధికసార్లు క్యాప్ గెలిచిన వార్నర్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టైటిల్ వేట రసవత్తరంగా సాగుతోంది. చాలా మ్యాచుల్లో లాస్ట్ ఓవర్ వరకు గెలుపు దోబూచులాడుతోంది. ప్రతి టీమ్‌లో నిమిషాల్లో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేయగల హిట్టర్లు ఉండటంతో చివరి వరకు ఎవరు గెలుస్తారో అంచనా వేయలేని పరిస్థితి. అయితే కొందరు ప్లేయర్‌లు స్థిరంగా పరుగులు చేస్తూ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ అటువంటి వారికి ప్రతి సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ అవార్డు ప్రత్యేకం. టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడికి ఆరెంజ్ క్యాప్ ఇస్తారు. ఇప్పటికే ఈ రేసులో చాలా మంది ఉన్నారు. టోర్నీ ముగిసే సరికి పోటీ అమాంతం పెరుగుతుంది. మరి ఇంత పోటీ ఉండే అవార్డును వరుసగా రెండు సీజన్లలో గెలుచుకోవడం అంటే సాధారణ విషయమా? అవును ఐపిఎల్ చరిత్రలో ఏకైక ప్లేయర్ ఈ ఘనత దక్కింది. ఐపిఎల్ హిస్టరీలో వరుసగా రెండు సీజన్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న రికార్డ్ వెస్టిండీస్ స్టార్ క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ వరుసగా రెండు సంవత్సరాలు 2011, 2012లో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. 2011లో ఆర్సీబీ తరఫున 608 రన్స్ కొట్టాడు. ఈ సీజన్‌లో బెంగళూరు ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించాడు. కానీ, చెన్నై చేతిలో ఫైనల్‌ఓడిపోయింది. 2012 ఆర్సీబీలో గేల్ 733 పరుగులు చేశాడు. దురదృష్టవశాత్తు ఈ సారి బెంగళూరు ప్లేఆఫ్స్‌కి కూడా చేరలేదు. 2008లో ఐపిఎల్ ప్రారంభమైనప్పటి నుంచి ఆరెంజ్ క్యాప్ ఉంది. మొదటి విజేత ఆస్ట్రేలియాకు చెందిన షాన్ మార్ష్. కింగ్స్ఎలెవన్ పంజాబ్ తరఫున 616 పరుగులు చేశాడు. ఇక కోహ్లీకి 2016 సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరఫున 973 పరుగులు చేశాడు. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. ఇవే ఇప్పటికీ ఒక సీజన్‌లో సాధించిన అత్యధిక పరుగులు కావడం గమనార్హం. 2024లో కూడా విరాట్ కోహ్లీ 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్ సాధించాడు. అలాగే డేవిడ్ వార్నర్ అత్యధిక సార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. 2015, 2017 2019లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున అత్యధిక పరుగులు చేశాడు. ఒకే సంవత్సరంలో ఆరెంజ్ క్యాప్, ఐపిఎల్ ట్రోఫీని ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే గెలుచుకున్నారు. 2014లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున రాబిన్ ఉతప్ప, 2021లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున రుతురాజ్ గైక్వాడ్ ఈ అరుదైన రికార్డు సొంతం చేసుకున్నారు.


దివ్య


వైశాలి


హంపీ

# దివ్య విజయంతో శుభారంభం

## హంపీ, వైశాలి డ్రా.. హారిక ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఈ సిరీస్‌లో భాగంగా తొలి రోజు నలుగురు భారత్ క్రీడాకారిణులు పాల్గొనగా, ప్రపంచ జూనియర్ ఛాంపియన్ దివ్య విజయంతో శుభారంభం చేసింది. ఇక భారత్ గ్రాండ్ మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి తమ గేమ్‌లను డ్రా చేసుకోగా, ద్రోణవల్లి హారిక పరాజయం చవిచూసింది. పుణేలో జరిగిన తొలి రౌండ్ గేముల్లో భారత్‌కే చెందిన గ్రాండ్ మాస్టర్ వైశాలితో నల్ల పావులతో ఆడిన ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్ హంపి 53 ఎత్తుల్లో డ్రా చేసుకుంది. చైనా గ్రాండ్ మాస్టర్ జూ జినెర్ 53 ఎత్తుల్లో హారికపై గెలుపొందింది. బల్గేరియాకు చెందిన నుర్గుల్ సలీమోవాతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో పోటీపడ్డ దివ్య దేశ్‌ముఖ్ 53 ఎత్తుల్లో నెగ్గడం విశేషం. భారత్ ప్లేయర్ల గేమ్‌లన్నీ 53 ఎత్తుల్లోనే ముగియడం గమనార్హం. ఇతర తొలి రౌండ్ గేముల్లో బత్కుయాగ్ మున్‌గున్‌తుల్ 85 ఎత్తుల్లో జార్జియాకు చెందిన మెలియా సలోమీపైన, రష్యాకు చెందిఇన పోలీనా షువలోవా 57 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయపై గెలుపొందారు. మొత్తం 10 మంది ప్లేయర్ల మధ్య తొమ్మిది రౌండ్‌ల పాటు ఈ టోర్నీ జరగనుంది.

# ప్లేయర్ ఆఫ్ ద మంత్‌గా శ్రేయస్




**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డును ఇండియన్ స్టయిలిష్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ గెలుచుకున్నాడు. మార్చి నెలకు గాను ఈ ప్రతిష్టాత్మక పురుస్కారాన్ని అందుకున్నాడు. న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ, రచిన్ రవీంద్ర నుంచి పోటీ వచ్చినా, ఆ రేసులో అయ్యర్ టాప్‌లో నిలిచాడు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో ఇండియన్ బ్యాటర్ అత్యధికంగా 243 రన్స్ స్కోర్ చేశాడు. భారత జట్టు గెలుపుతో అతను కీలక పాత్ర పోషించాడు. అయితే వరుసగా ఇద్దరు ఇండియన్లకు ఈ అవార్డు దక్కింది. ఫిబ్రవరి నెలలో శుభమన్ గిల్ ఐసిసి మెన్స్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు వశం చేసుకున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో అయ్యర్ ఇటీవల కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. అద్భుతమైన స్ట్రోక్ ప్లే ప్రదర్శించాడు. కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. జట్టు ట్రోఫీ గెలవడంతో కీలకంగా వ్యవహించాడు. మొత్తంగా మార్చిలో ఆడిన మూడు వన్డేల్లో అతను 57 సగటుతో 172 రన్స్ చేశాడు. గ్రూపు ఏ మ్యాచ్‌లో కివీస్‌పై 79 రన్స్, ఆ తర్వాత సెమీస్‌లో ఆస్ట్రేలియాపై 45 రన్స్, ఇక ఫైనల్లో 48 రన్స్ చేశాడు. దీనిపై స్పందిస్తూ మార్చి నెలకు ఐసిసి అవార్డు దక్కడం సంతోషంగా ఉందని అయ్యర్ తెలిపాడు. ఈ గౌరవం తనకు ఎంతో ప్రత్యేకమైందన్నారు. ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన నెలలోనే ఆ అవార్డు రావడంతో నిజంగా ఆ జ్ఞాపకాలను మరిచిపోలేమన్నారు.

## వరల్డ్ కప్ ఆర్చరీలో..

# ధీరజ్‌కు కాంస్యం




**న్యూఢిల్లీ:** ఆర్చరీ-2025 సీజన్ తొలి టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారులు తమ సత్తాను చాటారు. అమెరికాలోని సెంట్రల్ ఫ్లోరిడాలో ముగిసిన ప్రపంచ కప్ స్టేజ్-1 టోర్నమెంట్‌లో భారత్ నాలుగు పతకాలు గెల్చుకుంది. చివరి రోజు పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్ నవంబర్ వన్ బొమ్మదేవర ధీరజ్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కాంస్య పతక మ్యాచ్‌లో 23 ఏళ్ల ధీరజ్ 6-4 (28-28, 28-29, 29-29, 29-28, 30-29) సెట్ పాయింట్లతో స్పెయిన్‌కు చెందిన అండ్రెస్ టెమినో మెడీల్‌పై విజయం సాధించాడు. అంతకు ముందు సెమీ ఫైనల్లో ధీరజ్ 1-7 (27-28, 28-30, 29-29, 26-30) సెట్ పాయింట్లతో జర్మనీకి చెందిన ఫ్లోరియన్ ఉన్‌రా చేతిలో ఓడిపోయి కాంస్య పతక పోరుకు అర్హత సాధించాడు. ఇక క్వాలిఫయింగ్‌లో 666 పాయింట్లు స్కోరు చేసి ఆరో స్థానంలో నిలిచిన ధీరజ్ బెర్ముడాకు చెందిన కెమిరిన్ పికెరింగ్, రెండో రౌండ్‌లో 7-1తో మెక్సికోకు చెందిన కార్లోస్ రొజాస్, మూడో రౌండ్‌లో 7-3తో భారత్‌కే చెందిన అతాను దాస్‌పై గెలుపొందాడు. అలాగే క్వార్టర్ ఫైనల్లో 6-4తో ఫ్రాన్స్‌కు చెందిన థామస్ చిరాల్ట్‌పై విజయం సాధించాడు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 11వ స్థానంలో ఉన్న ధీరజ్ ఇండియన్ ఆర్మీలో సుబేదార్‌గా పనిచేస్తున్నాడు. ఇక ఇదే టోర్నీలో ధీరజ్ రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో అతాను దాస్, తరుణ్‌దీప్ రాయ్‌లతో కలిసి భారత్‌కు రజత పతకాన్ని అందించాడు. అలాగే ఇదే టోర్నీలో భారత్‌కు చెందిన వెన్నం జ్యోతి సురేఖ సహచరుడు రిషభ్ యాదవ్‌తో కలిసి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు స్వర్ణ పతకాన్ని అందించింది. అభిషేక్ వర్మ, రిషబ్‌యాదవ్, ఓజస్ ప్రవీణ్‌లతో కూడిన భారత్ పురుషుల జట్టు కాంపౌండ్ టీమ్ విభాగంలో కాస్య పతకాన్ని దక్కించుకుంది.

## మహిళల వరల్డ్ కప్ క్వాలిఫయింగ్‌లో..

# పాక్ చేతిలో వెస్టిండీస్ చిత్తు



**న్యూఢిల్లీ:**నఐసిసి మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీల్లో పాకిస్థాన్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఈ టోర్నీలో పాక్ హ్యాట్రిక్ విజయాలు సాధిస్తోంది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై పాకిస్థాన్ 65 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.5 ఓవర్లలో 191 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ బౌలర్లలో అఫ్ ఫ్లెచర్, హేలీ మాథ్యూస్, కరిష్క, రాష్ద్రాక్ తలో రెండు వికెట్లు తీయగా, అష్మిని మునిసర్, అలియా అలెన్ చెరో వికెట్‌ను దక్కించుకున్నారు. పాకిస్థాన్ బ్యాటర్లలో సిద్రా అమీన్ 54 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి రాణించగా, మునీబా అలీ 33 పరుగులు, సిద్రానవాజ్ 23 పరుగులు, అలియా రియాజ్ 20 పరుగులు, ఒమైమా సోహైల్ 16 పరుగులు, ఫాతిమా సనా 15 రెండంకెల స్కోర్లు చేశారు.. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన విండీస్ ఫాతిమా సనా (7-0-16-3), రమీన్ షమీమ్ (8.2-1-26-2), నష్రా సంధు (10-0-31-2), సదియా ఇక్బాల్ (8-1-31-1) రెచ్చిపోవడంతో 39.2 ఓవర్లలో 126 పరుగులకే కుప్పకూలింది.

# 'బోయింగ్' డెలివరీలు తీసుకోవద్దు: చైనా

**వాషింగ్టన్, ఏప్రిల్ 15:** అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం రోజు రోజుకు తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బకొట్టగా, తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానిక రంగ దిగ్గజమైన బోయింగ్ నుంచి ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానిక రంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికా నుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచించింది. అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడి భాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనే దిశగా చైనా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. చైనా-అమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. ఆ సంస్థకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రానున్న 20 ఏళ్లలో ప్రపంచ విమానాల మార్కెట్‌లో 20శాతం వాటా చైనాదే అన్న అంచనాలున్నాయి. ఒక్క 2018లోనే 25శాతం బోయింగ్ విమానాలను బీజింగ్ సంస్థలు కొనుగోలు చేశాయి. కానీ, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా చైనా నుంచి ఎటువంటి కొత్త ఆర్డర్లు




బోయింగ్‌కు లభించలేదు. అమెరికా-చైనా వస్తువులపై 145 శాతం సుంకం విధించగా, డ్రాగన్ కూడా అంతే వేగంగా దూకుడు ప్రదర్శించింది. అగ్రరాజ్యం వస్తువులపై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.

# 'ఉన్నతాధికారులతో బేరసారాలు'..వదలని పోలీసులు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:** భారత సిబిఐ అధికారుల కోరిక మేరకు ప్రముఖ వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. రూ.13,500 కోట్ల పంజాబ్‌నేషనల్‌బ్యాంకు మోసం కేసులో మెహుల్‌పై అభియోగాలున్నాయి. దాంతో అతడిని అప్పగించాలని భారత్ కోరింది. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేసినట్లు తెలిసింది. చోక్సీని త్వరలోనే భారత్‌కు అప్పగించే అవకాశం ఉంది. చోక్సీ బ్లాగ్‌లో గతంలో ఓ ఆర్టికల్‌ను పోస్ట్ చేశారు. ఆ న్యూస్ ఆర్టికల్‌లో అప్పట్లో కరేబియన్ దేశమైన ఆంటిగ్వాలో ఉంటున్న చోక్సీ భారత్‌కు రాకుండా ఉండేలా ఉన్నతాధికారులకు లంచాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఇక్కడ అతనిని అదుపులోకి తీసుకొని భారత్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్న ఇంటర్‌పోల్ ప్రయత్నాలకు స్థానిక అధికారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా ఆంటిగ్వా ప్రభుత్వ పెద్దలతో పాటు సీనియర్ పోలీస్ అధికారి ఆడోనిస్ హెన్రీ వంటి అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు. భారత్‌లో బ్యాంకుల్ని కొల్లగొట్టిన చోక్సీ ఆంటిగ్వాలో పెద్దఎత్తున రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆయనకు సొంతమైన జోలీ హార్బర్ రెస్టారెంట్‌లో పోలీసు ఉన్నతాధికారి హెన్రీని పలు మార్లు కలిసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఛీక్సీ హెన్రీని కలవడం మాత్రమే కాదని, లంచం ఇచ్చి న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా మేజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ని సైతం ప్రభావితం చేశారని హైలెట్ చేశారు. క్లార్క్, హెన్రీలు కుట్రపన్ని ఇంటర్ పోల్ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారని, అందుకు తగిన సాక్ష్యాదారాలు తనవద్ద ఉన్నాయని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.



భారత్‌కు రాకుండా ఉండేందుకు గతంలో విశ్వప్రయత్నాలు చేసినట్లు కొన్నిసంస్థలు తెలిపాయి. ఈ మేరకు భారత్‌లోని ఉన్నతాధికారులకు లంచాలు కూడా ఇచ్చినట్లు గతంలో ఆలోపణలున్నాయి. చోక్సీ లంచాల భాగోతంపై ప్రముఖరిపోర్టర్ కెన్నెత్ రిజోక్ తన

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 15:** వివిధ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలను తాత్కాలి కంగా వాయిదా వేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ఆ సుంకాల జాబితా నుంచి తొలగిస్తూ చేసిన ప్రకటన మార్కెట్లలో కొత్త ఉత్సాహం నింపింది. అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. సెన్సెక్స్ 1500 పాయింట్లకు పైగా లాభపడగా, నిఫ్టీ 500 పాయింట్లు పైకెగసింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క రోజులో రూ.8.7లక్షల కోట్లు పెరిగి రూ.410.24 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 76,852.06 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభ మైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,907.63 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 1577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 500 పాయింట్లు లాభపడి 23,328.55 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.77గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,242 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను ప్రతీకార సుంకాల నుంచి మినహాయిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయం మార్కెట్లో కొనుగోళ్ల మద్దతుకు కారణమైంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నేడు 3 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ 1577 రాణించడంలో ఈ రెండు బ్యాంకులే దాదాపు 638 పాయింట్ల మేర దోహదపడ్డాయి. ఆటో సెక్టార్‌కు కూడా టారిఫ్‌ల నుంచి మినహాయింపు లభిస్తుందన్న అంచనాలతో నిఫ్టీ ఆటో ఇండెక్స్ మంగళవారం 3 శాతం మేర లాభపడింది. సంవర్ధనా మదర్‌సన్స్, భారత్ ఫోర్జ్, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి. అమెరికా మార్కెట్లతో పాటు నేడు ఆసియా మార్కెట్లు రాణించడమూ మన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. జపాన్, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. అమెరికా డాలర్ ఇండెక్స్ బలహీన పడడం మనలాంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు కలిసొస్తోందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ పెట్టుబడులు తరలిరావడం వల్ల రూపాయి మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.



# వాణిజ్యం

# టిసిఎస్ ఉద్యోగులకు ప్రమోషన్లు

**ముంబై, ఏప్రిల్ 15:** మన దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) గత ఆర్థిక సంవత్సరంలో 1.10 లక్షల మంది నిపుణులకు పదోన్నతులు (ప్రమోషన్లు) కల్పించింది. వృద్ధిని సమర్థవం తంగా నిర్వహించడానికి, ఉద్యోగుల వలసలను నిరోధించడానికి ఈ చర్య తీసుకుంది. వార్షిక వేతన పెంపు వాయిదా పడినప్పటికీ, కంపెనీ ఉద్యోగుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందని దీనిని బట్టి తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా గత సంవత్సరం మాదిరిగానే 42,000మంది ఫ్రెషర్స్‌ను నియమించుకోవాలని టీసీఎస్ యోచిస్తోంది. పదోన్నతులు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల వల్ల కంపెనీ ఆర్థిక గణాంకాలపై దాదాపు 1 శాతం ప్రభావం పడిందని సీఎఫ్ఓ సమీర్ వెల్లడించారు. గతేడాది డిజిటల్ నైపుణ్యాలు కలిగిన వారిని టీసీఎస్ ఎక్కువగా నియమించుకుంది. మొత్తం నియామకాల్లో ఈ విభాగం వాటా 40 శాతానికి పెరిగింది. అంతకుముందు ఏడాది చూస్తే ఇది కేవలం 17 శాతంగా ఉంది. ప్రారంభ స్థాయి ఉద్యోగుల కోసం టీసీఎస్ నేషనల్ క్వాలిఫైయర్ టెస్ట్‌ను నిర్వహిస్తోంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా వారిని ప్రైమ్, డిజిటల్, నింజా వంటి వివిధ విభాగాల్లో నియమిస్తోంది. సంఖ్య 6,07,979కి చేరుకుంది. పూర్తి ఆర్థిక సంవత్సరంలో నికరంగా 6,433 మంది ఉద్యోగులు పెరిగారు. వేతన పెంపు వాయిదా పడినప్పటికీ, కంపెనీ వేరియబుల్ పే చెల్లింపులను కొనసాగిస్తోంది. నాల్గవ త్రైమాసికంలో 70 శాతం మంది ఉద్యోగులకు పూర్తి వేరియబుల్ పే చెల్లించగా, మిగిలిన వారికి వారి పనితీరు ఆధారంగా చెల్లింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఇక ఇటీవల డొనాల్డ్ ట్రంప్ సుంకాల నేపథ్యంలో తీవ్ర ఒడుదొడుకులకు లోనైన టీసీఎస్ స్టాక్ ఇప్పుడు పుంజుకుంటోంది. మంగళవారం ఇంట్రాడేలో దాదాపు 3 శాతం లాభంతో రూ.3314.40వద్ద గరిష్టాన్ని తాకినా మళ్లీ వెనక్కి తగ్గింది.




# లేఆఫ్స్‌పై డా.రెడ్డీస్ క్లారిటీ

**ముంబై, ఏప్రిల్ 15:** ప్రముఖ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, 25శాతం ఉద్యోగులను తగ్గించుకునే అవకాశం ఉందనే వార్తలపై తాజాగా సంస్థ అధికారికంగా స్పందించింది. ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఇలా వస్తున్న వార్తలను ఖండించింది. ఇది అవాస్తవమని స్పష్టం చేసింది. అలాంటి చర్యలేమీ తీసుకోలేదని వివరించింది. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగానే కంపెనీ లేఆఫ్స్ కార్యక్రమాన్ని చేపట్టనుందని ఇటీవల వార్తలొచ్చాయి. కంపెనీలోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న 50 నుంచి 55 సంవత్సరాల వయసున్న ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ఆఫర్ చేసినట్లు పుకార్లు వచ్చాయి. అంతేకాకుండా వివిధ విభాగాల్లో యేడాదికి కోటి రూపాయల జీతం పొందుతున్న అనేక మంది ఉద్యోగులను రాజీనామా చేయాలని సంస్థ ఇప్పటికే కోరినట్లు ఆయా వార్తల్లో తెలిపారు. జాతీయ మీడియా సంస్థలతో సహా చాలా ప్రాంతీయ సంస్థలు ఈ మేరకు కథనాలు ప్రచురించాయి. దీనిపై కంపెనీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. సంస్థలో సిబ్బంది తగ్గింపు వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps